శ్రీ ర స్తు.

శ్రీమన్మహారాజభోజరాజవిరచిత

# రాజమార్తాండము.

ఆంధ్రతాత్పర్యసహితము.

OFFICE OF THE REGISTRAR OF BOOKS
28 FEB 1917
MADRAS.

S.No: 518

Acc No: 19733.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1917.

*All Rights Reserved.*

154713
600 008

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE AUDI SARASWATY NILAYA PRESS,
69, MALAYAPERUMALL STREET, MADRAS.—1917.

20 FEB 1917
MADRAS

# పీ ఠి క.

“త దేవ యుక్తం భైషజ్యం
య దారోగ్యాయ కల్పతే,
స ఏవ భిషజాం శ్రేష్ఠో
రోగేభ్యో యః ప్రమోచయేత్”

చరకసంహిత.

మానవుల కారోగ్యము నొసఁగునదియే యౌషధరాజము; మానవులను రోగములనుండి విముక్తులఁ జేయువాఁడే భిషజ్మణి; అట్టియౌషధము లల్పమూల్యాల్పకష్టసాధ్యంబులును, అట్టిభిషజ్మణులు స్వార్థత్యాగులు నచిరకాలజ్ఞానులును నైన లోకంబున కెంతటిమేలు చేకూరును?. ఇట్టిసారాంశమును దాము గనుఁగొనియే ప్రాచీను లగుమహర్షిశ్రేష్ఠులును, చరకసుశ్రుతవాగ్భటాదివైద్యావతంసులును బెక్కుగ్రంథంబుల ననుగ్రహబుద్ధిచే రచియించి లోకంబున కెంతయో యుపకార మొనర్చి కీర్తిశరీరు లై నెలకొనిరి. తరువాతివారును గొందఱు మహామహులు ప్రాచీనులమార్గము ననుసరించియే యెల్లరకుఁ దెల్లంబగునట్లు దేశదేశాంతరములకుఁ బోయి శ్రమపడకయే మననివాసగృహములకుఁ జుట్టుపట్లు

సాధారణముగ లభించునోషధులయుపయోగమును దెలియపఱచి యెట్టియౌషధము నేనియు నిముసములో నానారూపములుగ మార్చుకొని సిద్ధము చేసికొనునట్లు ఆయుర్వేదరహస్యముల నెల్ల వెల్లడించిరి. ఇట్టిమహోపకారులచే రచితము లగుగ్రంథరత్నములలో నొకరత్నము:—

## రాజమార్తాండము.

ఈగ్రంథము దిగంతవిశ్రాంతకీర్తిమండలుఁడును మాళవదేశాధినాథుఁడు నగుభోజరాజమార్తాండునిచే రచింపఁబడినట్లు గ్రంథాంతమందలి 'ఇతి శ్రీ మహారాజభోజరాజవిరచితో రాజమార్తాండనామా' ఇత్యాదిగద్యవలనను, చంపూరామాయణమునందుంబోలె మనోహర మగుకవితాశైలివలనను దెలియుచున్నది. ఐనను విక్రమశకమున ముప్వురు భోజనామకభూపాలురు రాజ్యముచేసి రని చరిత్రకారులయాశయ మై యున్నది. వారిలో నీగ్రంథకర్త యేభోజభూపాలుఁ డైనదియుఁ దెలియుట కాధారంబు లేవియుఁ దొరకక యున్నను శైలినిబట్టి చంపూరామాయణకర్త యగుప్రథమభోజభూపాలుఁడే యైయుండు ననుట సమంజ మని తోఁచుచున్నది.



ఈరాజేంద్రుఁడు కేవలచక్రవర్తిపదంబుననే కాక సకలశాస్త్రాధిరాజ్యంబునఁ గూడఁ బట్టాభిషిక్తుఁ డయ్యె నన నితని వేఱ పొగడనేల?.

---

## గ్రంథవిషయము.

ఏతద్విరచిత మగునీరాజమార్తాండమున ముప్పది నాలుగధికారములుగా నన్నూటపదునెనిమిదిశ్లోకములలో సకలరోగంబులకు నల్పమూల్యసాధ్యములు నతిఫలదాయకము లగు యోగములు చెప్పఁబడి యున్నవి. ఇందలియోగంబుల లన్నియు ననుభవసిద్ధములును బ్రత్యక్షఫలదాయకము లగు నని యీగ్రంథముఁ బరిశీలించినవారికి దెల్లము కాకపోదు. ఇందలికవిత్వము మృదుమధురపదఘటితంబై చదువువారికి నోరూరఁ జేయు చుండును. ఒకమాఱు చదివిన శ్లోకము సులువుగఁ గంఠస్థ మగును. ఈయొక్క పుస్తకమును మాత్రము చక్కఁగఁ గంఠస్థముఁ జేసినవైద్యుఁడు దానెచ్చటనుండినను, వీథివీథికి డెబ్బదిమంది యై డబ్బుప్రధానముగఁ జూచు వెఱ్ఱివైద్యులవలె 'నావద్దనౌషధములు లేవు, షాపులలో నమ్ము నౌషధములఁ దెచ్చికొనిన నేను చికిత్సఁ జేసెదను, నే నిప్పుడు చేయునది

యేమియు లేదు' అనునిరర్థకవాక్యంబుల రోగిని విఫలమనోరథుఁ జేయక తత్కాలంబున కెచ్చట నేని లభించు నోషధులఁ గైకొని తగినచికిత్సను జేసి రోగిని గాపాడవచ్చును. ఇందు విషచికిత్స యద్భుతముగ వర్ణింపఁబడియున్నది. ఇంతియ కాక కడపటిపశురోగాధికారమునందు పశురోగచికిత్స, క్షీరాభివృద్ధికి మార్గములు మున్నగునవి సరళంబుగ స్వల్పశ్రమసాధ్యంబులుగ వివరింపఁబడియున్నవి. కావున నీగ్రంథరత్నమునఁ జెప్పఁబడిన యోగములను జక్కఁగ నెఱిఁగినవైద్యులు లోకంబున కెంతయో యుపకారమొనర్చువా రగుదు రనుట యతిశయోక్తి గాదు. ఇట్టిగ్రంథము నాంధ్రతాత్పర్యముతో ముద్రించిన నాంధ్రలోకమునకు మిగుల సౌకర్యము గలుగునని తేటతెల్ల మగునాంధ్రవ్యాఖ్యానమును బండితులచే వ్రాయించి ముద్రించి ప్రకటించినారము.

ఆర్యవైద్యులారా !

ఇంతవఱకు గదనిగ్రహము, శార్ఙ్గధరసంహిత, భేషజకల్పము, సుశ్రుతశారీరస్థానము మున్నగుగ్రంథరత్నములఁ బెక్కింటి నాంధ్రతాత్పర్యముతో ముద్రించి యాంధ్రలోకమున కెల్ల నర్పించుకొంటిమి గదా !. కొలఁదిదినముల క్రిందట విశాఖపట్టణము



జిల్లా పాలకొండతహశీల్దారుగా రగు మ.రా. రా. శ్రీ, వి. శాస్త్రులు, బి. ఏ, గారివలన బసవరాజీయము, చింతామణి మున్నగుకొన్నివైద్యగ్రంథములు వ్రాఁతపుస్తకములు లభించినవి. ఆపుస్తకములకును ముద్రితములగుబసవరాజీయచింతామణులకును బెక్కుచోటులఁ జాలవ్యత్యయము గలిగి వేఱుపుస్తకములఁ బోలెఁ గానంబడుచున్నవి. విమర్శింపఁగాఁ జేకూరినవ్రాఁతప్రతులే శ్రేష్ఠము లని స్పష్టముగఁ దేలుచున్నది. కావున వైద్యవిద్వత్ప్రణీతంబులై యాంధ్రదేశంబున నధికప్రచారము గలబసవరాజీయచింతామణులను బరిశోధించి ముద్రించుట యెంతయు లోకోపకారక మని యెంచి ప్రకృతమున బసవరాజీయచింతామణులను ముద్రించుచున్నారము. వాగ్భట సూత్రస్థానము, రావణకృతకుమారతంత్రము ఆంధ్రతాత్పర్యాదులతో అచిరకాలముననే వెలువడఁగలవు. ఇంతియ కాక సంస్కృతభాషామయంబులై వైద్యులకుఁ దెలిసికొన నశక్యంబులై యున్న భావప్రకాశిక, చక్రదత్త, హారీతసంహిత, చరకసంహిత, సుశ్రుతసంహిత, మాధవనిదానము, అష్టాంగహృదయము (వాగ్భటము), నిదానశారీరచికిత్సాకల్పసిద్ధ్యుత్తరతంత్రములు, వస్తుగుణమహోదధి మున్నగుగ్రంథరాజముల నాంధ్రవ్యాఖ్యానములతోను, టిబ్బీ

అక్బరి మొదలగు నుత్కృష్టయూనానీగ్రంథములను ఆంధ్రభాషలోను బ్రకటింపఁబూనుకొని యున్నారము. ఒకవత్సరంబులోపలనే యీగ్రంథముల నాంధ్ర మహాజనుల కర్పించుకొందుము. ప్రకృతకాలమున గ్రంథమాల లని పేరుపెట్టుకొని యనేకములు బయలుదేరియు గ్రంథరత్నములు ప్రచారమునకు రాక యుండుట కడు శోచనీయముగదా!. ఇది యట్లుండ ననూయాగ్రస్తులు కొందఱు దామేదియుఁ జేయజాలకుండియు నితరులు చేయుప్రయత్నములకు విఘ్నము గలిగించుటకుమాత్రము ప్రాథమికులై వెలయుచున్నారు. ఐనను మే మీవఱకొనర్చినకృషి వలనను ఇఁకమీఁదనొనర్పునుద్యమము వలనను బ్రపంచమునకు లాభ మున్నను లేకున్నను మాయుద్యమమును నిరంతరాయముగ నెఱవేర్చుటకు బద్ధకంకణుల మై యున్నారము. కావున సహృదయులు మాశ్రమము నూహించి యీప్రాచీనవైద్యగ్రంథంబు లన్నియుఁ ద్వరలో బైలువడునట్లు ప్రోత్సాహమును గలుగఁ జేయుదు రని వైద్యవిద్వన్మండలిం బ్రార్థించుచున్నారము.

తండియార్పేట,
చెన్నపురి.

ఇట్లు,
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు
అండ్ సన్స్.

# విషయసూచిక.

## 1. శిరోరోగాధికారము.


| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| మంగళాచరణము. | ... | 1 |
| ఖాలిత్యమునందు భృంగరాజాదితైలము. | ... | 2 |
| ఖాలిత్యమునందు హస్తిదంతాదిలేపము. | ... | ,, |
| ఖాలిత్యమునందు గుంజాదితైలము. | ... | 3 |
| ఇంద్రలుప్తమునందు భల్లాతకాదిలేపము. | ... | ,, |
| ఇంద్రలుప్తమునందు జపాకుసుమలేపము. | ... | 4 |
| ఇంద్రలుప్తమందు గుంజాదిలేపము. | ... | ,, |
| ఖాలిత్యమునందు నీలోత్పలాది లేపము. | ... | ,, |
| కేశశాతమునందు మాంస్యాదిలేపము. | ... | 5 |
| కేశవృద్ధికొఱకు మాకందబీజాదిలేపము. | ... | ,, |
| దారుణరోగంబునందు నీలాబ్జకేసరాదిలేపము. | ... | ,, |
| ఖాలిత్యమునందు మానుష్యాదిలేపము. | ... | 6 |
| ఇంద్రలుప్తమునందు గుంజాఫలలేపము. | ... | ,, |
| దారుణకరోగంబున మరిచాదితైలము. | ... | 7 |
| దారుణకాదికమందు లోహకిట్టాదిచూర్ణము. | ... | ,, |
| దారుణకమందు కోద్రవమషీలేపము. | ... | ,, |
| దారుణకమునందు ధాత్రీఫలాదిలేపము. | ... | 8 |

విషయము. పుటసంఖ్య.
దారుణకాదులందు చండ్యాదిలేపము. ... 8
పేలు (యూక) నశించుటకొఱకు పారదలేపము.... ,,
యూకలు (పేలు) నశించుటకొఱకు విడంగాదితైలము. 9
పలితము (నరుపు) నందు శంఖచూర్ణాదిలేపము. ... ,,
పలితము (నరుపు) నందు పథ్యాదిలేపము. ... 10
శిరోరోగంబునందు నిర్గుండ్యాదితైలము. ... ,,
తలతీటయందు కుష్ఠాదిలేపము. ... ,,
పలితము (నరుపు)నందు లోహాదిలేపము. ... 11
పలితమునందు శిలాకుసుమాదిలేపము. ... ,,
పలితమునందు శ్లేష్మాతకాదితైలము. ... ,,
వెండ్రుకలు నల్లఁబాఱుటకు నస్యము. ... 12
శిరోరోగంబునందు నస్యార్థమైన తైలము ... ,,
పలితమునందు నస్యమునకై ఘృతము. ... 13
శిరోరోగంబునందు కుష్ఠాదిలేపము. ... 14

## 2. కర్ణరోగాధికారము.

కర్ణశూలమునందు దేవదారుతైలము. ... 14
కర్ణరోగంబునందు సైంధవాదితైలము. ... 15
కర్ణరోగమునందు అర్కపత్రరసము. ... ,,
కర్ణరోగంబునందు వెల్లుల్లిరసము - జెముడురసము. 16
కర్ణపాకమునందు కర్ణపూరణము. ... ,,
పూతికర్ణమందు కర్ణపూరణము. ... ,,



విషయము. పుటసంఖ్య.
కర్ణపాలి (చెవితమ్మ) పెరుగుటకు అభ్యంగము. ... 17
చెవితమ్మ పెరుగుటకు గుంజాఫలతైలము. ... ,,
చెవితమ్మ పెరుగుటకు తైలము. ... 18
కర్ణపాల్యాదివర్ధనార్థము అభ్యంగము. ... ,,
శ్రోణ్యాదివర్ధనార్థము అభ్యంగము. ... ,,
లింగవర్ధనార్థము దాడిమాదితైలము ... 19
లింగవర్ధనార్థము ఉద్వర్తనము. ... ,,
లింగవర్ధనార్థము సేవాలాదిలేపము. ... 20
లింగవర్ధనార్థము రెండవసేవాలాదిలేపము. ... ,,
లింగవర్ధనార్థము ఉద్వర్తనము. ... 21

## 3. నేత్రరోగాధికారము.

నేత్రప్రకోపంబున అక్షిపూరణము. ... 22
నేత్రప్రకోపంబున అపామార్గాద్యంజనము. ... ,,
నేత్రరోగంబునందు కర్ణమున సహదేవీమూలబంధనము ,,
నేత్రరోగంబున శిగ్రుపత్రరసాశ్చ్యోతనము. ... 23
నేత్రరోగంబున శీతజలాసించనము. ... ,,
నీలి యను నేత్రదోషంబునకారవేల్లీమూలాశ్చ్యోతనము ,,
పక్ష్మశాతంబున దేవదార్వాశ్చ్యోతనము. ... ,,
నేత్రరోగంబున రక్తచందనాదివర్తి. ... 24
నేత్రరోగంబున హరిద్రాద్యంజనము. ... ,,
నేత్రశూలంబున నాగరాదిపూరణము. ... 25
నేత్రరోగంబున ధాత్రీఫలరసాశ్చ్యోతనము. ... ,,

విషయము. పుటసంఖ్య.

వాతంబువలన జనించిన నేత్రశూలయందు ఆసేచనము. 26
నీలి మున్నగు నేత్రరోగంబులందు చందనాద్యంజనము. ,,
శుక్రరోగంబున గిరికర్ణ్యాద్యక్షిపూరణము. ... ,,
శుక్రరోగంబున కరంజబీజవర్తి. ... 27
నేత్రపుష్పంబున విభీతఫలమజ్జాంజనము. ... ,,
రేచీఁకటియందు అంజనము. ... ,,
ఆంధ్యరోగంబున గుంజామాలాద్యంజనము. ... 28
పటలాదులయందు ద్రోణపుష్పీనస్యము. ... ,,
కామలారోగంబున అంకోలమూలాది నస్యము. ... 29
కామలారోగంబున నస్యము. ... ,,
కామలారోగంబున హింగ్వాద్యంజనము. ... 30

## 4. నాసారోగాధికారము.

ముక్కునుండి రక్తము కాఱుచుండినపుడు హారీతక్యాది నస్యము. ... 30
నాసార్శస్సునందు కటుతుంబీమూలనస్యము. ... 31
నాసారక్తమునందు ఉదుంబరఫలప్రయోగము. ... ,,
పీనసాదులయందు లాంగలీనస్యము. ... ,,

## 5. ముఖరోగాధికారము.

ఓష్ఠస్ఫుటనంబున జీవంత్యాదిక్షీరము. ... 32
ఓష్ఠస్ఫుటనంబున లేపము. ... ,,



విషయము. పుటసంఖ్య.

ముఖమునుండి స్రవించురక్తమున కాకోదుంబరికా మూలప్రయోగము. ... 33
ముఖరోగంబున జాతీపత్రధారణము. ... ,,
దంతచలనంబున వకుళబీజచర్వణము. ... 34
ముఖదౌర్గంధ్యమున ముస్తాదివటి. ... ,,
ముఖదౌర్గంధ్యమున హరితకీప్రయోగము. ... ,,
ముఖదౌర్గంధ్యమున కుష్ఠాదివటికలు. ... 35
ముఖదౌర్గంధ్యంబున దంతధావనము. ... ,,
తాంబూలంబుచేఁగలుగు ముఖదాహంబున గండూషము. ,,
స్వరవృద్ధికొఱకు జాతీపత్రాదిలేహము. ... 36
కంఠశాలూక, ఉపజిహ్వక అను ముఖరోగంబులందు నిర్గుండీ ప్రయోగము. ... ,,
కంఠరోగంబున దేవదారుతైలనస్యము. ... ,,
కృమిదంతకమందు గుంజాదిమూలప్రయోగము ... 37
కృమిదంతకమందు లాంగలీలేపము ... ,,
వ్యంగమున శశరక్తలేపము. ... 38
వ్యంగమున ఇంగుదీఫలమజ్జాలేపము. ... ,,
వ్యంగమునందు కృష్ణతిలాదిలేపము ... 39
వ్యంగమునందు లేపనము. ... ,,
ముఖకాంతివృద్ధికొఱకు క్షౌద్రాదిలేపము. ... ,,
ముఖకాంతి వృద్ధికొఱకు వటపత్రాదిలేపము. ... 40
ముఖకాంతివృద్ధికొఱకు ప్రియంగ్వాదిలేపము. ... ,,
ముఖకాంతివృద్ధికొఱకు పత్రాంగాదిలేపము ... 41

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| ముఖకాంతివృద్ధికొఱకు మధూకసారాదిఘృతము. | | 41 |
| ముఖశ్రీవృద్ధ్యర్థము మంజిష్ఠాదితైలము | ... | 42 |
| వ్యంగాదులందు తామ్రాదితైలము | ... | ,, |
| గండమాలయందు ఇంద్రవారుణ్యాదిప్రయోగము. | | 43 |
| కంఠమాలయందు లేపము | ... | 44 |
| అపచియందు శ్వేతాపరాజితామూలప్రయోగము | ... | ,, |
| గండమాలయందు చుచ్ఛుందరీతైలము | ... | ,, |
| కంఠరోగములందు నస్యప్రయోగము | ... | 45 |
| అపబాహుకమందు నస్యప్రయోగము | ... | ,, |


## 6. స్తనరోగాధికారము.


| | | |
|---|---|---|
| కుచవృద్ధికొఱకులేపము | ... | 46 |
| కుచవృద్ధికొఱకు అశ్వగంధాదిలేపము | ... | ,, |
| కుచవృద్ధికొఱకునస్యము | ... | ,, |
| కుచవృద్ధికొఱకు అభ్యంగము | ... | 47 |
| కుచవృద్ధికొఱకు దాడిమాదితైలము | ... | ,, |
| కుచవృద్ధికొఱకు వచాదితైలము | ... | ,, |
| కుచవృద్ధికొఱకు అలంబుషాతైలము | ... | 48 |


## 7. ఉదరరోగాధికారము.


| | | |
|---|---|---|
| ప్లీహవృద్ధియందు శరపుంఖామూలచర్వణము | ... | 48 |
| ప్లీహోదరంబున ఇంద్రవారుణీమూలప్రయోగము. | | 49 |





| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| ప్లీహోదరంబున అర్కపత్రలవణము | ... | 49 |
| ఉదరరోగంబున పిప్పలీమూలయోగము | ... | ,, |
| ప్లీహోదరంబున శ్వేతపునర్నవాదిమూలయోగము | ... | 50 |
| ఉదరంబున పిలేపీయోగము | ... | ,, |
| కృమిరోగంబున కందళీకంద ప్రయోగము | ... | 51 |


## 8. కుష్ఠరోగాధికారము.


| | | |
|---|---|---|
| కుష్ఠమందు ఆమలకచూర్ణము | ... | 51 |
| కుష్ఠమునందు హరీతక్యాదిప్రయోగము | ... | 52 |
| దద్రుకుష్ఠమునందు సోమరాజీప్రయోగము | ... | ,, |
| రసకమందు గోమూత్రాదిలేపము | ... | ,, |
| కుష్ఠంబున గుంజాదిలేపనము | ... | 53 |
| దద్రు తీట, వీనియందు హరితాళాదిలేపము | ... | ,, |
| శ్విత్రమందు బాకుచికాప్రయోగము | ... | 54 |
| శ్విత్రమందు గిరికర్ణీమూలప్రయోగము | ... | ,, |
| శ్విత్రమందు ద్వీపత్వగాదిలేపము | ... | ,, |
| తీటయందు సిందూరాదితైలము | ... | 55 |
| తీటయందు సిందూరాద్యభ్యంగనము | ... | ,, |
| శీతపిత్తమందు కాశ్మీరఫలప్రయోగము | ... | 56 |
| సిధ్మమందు శ్యామాద్యుద్వర్తనము | ... | ,, |
| సిధ్మమందు కార్పాసికాపత్రాదిలేపము | ... | ,, |
| సిధ్మకుష్ఠంబున మూలకబీజాదిలేపము | ... | 57 |

| విషయము. | పుటసంఖ్య. |
|---|---|
| చర్మమునకు కాంతిగలుగఁజేయు ఉద్వర్తనములు... | 57 |
| శరీరదౌర్గంధ్యంబున శిరీషాద్యుద్వర్తనము ... | 58 |
| శరీరదౌర్గంధ్యమున హ్రీబేరాదిలేపము ... | ,, |
| చర్మమునకు కాంతి గలిగించు శ్యామాదిలేపము ... | 59 |


## 9. రక్తపిత్తాధికారము.


| | |
|---|---|
| రక్తపిత్తంబున ఆటరూషకరసాదిప్రయోగము ... | 60 |


## 10. పీనసస్వరభంగాధికారము.


| | |
|---|---|
| పీనసంబునదధిప్రయోగము ... | 60 |
| పీనసంబున శిశిరజలప్రయోగము ... | 61 |
| స్వరభంగమందు విభీతకాదిలేహము ... | ,, |


## 11. కాసశ్వాసహిక్కాధికారము.


| | |
|---|---|
| కాసమందు జాత్యాదిధూమపానము ... | 62 |
| కాసమందు జాత్యాధిధూమపానము ... | ,, |
| కాసమందు పిప్పల్యాదిచూర్ణము ... | 63 |
| హిక్కలయందు పిప్పల్యాదిలేహము ... | ,, |
| శ్వాసలయందు లీధకఫలచూర్ణము ... | ,, |


## 12. రాజయక్ష్మాధికారము.


| | |
|---|---|
| క్షయమందు నాగబలాచూర్ణము ... | 64 |





| విషయము. | పుటసంఖ్య. |
|---|---|
| క్షయరోగంబున వానరమాంస ప్రయోగము ... | ,, |
| క్షయామందు నీలీమూల ప్రయోగము ... | ,, |
| క్షయామందు శ్వదంష్ట్రాదిచూర్ణము ... | ,, |
| క్షయరోగంబున కాకజంఘాది ప్రయోగము ... | 65 |
| కార్శ్యమందు యష్ట్యాది చూర్ణము ... | ,, |
| బలవృద్ధికొఱకు యవాదిచూర్ణము ... | 66 |


## 13. శూలాధికారము.


| | |
|---|---|
| పరిణామశూలయందు త్రిఫలాచూర్ణము ... | ,, |
| పరిణామశూలయందు శంఖభస్మ ప్రయోగము ... | 67 |
| శూలమందు హరిణశృంగభస్మప్రయోగము ... | ,, |
| హృదయాది శూలయందు రుచకాదిక్వాథము ... | ,, |


## 14. అతిసారాధికారము.


| | |
|---|---|
| అతిసారంబున వటజటాప్రయోగము ... | 68 |
| అతిసారంబున బబ్బూలపల్లవప్రయోగము ... | ,, |
| రక్తాతిసారంబున తండులీయమూలప్రయోగము ... | ,, |


## 15. ప్రమేహాధికారము.


| | |
|---|---|
| ప్రమేహంబున లోహాదియోగము ... | 69 |
| ప్రమేహంబున ధాత్రీఫలస్వరసాదియోగము ... | ,, |


## 16. అశ్మరీమూత్రకృచ్ఛ్రాధికారము.


| | |
|---|---|
| మూత్రకృచ్ఛ్రంబున హంసపదీమూలప్రయోగము. | 70 |
| అశ్మరీరోగంబున తిలక్షారప్రయోగము ... | ,, |
| అశ్మరియందు గోపాల కర్కటీమూల ప్రయోగము. | 71 |

విషయము. పుటసంఖ్య.

అశ్మరియందు అర్కపుష్పప్రయోగము ... 71
అశ్మరీమూత్రకృచ్ఛ్రములందు మాలతీమూలప్రయోగము ,,

17. వృద్ధ్యుపదంశాధికారము.

కురంటాగులయందు భార్గీమూలాదిలేపము ... 72
చర్మకీలంబున ఇంద్రవారుణీమూలలేపనము ... ,,
ఉపదంశంబున త్రిఫలామసీప్రయోగము ... ,,
ఉపదంశంబున నరాస్థిలేపము ... 73
కురంటమందు ఇంద్రవారుణీప్రయోగము ... ,,
కురంటమందు ఈశ్వరీమూలయోగము ... ,,
పిత్తకురంటంబున కర్ణవేధము ... 74

18. భగందరాధికారము.

భగందరమందు దంత్యాదిలేపము ... ,,
భగందరమందు గుగ్గులుయోగము ... 75
భగందరంబున ఖరరుధిరాదిలేపము ... ,,
భగందరమందు బిడాలాస్థిలేపము ... ,,

19. అర్శోరోగాధికారము.

మూలరోగంబున సూరణాదికల్కము ... 76
మూలరోగంబున జీమూతఫలవర్తి ... ,,
మూలరోగంబున కట్వలాబ్వాదివర్తి ... ,,
మూలరోగంబున కటుతుంబీబీజయోగము ... 77
మూలరోగంబున పలాశాదిఘృతము ... ,,
మూలరోగంబున హరిద్రాదిలేపము ... ,,



విషయము. పుటసంఖ్య.

మూలరోగంబునబిల్వఫలాదియోగములు ... 78
అర్శస్సునందు చిత్రకమూలాదియోగము ... ,,
అగ్నిమాంద్యంబున యవక్షారాదిచూర్ణము ... 79
అగ్నిమాంద్యంబున సైంధవాదిచూర్ణము ... ,,

20. ఛర్దితృషాధికారము.

ఛర్దియందు గుడూచ్యాది యోగములు ... ,,
దప్పియందు రక్తచందనాదిశిరోలేపము ... 80
దప్పియందు నీలోత్పలాదివటికలు ... ,,

21. జ్వరాధికారము.

జ్వరమునందు ఔషధప్రయోగావస్థ ... 81
వాతజ్వరంబున గుడూచ్యాదికషాయము ... ,,
పిత్తజ్వరంబున నలదాదికషాయము ... 82
శ్లేష్మజ్వరమునందు శుంఠ్యాదికషాయము ... ,,
సర్వజ్వరములయందు శుంఠ్యాదికషాయము ... ,,
సర్వజ్వరములయందు ముస్తాదికషాయము ... ,,
సర్వజ్వరంబులందు శుంఠీక్వాథము ... 83
సర్వజ్వరంబులందు నిదిగ్ధికాదిక్వాథము ... ,,
సర్వజ్వరములందు మృణాలాదిక్వాథము ... ,,
సర్వజ్వరములందు గుడూచ్యాదిక్వాథము ... 84
హరీతక్యాదిచూర్ణము ... ,,
సర్వజ్వరములయందు మృణాళాదికషాయము ... ,,
సన్నిపాతజ్వరంబున ద్రాక్షాదికషాయము ... 85

| విషయము. | | పుటసంఖ్య |
|---|---|---|
| సర్వజ్వరములందు వ్యాఘ్ర్యాదికషాయము | ... | ,, |
| సన్నిపాతజ్వరంబున పుష్కరమూలాదికషాయము. | | 86 |
| జ్వరంబున నిదిగ్ధికాదిక్వాథము | ... | ,, |
| పిత్తజ్వరమందు పిప్పలీమూలాదికషాయము | ... | ,, |
| పిత్తజ్వరంబున హ్రీబేరాదికషాయము | ... | 87 |
| విషమజ్వరంబున క్షీరప్రయోగము | ... | ,, |
| జ్వరమందలితంద్రారోగంబున నస్యము | ... | 88 |
| జ్వరమునందుఁ గలుగుతంద్రయందు కాకజంఘాదిమూల బంధనము | ... | 89 |
| జ్వరతాపంబున సర్జరసాదితైలము | ... | ,, |
| దాహజ్వరమునందు ఇంద్రయవాదితైలము | ... | ,, |


## 22. వాతరోగాధికారము.


| | | |
|---|---|---|
| ఊరుస్తంభమున భల్లాతకాదికషాయము | ... | 90 |
| ఊరుస్తంభమున వల్మీకమృత్తికాద్యుద్వర్తనము | ... | ,, |
| సంధివాతమున నింబమూలప్రయోగము | ... | 91 |
| సంధికవాతంబున తగరమూలాదియోగము | ... | ,, |
| వాతరోగంబున అస్థిసంఘాతికాయోగము | ... | ,, |


## 23. పాదరోగాధికారము.


| | | |
|---|---|---|
| పాదదాహంబున లేపము | ... | 92 |
| పాదస్ఫుటనమందు గుడాదిలేపము | ... | ,, |


## 24. చర్మకీలాధికారము.


| | | |
|---|---|---|
| చర్మకీలంబున కుమారికాప్రయోగము | ... | 93 |





| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| చర్మకీలంబున గోక్షీవల్లీమూలప్రయోగము | ... | 94 |
| మషకరోగంబున చూర్ణఘర్షణము | ... | ,, |
| మషకరోగంబున శంఖభస్మయోగము | ... | 94 |


## 25. అగ్నిదగ్ధాధికారము.


| | | |
|---|---|---|
| అగ్నిదగ్ధంబున జీరకాదిఘృతము | ... | 95 |
| అగ్నిదగ్ధంబున యవమష్యాద్యభ్యంగము | ... | ,, |
| నల్లజీడివిత్తులచేఁ గలిగినవాఁపునందు అభ్యంగము | ... | ,, |


## 26. వ్రణాధికారము.


| | | |
|---|---|---|
| శస్త్రప్రహారంబున కర్పూరసర్పిఃపూరణము | ... | 96 |
| శస్త్రప్రహారంబున శరపుంఖారసపూరణము | ... | ,, |
| శస్త్రక్షతమందు దండోత్పలరసపూరణము | ... | 97 |
| శస్త్రప్రహారంబున లజ్జాలుకాదిమూలలేపము | ... | ,, |
| శస్త్రక్షతంబునకాకజంఘాదిప్రలేపము | ... | 98 |
| శస్త్రక్షతంబున లజ్జాలుమూలతైలము | ... | ,, |
| శస్త్రప్రహారంబున అపామార్గమూలతైలము | ... | ,, |
| శస్త్రప్రహారంబున గోష్ఠామ్లికాదిఘృతము | ... | 99 |
| శస్త్రప్రహారంబున రక్తము కట్టుటకు అపామార్గపత్రరసము. | | ,, |
| శల్యనిర్గమనార్థము లాంగలీకందలేపము | ... | 100 |
| శల్యనిర్గమనార్థము ఇంద్రవారుణీమూలలేపము | ... | ,, |
| నాడీవ్రణంబున ఆవల్లికామూలతైలము | ... | ,, |
| నాడీవ్రణంబున కోద్రవాన్నోపయోగము | ... | 101 |
| నాడీవ్రణంబున కంగుణీమూలప్రయోగము | ... | ,, |

విషయము. పుటసంఖ్య.

దుష్టవ్రణంబున తాళకాదిమషీలేపము ... 101
నల్లమందు (అభినిచే) జనించిన శోఫంబున లేపము. 102

27. గ్రంథ్యర్బుదాధికారము.

అర్బుదంబున యవక్షారాదిలేపము ... 102
గ్రంథ్యాదులందు ఉత్తిండీమూలలేపము ... 103
గ్రంథ్యాదులయందు అతస్యాదిలేపము ... ,,
గ్రంథ్యాదులయందుయోగము ... 104

28. అపస్మారోన్మాదాధికారము.

అపస్మారంబున యోగము ... ,,
భూతగ్రహశాంతికొఱకు గిరికర్ణమూలయోగము... 105
గ్రహశాంతికొఱకు ధూపము ... ,,
గ్రహోపశమనార్థము నస్యము ... ,,
గ్రహశాంతికై యంజనము ... 106
గ్రహోపశమనార్థము అంజనము ... ,,
చాతుర్థకజ్వరంబున ధూపము ... 107

29. విషరోగాధికారము.

వృశ్చికాదివిషంబున పునర్నవాయోగము ... ,,
సర్వవిషశాంత్యర్థము గరుడప్రతిమాధారణము ... 108
విషశాంతికై గరుడీమూలయోగము ... ,,
విషశాంతికై లజ్జాళుమూలయోగము ... 109
గోనాశవిషంబున అర్కమూలాదిప్రయోగము ... ,,
మండలివిషంబున కాకాదనీమూలయోగము ... ,,



విషయము. పుటసంఖ్య.

కృత్రిమవిషంబున తండులీయప్రయోగము ... 110
మండలివిషంబున నీలినీమూలయోగము ... ,,
కోద్రవభ్రమయందు కూశ్మాండరసప్రయోగము ... ,,
ధత్తూరమదప్రతీకారము ... 111
పోకనక్కనుభక్షించుటచేఁ గలిగినభ్రమయందు చికిత్స. ,,
మద్యమదప్రతీకారము ... ,,
కృత్రిమవిషంబున కృష్ణాదిచూర్ణము ... 112
వృశ్చికవిషయంబున మనశ్శిలాదిగుటిక ... ,,
వృశ్చికవిషంబున అంగుళీకాధారణము ... 113
వృశ్చికవిషమున అర్కాదిగుటిక ... ,,
వృశ్చికవిషంబున ఘృతసైంధవయోగము ... 114
ఖర్జూరకదంశంబున,దీపతైలాభ్యంగము ... ,,
రక్తకీట దంశంబున గుగ్గులుధూపము ... ,,
మూషకవిషంబున సురసాదియోగము ... 115
మూషకవిషంబున మార్గరజోనిక్షేపణము ... ,,
మత్స్యదంశంబున అంకోలపత్రధూపము ... ,,
మత్స్యదంశంబున కటుతైలధూపము ... ,,
గోధేరకవిషంబున కంథారిమూలనస్యము ... 116
శృంగిమత్స్య విషప్రతీకారము ... ,,
వరటావిషప్రతీకారము ... ,,
మక్షికాదంశంబున మరీచాదిలేపము ... 117
మండూకవిషంబున శిరీషపుష్పనస్యము ... ,,
అలర్కవిషంబున ధత్తూరయోగము ... ,,

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| రక్తప్రదరంబునరక్తశాలిపిష్టయోగము | ... | ,, |
| రక్తప్రదరంబున లాక్షాయోగము | ... | 126 |
| రజోపరోధంబున త్రికటుకాదిచూర్ణము | ... | ,, |
| రజోనిరోధంబున కిణ్వాదివర్తి | ... | ,, |
| పుత్రప్రసవార్థము నాగకేసరయోగము | ... | 127 |
| పుత్రసంతానార్థము లక్ష్మణామూలబంధనము | ... | ,, |
| సంతానార్థము మయూరశిఖామూలయోగము | ... | 12S |
| గర్భవృద్ధికై సహచరమూలయోగము | ... | ,, |
| గర్భస్తంభనార్థము ఉదుంబరపర్ణీమూలయోగము. | | 129 |
| గర్భనిరోధార్థము పలాశబీజలేపము | ... | ,, |
| గర్భనిరోధార్థముసైంధవయోగము | ... | ,, |
| గర్భనిరోధార్థము ధత్తూరమూలబంధనము | ... | 130 |
| గర్భపాతంబున శర్కరాదిప్రయోగము | ... | ,, |
| గర్భపాతంబున లజ్జావత్యాదియోగము | ... | ,, |
| గర్భపాతంబునశాలిపిష్టయోగము | ... | 131 |
| గర్భపాతంబున యోగములు | ... | ,, |
| గర్భిణీస్త్రీకి రజోదర్శనమైనచో పారావతపురీషయోగము. | | 132 |
| గర్భపాతవ్యథయందు నీలాబ్జకందయోగము | ... | ,, |
| సుఖప్రసవముకై కాంజికాదియోగము | ... | ,, |
| సుఖప్రసవార్థము అపామార్గాదిమూలబంధనము | ... | 133 |
| సుఖప్రసవార్థము అపామార్గమూలధారణము | ... | ,, |
| మూఢగర్భంబున సర్పకంచుకీయోగము | ... | 134 |
| మూఢగర్భంబున స్నుహీక్షీరయోగము | ... | ,, |





| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| మూఢగర్భంబున శరపుంఖమూలయోగము | ... | ,, |
| గర్భపాతార్థము శ్వేతగిరికర్ణికామూలయోగము | ... | ,, |
| మృతగర్భపతనార్థము ఉత్తరిణీమూలయోగము | ... | 135 |
| సూతికాశూలంబున తులసీస్వరసము | ... | ,, |
| మూఢగర్భంబున పునర్నవామూలధారణము | ... | ,, |
| యోనిశూలంబున అపామార్గాదియోగము | ... | 136 |
| యోనిశూలంబున ఏరండతైలయోగము | ... | ,, |
| మక్కల్లమందు యవక్షారయోగము | ... | ,, |
| క్షీరవృద్ధికి యోగములు | ... | 137 |
| స్తన్యవృద్ధికై బదరీమూలయోగము | ... | ,, |
| స్తనవ్యథయందు కుమారీమూలయోగము | ... | 138 |
| స్త్రీలనడుము సన్నపాఱుటకు యోగములు | ... | ,, |
| కిక్కిసనాశార్థము వరుణపత్రోద్వర్తనము | ... | ,, |
| యోనిశూలంబునకార్పాసికాయోగము | ... | 139 |
| యోనిభ్రంశంబున ఆఖుమాంసతైలము | ... | ,, |
| యోనిభ్రంశంబున కారవేల్లీజటాప్రయోగము | ... | ,, |
| యోనిదార్ఢ్యార్థము మాయాఫలాదియోగము | ... | 140 |
| యోనిశైథిల్యంబున మదయంతికాదిప్రక్షాళనము | ... | ,, |
| యోనిశైథిల్యంబున వార్తాకరసాదియోగము | ... | ,, |
| యోనిదౌర్గంధ్యనాశార్థము జాత్యాదిఘృతము | ... | 141 |
| యోనిపైచ్ఛిల్యంబున మృణాళాదితైలము | ... | ,, |
| యోనిదౌర్గంధ్యంబున నింబతోయప్రక్షాళనము | ... | 142 |
| యోనిదౌర్గంధ్యంబున కస్తూరికాదిధూపనము | ... | ,, |

| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| యోనిలోమహారణార్థము హరితాళాదియోగము | ... | 143 |
| యోనిలోమహారణార్థము కోశాతకీతైలాభ్యంగము. | | ,, |
| యోనిలోమహారణార్థము హాలాహలపుచ్ఛయోగము | | ,, |
| అపానవాతదౌర్గంధ్యనాశార్థము మాతులుంగపత్రచూర్ణము. | | 144 |


## 32. బాలరోగాధికారము.


| | | |
|---|---|---|
| బాలగ్రహనివారణార్థము ధూపము | ... | ,, |
| బాలురకు రాత్రుసబాధనివారణార్థము కుష్ఠయోగము. | | 145 |
| బాలగ్రహశాంత్యర్థము మయూరశిఖి మూలబంధనము. | | ,, |
| బాలురకు రక్షోభయశాంత్యర్థము వచాదిధూపము. | | ,, |
| దంతోద్భవరోగంబున నిర్గుండీమూలధారణము | ... | 146 |
| దంతరోగంబున శంఖపుష్ప్యాదిబంధనము | ... | ,, |
| దంతరోగంబునఁ గురరమాంసాద్యవలేహము | ... | 147 |
| బాలాతీసారంబున గజపిప్పల్యాదిక్వాథము | ... | ,, |
| తృట్ఛర్ద్యతిసారంబులయందు ప్రియంగ్వాదిచూర్ణము. | | ,, |
| బాలురకుఁ గలిగెడి తలపురుగులయందు బలామూల ప్రయోగము | ... | 148 |
| బాలురయొక్క నేత్రరోగంబులందు కేసరాద్యంజనము. | | ,, |
| బలముకొఱకు వచాదిసూర్యపాకతైలము | ... | ,, |
| బాలురకు ప్రతిదినంబునఁజేయందగు ఉపచారములు. | | 149 |


## 33. రసాయనవాజీకరణాధికారము.


| | | |
|---|---|---|
| సౌభాగ్యప్రాప్త్యర్థము కుష్ఠాదిచూర్ణము | ... | 152 |
| సౌభాగ్యప్రాప్తికై రెండవకుష్ఠాదిచూర్ణము | ... | ,, |
| మేధావృద్ధికై కోశాతక్యాదిచూర్ణము | ... | 153 |
| పలాశబీజాదిరసాయనయోగము | ... | ,, |





| విషయము. | | పుటసంఖ్య. |
|---|---|---|
| రసాయనార్థము ఆమలకయోగములు | ... | 154 |
| ఆయుర్వృద్ధ్యర్థము అంకోలబీజతైలము | ... | 155 |
| కుష్ఠాదిరసాయనచూర్ణము | ... | ,, |
| రసాయనార్థము అశ్వగంధాయోగము | ... | ,, |
| లోహాదిరసాయనము | ... | 156 |
| వాజీకరణార్థము మాషపాయసము | ... | ,, |
| వానర్యాది వాజీకరణచూర్ణము | ... | 157 |
| వాజీకరణార్థము మాషాదియోగము | ... | ,, |


## 34. పశురోగాధికారము.


| | | |
|---|---|---|
| గోవులకు గర్భధారణార్థమై లక్ష్మణాయోగము | ... | 158 |
| గోజరాయుపతనార్థము యోగము | ... | ,, |
| జరాయుపతనార్థము రక్తకాదియోగము | ... | 159 |
| గోవులకు పాలువృద్ధిఁజెందుటకు గోజిహ్వాకాదియోగము. | | ,, |
| గోవ్రణములనుండి క్రిమిపతనార్థము బ్రహ్మదండీస్వరసము. | | 160 |
| గోవ్రణములనుండి పురుగులు పడుటకు గవాద్యస్థిబంధనము | | ,, |
| గోవ్రణములనుండి క్రిమిపతనార్థము ఇంద్రవారుణీ యోగము | ... | 161 |
| గోవులకు గలిగెడిముఖరోగ చికిత్స | ... | ,, |
| ఆవుపాలలో వెన్నఅధికమగుటకు యోగములు | ... | ,, |
| గోవులకుమరణనివర్తనోపాయము | ... | 162 |
| గోవులకు జ్వరము నశించుకొఱకు తగరాదిధూపము. | | ,, |
| నవనీతరక్షణార్థము మూలికాబంధనము | ... | ,, |
| గోవులయొక్క నేత్రరోగ ప్రతీకారము | ... | 163 |
| పశువులకు తీటపోవుకొఱకు గృహకుమారీపత్రలేపనము. | | ,, |
| గుఱ్ఱపుపిల్లలకు స్నేహవర్ధనార్థము యోగము | ... | ,, |
| భిన్నవర్ణములుగల పావురపిట్టలజనించుట కారణములు. | | 164 |

# రాజమార్తాండము.

# 1.

## శిరోరోగాధికారము.

### మంగళాచరణము.

శ్లో. నీలస్నిగ్ధగిరీంద్రజాలకలతాసంబంధబద్ధస్పృహ,
శ్చంద్రాంశుద్యుతిశుభ్రదంష్ట్రివదనః ప్రోత్సర్ప
దుగ్రధ్వనిః, లీలోదస్తకరప్రహారదళితోద్దామ
ద్విపేంద్రః శ్రియం,దిశ్యాద్వో ఽగ్నిశిఖాపిశంగ
నయన శ్చండీశపంచాననః. 1

తా. నలుపులై నునుపు గలపార్వతీదేవిచికురనికరంబుల సంబంధము గలిగి, చంద్రకాంతిం బోలుస్వచ్ఛ మగుదంతంబులచే నొప్పారుమోము గలిగి, భయంకరం బగుసాయంసమయాట్టహాసంబుచే నొప్పి గజాసురుని సంహరించినట్టియు, ఫాలాగ్నికణంబులచే పచ్చనినేత్రంబులు గలచండీశ్వరుండు సంపదల నొసంగుఁ గాక.

దృష్ట్వా రోగై స్సమస్తై ర్జన మవశ మిదం సర్వ
తః పీడ్యమానం, యోగానాం సంగ్రహోఽయం
నృపతిశతశిరోధిష్ఠితాజ్ఞేనరాజ్ఞా, కారుణ్యా త్సన్ని



బద్ధస్స్ఫుటపదపదవీసుందరోద్దామబంధైః,వృత్తై
రుద్వృత్తశత్రుప్రమథనపటునా రాజమార్తాండ
నామా 2

నానారాజపాలకుండును, శత్రుసంహారకుండును నగు భోజమహారాజుచే రాజమార్తాండ మనునీయోగసంగ్రహము నానారోగపీడితు లగుజనులను రక్షించునిమిత్తము సుందరంబు లగువృత్తంబులచే నిర్మింపఁబడినది.

### ఖాలిత్యమునందు భృంగరాజాదితైలము.

భృంగరకపక్వతైలం ద్విపదశనామలకకృతమషీ
మిశ్రమ్, ఖలతే రపి చికురచయం జనయ త్య
భ్యంగయోగేన. 3

గుంటగలగరాకును మెత్తగా ముద్ద గావించి యాముద్దకు నాలుగురెట్లు నూనెఁ బోసి యానూనెకు నాలుగింతలు స్వరసముఁ బోసి తైలము మిగులునట్లు కాచి వడబోసి యాతైలంబునందు, ఏనుఁగుదంతము, ఉసిరికయొలుపు వీనిని మాడ్చి బొగ్గుగాఁ జేసి యామసిని గలపి అభ్యంగనము చేసిన బట్టతలవానికి గూడ తలవెండ్రుకలు గుంపుగా బైలువెడలును.

### ఖాలిత్యమునందు హస్తిదంతాదిలేపము.

ద్విపదశనః పుటదగ్ధః సాజక్షీరో రసాంజనోపేతః,
దినసప్తకప్రలేపా త్ఖలతే రపి కేశసంజననః. 4

ఏనుఁగుదంతమును చూర్ణము చేసి పుటముఁబెట్టిన చూర్ణమగును. ఆచూర్ణమునందు రసాంజనమును, మేకపాలను గలిపి

ఏడుదినంబులు లేపనము చేసిన బట్టతలవానికి వెండ్రుకలు పుట్టి గుంపుగుంపుగా పెరుగును.

→ ఖాలిత్యమునందు గుంజాదితైలము. ←

మార్కవస్వరసభావితగుంజాబీజచూర్ణపరిపాచిత
తైలం, మిశ్రితం త్రుటిజటామురకుష్ఠైః కేశభార
జననం వనితాయాః. 5

గురివెందవిత్తులచూర్ణమును గుంటగలరాకుచూర్ణములో భావన చేసి పిమ్మట నాచూర్ణమును తైలములో వైచి పాకము గావించి పిమ్మట నాతైలములో చిన్నఏలకులు, జటామాంసి, మరువము, చెంగల్వకోష్టు వీనిచూర్ణమును గలిపి తలకు రాచి కొనిన బట్టతలగలస్త్రీలకు గుంపులుగా వెండ్రుకలు ఉద్భవించును.

→ ఇంద్రలుప్తమునందు భల్లాతకాదిలేపము. ←

భల్లాతకైర్వా బృహతీఫలైర్వా సుశ్లక్ష్ణపిష్టై
రుబుతైలయుక్తైః, సంమిశ్రితైర్వా మధునా
ప్రలిప్తమల్పైర్దినైర్నశ్యతి శక్రలుప్తమ్. 6

శుద్ధిచేసిన నల్లజీడివిత్తులను గాని, వాకుడుపండ్లను గాని మెత్తగా నూరి ఆముదములోఁగాని, తేనెలోఁగాని గలిపి లేపము చేసిన కొద్దిదినములలో పేనుకొరుకు (ఇంద్రలుప్తము) రోగము నశించును.



→ ఇంద్రలుప్తమునందు జపాకుసుమలేపము. ←

కృష్ణగవీమూత్రయుతైః పిష్టైరాలేపితైర్జపా
కుసుమైః, శతమఖలుప్తం నశ్యతి భవంతి కేశాశ్చ
తత్ర ఘనాః. 7

మంకెనపువ్వులను మెత్తగా నూరి నల్లయావుమూత్రములోఁ గలిపి లేపనము చేసిన ఇంద్రలుప్తము నశించి వెండ్రుకలు పెరుగును.

→ ఇంద్రలుప్తమందు గుంజాదిలేపము. ←

బృహతీఫలరసపిష్టం గుంజాయాః ఫలమథాపివా
మూలమ్, హేమనిఘృష్టప్రస్థిత మపహరతి సురా
ధిపతిలుప్తమ్. 8

గురివెందవేరును గాని, గురివెందవిత్తును గాని వాకుడుపండు స్వరసముతో నూరి లేపనము చేసిన పేనుకొరుకు నశించును.

→ ఖాలిత్యమునందు నీలోత్పలాది లేపము. ←

నీలోత్పలాక్షఫలమజ్జతిలాజగంధా
సార్ధం ప్రియంగుకుసుమైస్సమపూగవల్కైః,
సంపిష్య యః ప్రకురుతే బహుశః ప్రలేపం
ఖాలిత్యమస్య న పదం విదధాతి మూర్ధ్ని. 9

నల్లకలువలు, తానికాయలలోని విత్తులు, నువ్వులు, వామింటాలు, ప్రేంకణపు పువ్వులు, పోకయొలుపు వీనిని నూరి లేప

నము చేసిన బట్టతలరోగము నశించి మరల ఎన్నడును పుట్ట కుండును.

→ కేశశాతమునందు మాంస్యాదిలేపము. ←

మాంసీబలాకువలయామలకైస్సకుష్ఠైః
పుంసః ప్రలిప్తశిరసో న పతంతి కేశాః,
స్నిగ్ధాయతాశ్చ కుటిలాకృతయో భవంతి
తే ప్రత్యుతాస్య తరుణాలికులప్రకాశాః. 10

జటామాంసి, ముత్తవపులగము, నల్లకలువ, ఉసిరికయొలుపు, చెంగల్వకోష్టు వీనిని మెత్తగా నూరి లేపనముచేసినచో వెండ్రుకలు ఎపుడు ఊడి పోకుండ నునుపులై, దీర్ఘంబులై, వక్రంబులై, తుమ్మెదబారువోలె నభివృద్ధిం జెందును.

→ కేశవృద్ధికొఱకు మాకందబీజాదిలేపము. ←

మాకందబీజసహితామలకప్రలిప్త
మూర్ధ్న శ్శిరోరుహభర స్సముపైతి వృద్ధిమ్,

మామిడిటెంకలోనిపప్పు, ఉసిరికకాయ వీనిని కలిపి నూరి లేపనము చేసిన వెండ్రుకలు పెరుగును.

→ దారుణకరోగంబునందు నీలాబ్జకేసరాదిలేపము. ←

నీలాబ్జకేసరతిలామలకైస్సుపిష్టై
ర్యష్ట్యాహ్వతై ర్వ్రజతి దారుణకః ప్రణాశమ్. 11

నల్లకలువలోనికేసరములు, ఉసిరికయొలుపు, అతిమధు



రము వీనిని సమముగా నూటి లేపనము చేసినదారుణక మను శిరోరోగము నశించును.

→ ఖాలిత్యమునందు మాషమష్యాదిలేపము. ←

అంతర్ధూమవిదగ్ధమాషసుమషీమధ్యే ఒర్కదు
గ్ధం క్షిపే, త్తైలం సర్షపసంభవం చ విమలం తేన
ప్రలింపే చ్ఛిరః, రోగా న్మూర్ధ్ని సముద్భవాన్
బహువిధాన్ తద్వచ్చ వక్త్రోద్భవాన్, ఖాలిత్యం
పలితాని చోపశమయ త్యేత త్ప్రయుక్తం న్నృ
ణామ్. 12

ఒకమంటికుండలో మినుములు వైచి ధూమము పైకి పోకుండ నామినుములను మాడ్చి పిమ్మట నామసియందు జిల్లేడు పాలు పోసి తరువాత ఆవనూనె గలిపి శిరస్సునందు లేపనము చేసిన బట్టతలరోగము, నరయుట మున్నగు అనేకవిధంబులగు శిరోరోగంబులను, ముఖరోగంబులును పోవును.

→ ఇంద్రలుప్తమునందు గుంజాఫలలేపము. ←

ప్రచ్ఛానపూర్వం పరిపిష్టగుంజాఫలైస్సమాలే
పిత మింద్రలుప్తం, ప్రణాశ మాయా త్యచిరేణ
నృణాం పాపం యథా జహ్నుసుతాభిషేకాత్.

గురివెందవిత్తులను మెత్తగా నూటి దానిచే శిరంబున లేపనము చేసి కొంతసమయం బుంచి పిమ్మట స్నానము చేసిన పేను కొఱుకురోగము "జాహ్నవీస్నానంబున పాపనికాయంబు వోలె" నశించును.

→ దారుణకరోగంబున మరిచాదితైలము. ←

భాగేన యుక్తం మరిచస్యయత్స్యాత్కాశ్మీర
జేన ద్విగుణేన తైలమ్, అభ్యంజనాత్తద్విని
హంతి పుంసా మత్యైర్దినై ర్దారుణకం సుఘో
రమ్. 14

మిరియములు ఒకభాగము, కుంకుమపువ్వు రెండుభాగములు, ఇటుల వీనిని నూనెలో వైచి కాచి యానూనెచే నభ్యంగము చేసిన శీఘ్రకాలంబులో దారుణకరోగంబు నశించును.

→ దారుణకాదికమందు లోహకిట్టాదిచూర్ణము. ←

యల్లోహకిట్టోత్పలసారివాభ్యాం సమార్కవా
భ్యాం త్రిఫలాన్వితాభ్యాం,విపచ్య తేతైల మపా
స్యతిద్రాక్ శీర్షామయాన్ దారుణకాదికాంస్తాన్.

మందారపుచూర్ణము, నల్లకలువ, సుగంధిపాల, గుంటగలగర, త్రిఫలములు వీనిని కల్కము గావించి తైలమును పక్వముచేసి యాతైలంబుచే నభ్యంగనాదికమును చేసిన దారుణకము మున్నగుశిరోరోగంబులు తొలంగును.

→ దారుణకమందు కోద్రవమషీలేపము. ←

కోద్రవపలాలసిద్ధా మషీ ప్రలేపే ప్రయోజితా
శిరసః, అపహరతి రోగ మచిరా ద్దారుణ మపి
దారుణాభిఖ్యమ్. 16

కొఱ్ఱలను నిప్పులలో మాడ్చి యామసిని శిరంబునకు లేపనము చేసిన శీఘ్రకాలంబులో దారుణకరోగంబు నశించును.



→ దారుణకమునందు ధాత్రీఫలాదిలేపము. ←

ధాత్రీఫలారగ్వధబాలపత్రలాక్షావిమిశ్రైః ప్రపు
నాటబీజైః, ప్రలేపితో నాశ ముపైతి పుంసాం
సుదారుణో దారుణకః క్షణేన. 17

ఉసిరికపండు, రేలకాయలోనిగుజ్జు, చంద్రచెక్క, లక్క, తగిరిసవిత్తులు వీనిని మెత్తగా నూరి లేపనము చేసిన దారుణకరోగము శీఘ్రకాలంబులో శమించును.

→ దారుణకాదులందు చండ్యాదిలేపము. ←

చండీమురానతవిషాణదళైర్హరిద్రా
ముస్తాన్వితైశ్శిరసి యః కురుతే ప్రలేపమ్,
తస్యోత్తమాంగ మపహాయ భజంతి దూరం
కేశద్రుహ స్సపది దారుణకాదిరోగాః. 18

ధాత్రీఫలసారేణ యది వా గుడవారిణా,
వ్యాధోఽపి కేశనిచయ స్సుసంస్థానం చ గచ్ఛతి.

కరవీరపువేరు, మరువము, గ్రంథితగరము, కొష్ఠు, తమాలపత్రము, పసుపు, తుంగముస్తలు వీనిని సమము గా నూరి శిరంబునకు లేపనము చేసిన దారుణకాదిశిరోరోగంబులు నశించును. మారేడుపండులోనిగుజ్జుతోడఁ గాని, బెల్లపుపానకముతోఁ గాని శిరంబున లేపనము చేసిన ఊడి రాలుచున్న వెంట్రుకలు దృఢంబు లగును.

→ పేలు(యూక)నశించుటకొఱకు పారదలేపము. ←

తాంబూలపత్రరసమర్దితసూతకేన

శ్లక్ష్ణీకృతేన విధివ త్ప్రవిలిప్య చీరమ్,
బధ్నాతి య శ్శిరసి తస్య పతంతి సద్యో
యూకా భవంతి న పున శ్చ కదాచి దేవ. 20

తమలపాకులరసముతో పాదరసమును నూఱి దానిని ఒక వస్త్రముపైన రాచి యావస్త్రమును శిరస్సునంతటను బంధించి రెండుజాము లుండిన పేలు అన్నియు చచ్చి యావస్త్రంబు నంటుకొనును. అట్లు వానిశిరంబున మరల ఎన్నడును పేలు చేరకుండును.

→ యూకలు (పేలు) నశించుటకొఱకు విడంగాదితైలము. ←

విడంగగోమూత్రమనశ్శిలాభి స్సగంధకాభిః పరి
పాచితం యత్, తైలం పచే త్సర్ష భసంభవం త
ల్లిక్షాశ్చ యూకా శ్చ నిహంతి సద్యః. 21

వాయువిడంగము, మణిశిల, గంధకము వీనిని సమముగా గోమూత్రముతో నూరి తైలములో గోమూత్రము పోసి యందు ఈముద్దను వైచి పక్వము గావించి యాతైలము శిరంబున మర్దన చేసిన పేలు, ఈరు నశించును.

→ పలితము (నరుపు) నందు శంఖచూర్ణాదిలేపము. ←

శంఖస్య దగ్ధస్య పుటానలేన చూర్ణం నిఘృష్టం
సహ సీసకేన, ప్రలేపమాత్రేణ కరోతి కేశాఞ్
శశిప్రకాశా నపి షట్పదాభాఞ్. 22

శంఖభస్మమును,సీసపుచూర్ణముతో గూడ మెత్తగా నూఱి



నీటితోఁ గలపి వెండ్రుకలకు పూసిన తెల్లఁబాఱిన వెండ్రుకలు నలుపులై తుమ్మెదబారువోలె ప్రకాశించును.

→ పలితము (నరుపు)నందు పథ్యాదిలేపము. ←

పథ్యాక్షధాత్రీఫలలోహచూర్ణై
స్తురంగమారాసనమార్కవై శ్చ,
తుల్యై ర్గుడేన ప్రతిధూపితై శ్చ
లిప్తాని కార్ష్ణ్యం పలితాని యాంతి. 23

త్రిఫలములు, లోహచూర్ణము, కరవీరము, వేగిస, గుంటగలగర వీనిని బెల్లపునీటితో నూఱి లేపనము చేసిన తెల్లనివెండ్రుకలు నల్లఁబాఱును.

→ శిరోరోగంబునందు నిర్గుండ్యాదితైలము. ←

నిర్గుండీలాంగలికార్కసాధితంహంతి తైల మభ్యం
గాత్, శిరసో రుజ స్సమగ్రా యది వాఽపామార్గ
బీజసంసిద్ధమ్. 24

వావిలియాకు, పొత్తిదుంప, జిల్లేడు వీనిచే సిద్ధము చేయఁబడినట్టిది గాని, ఉత్తరేణువిత్తులచే సిద్ధము చేయఁబడినట్టిది గాని తైలమును అభ్యంగము చేసికొనిన శిరోరోగము లన్నియు తొలంగును.

→ తలతీటయందు కుష్ఠాదిలేపము. ←

తైలేన మృత్కర్పరభృష్టకుష్ఠచూర్ణాన్వితేన ప్రవి
లిప్తమూర్ధ్నః, కండూ శ్చ దాహ శ్చ వినాశమేతి
శిరోవ్రణం శుష్యతి దూషికా చ. 25

చెంగల్వకోష్టును చూర్ణము గావించి యాచూర్ణము నొక మట్టి మూకుడునందు వైచి బాగుగా వేచి యందు తైలముఁ గలిపి లేపనము చేసిన శిరస్సునందలి తీట, మంట, పుండ్లు, కంటిపుసి మున్నగుదోషంబులు హరించును.

→ పలితము (నరుపు)నందు లోహాదిలేపము. ←

లోహామ్రమూలత్రిఫలాబ్జమూలై
శ్శ్లక్ష్ణైః ప్రపిష్టై స్సహ మార్కవేన,
కార్ష్ణ్యం లభంతే పలితాని లేపాత్
నీల్యం ససౌవీరకభాగయుక్తైః. 26

లోహచూర్ణము, మామిడివేరు, త్రిఫలములు, తామర గడ్డ, నీలిచెట్టు, సౌవీరాంజనము వీనిని గుంటగలరాకురసముతో మెత్తగా నూఱి లేపనము చేసిన తెల్లనివెండ్రుకలు నల్లఁబాఱును.

→ పలితమునందు శిలాకుసుమాదిలేపము. ←

శిలాకుసుమకర్పూరశశినిశాశ్యామానతై స్సమైః,
పలితానాం భవే త్కార్ష్ణ్యం బహుశో గుడ
ధూపితైః. 27

రాతిపువ్వు, కచోరములు, పసుపు, నీలిచెట్టు, గ్రంథి తగరము వీనిని నూనె, బెల్లముతో ధూపము వైచి లేపనము చేసిన తెల్లనివెండ్రుకలు నల్లఁబాఱును.

→ పలితమునందు శ్లేష్మాతకాదితైలము. ←

శ్లేష్మాతకాక్షపిచుమందకకామినీనాం
కాశ్మర్యకస్య యది వాపి హరీతకీనాం,



తైలం నిహంతి పలితా న్యుపయుక్తనస్యం
గోక్షీరభోజ్యనిరతస్య సదైవ పుంసః. 28

శ్లేష్మాతకము, తానికాయ, వేపచెక్క, మ్రానుపసుపు వీని తోడ నిర్మింపఁబడినట్టి గాని, పెగ్గుమ్ముడుచే నిర్మితంబైనట్టి గాని, కరకకాయలతో సిద్ధము చేయఁబడినట్టిగాని తైలమును నస్యము చేయించి, ఆవుపాలు అన్నము భుజించుచుండినచో తెల్లనివెండ్రుకలు నల్లఁబాఱును.

→ వెండ్రుకలు నల్లఁబాఱుటకు నస్యము. ←

యః కాకినీబీజసమానభాగై
స్తిలైః ప్రలిప్తేన కరోతి నస్యమ్,
తైలేన త స్యాలికులప్రకాశాః
కేశా భవంతి స్థిరతా చ దేహే. 29

గురివెందవిత్తులు, నువ్వులు వీనిని సమముగా తైలములో సాధించి నస్యము చేయించిన వెండ్రుకలు తుమ్మెదలువోలె నల్లగ పెరుగును.

→ శిరోరోగంబునందు నస్యార్థమైన తైలము. ←

అంతస్సారం శేలుబీజోత్థ మాదా
సాధు శ్లక్ష్ణం పేషయే త్కాంజికేన,
పశ్చా ల్లోహే భాజనే సూర్యత ప్తం
కుర్యా త్తస్మా జ్జాయతే తైల మగ్ర్యమ్. 30

ఆదాతవ్యం భోజనే ప్రచ్యుతం త
త్తేనాభ్యంగం నస్యకార్యం చ కుర్యాత్,
యే స్యుః కేచి ద్వక్త్రజా మూర్ధజా వా
రోగా స్సర్వే తే ప్రణశ్యంతి తేన. 31
జాయంతే చ స్నిగ్ధముగ్ధాళినీలా
వృద్ధ స్యాప్యాకుంచితాగ్రా ఘనాశ్చ,
కేశా స్సర్వే దంతపంక్తి స్సమగ్రా
వర్ష్మా దూర్ధ్వం నూతనోత్పద్యతే చ. 32

విరిగివిత్తులలోనిమజ్జను గైకొని యామజ్జను కాంజికముతో మెత్తగా నూరి లోహపాత్రములో నిడి యాపాత్రమును తీక్ష్ణముగా నుండుఎండలో ఏటవాలుగా నుంచిన నందుండి తైలము స్రవించును. ఆతైలమును అభ్యంగనమందును, నస్యకర్మయందును ప్రయోగించిన ముఖరోగములు, శిరోరోగములు నశించి, వెండ్రుకలు స్నిగ్ధంబులై మృదుళంబులై ముసలివానికిఁ గూడ వృద్ధి నొందును. దంతములు క్రొత్తగా జన్మించును.

### పలితమునందు నస్యమునకై ఘృతము.

సిద్ధం ఘృతం మార్కవబర్హిచూడా
రసేన గవ్యం కృతనావనస్య,
కరోతి పుంసః పలితప్రణాశ
మాసప్తరాత్రా న్నియతాశనస్య. 33

గుంటగలగరాకురసము, మయూరశిఖిరసము వీనిని ఆవునేతిలోఁ బోసి వీనినే కల్కము గావించి ఘృతపాకానుసారము



సిద్ధము చేసి యాఘృతమును నస్యము చేయించి పథ్యాహారముగ భుజింపఁ జేసిన ఏఁడుదినములలో తెల్లనివెండ్రుకలు నల్లఁబాఱును.

### శిరోరోగంబునందు కుష్ఠాదిలేపము.

కుష్ఠం సమీరణరిపో ర్జటయా సమేతం
అత్యమ్లకాఞ్జికయుతం పరిపేష్య తేన,
లింపే చ్ఛిరో ర్తిశమనాయ శిరోఽథవాఽఽర
నాలప్రపిష్టతరుణై రుబుకస్యమూలైః. 34

చెంగల్వకోష్టు, ఆముదపువేళ్లు వీనిని పులికడుగుతో నూరి కాని, ఆముదపు లేఁతవేళ్లను గంజితో నూరి కాని శిరస్సునకు లేపనముచేసిన శిరోబాధ తొలంగును.

శిరోరోగాధికారము సమాప్తము.

---

## 2.

## కర్ణరోగాధికారము.

### కర్ణశూలమందు దేవదారుతైలము.

తైలాక్తవస్త్రశకలావృతదేవదారు
కాష్ఠా ద్వినిస్సరతి య జ్జ్వలనప్రతప్తాత్,
త త్తైల మాశు హరతే శ్రుతిరంధ్రపీడాం
శ్రీవృక్షకాష్ఠశకలే ఽప్యయ మేవ కల్పః. 35

నూనెతోఁ దడపినవస్త్రమును దేవదారుచెక్కకు చుట్టి వెలిగించిన నందుండి తైలము స్రవించును. ఆతైలమును చెవుల యందు 5, లేక 6 బిందువులు వైచిన పోటు శమించును. ఇట్లే మారేడుచెక్కతోఁ గూడ నిర్మించి ప్రయోగింపవచ్చును.

### కర్ణరోగంబునందు సైంధవాదితైలము.

సింధూత్థహింగుసురదారువచా స్సకుష్ఠ
విశ్వౌషధా స్సమధృతా వినిధాయ పక్వమ్,
తైలం సగోమయరసం శ్రుతిపూరణేన
హంతి ప్రసహ్య సకలా నపి కర్ణరోగాన్. 36

సైంధవలవణము, ఇంగువ, దేవదారుచెక్క, వస, చెంగల్వ కోష్టు, సొంటి వీనిని సమముగా కల్కము గావించి గోమయపు నీరు వైచి తైలమును గాచి వడఁబోసి యాతైలము చెవుల యందుపోసిన కర్ణరోగము లన్నియు తొలంగును.

### కర్ణరోగమునందు అర్క.పత్రరసము.

అర్కస్య పత్రం పరిణామపీతం ఘృతేన లిప్తం
శిఖినా చ తప్తమ్, ఆలోడ్య తోయం శ్రవణే నిషి
క్తం కర్ణామయో నశ్యతి పూరణేన. 37

కాలస్వభావంబుచే పండినపచ్చనిజిల్లేడుఆకులను గ్రహించి వానికి నేయి చరిమి నిప్పుపైన కాచిన నాయాకులు మెత్త పడును. పిమ్మట వానిని రెండుచేతులమధ్య నుంచి నలిపిన రసము వెలువడును. ఆరసమును 5, లేక 6 బిందువులు చెవులలో పిండిన పోట్లు, చీముకాఱుట మున్నగు కర్ణదోషంబులు శమించును.



### కర్ణరోగంబునందు వెల్లుల్లిరసము - జెముడురసము.

ఆవేష్ట్య సూర్యతరుపత్రచయేన వహ్నౌ
వాతాపితా త్స్రవతి య త్సలిలం రసోనాత్,
యద్వా స్నుహీశకలతో గలితం త దాశు
కర్ణవ్యథాం హరతి పూరణతః ప్రభాతే. 38

వెల్లుల్లిపాయలకు జిల్లేడుఆకును చుట్టి నిప్పుపై బాగుగాఁ గాచిన యాపాయలనుండి రసము పిడిచిన స్రవించును. ఆ రసమును గాని, వెచ్చచేసిన జెముడుకాఁడనుండి స్రవించిన రసమును గాని శ్రోత్రములందు బిందువులుగా ప్రాతఃకాలంబున వైచిన కర్ణశూలము హరించును.

### కర్ణపాకమునందు కర్ణపూరణము.

బస్తమూత్రయుతసైంధవచూర్ణం కర్ణపూరణవి
ధౌ వినియుక్తమ్, నాడికాద్వయ మవస్థిత మా
ర్తిం శ్రోత్రయో ర్హరతి పాకసముత్థమ్. 39

సైంధవలవణమును చూర్ణము గావించి దానిని మేఁక మూత్రములోఁ గలపి చెవులయందుఁ బోసి రెండుగడియ లుంచినఁ గర్ణపాకమువలనఁ గలుగుబాధ తొలంగును.

### పూతికర్ణమందు కర్ణపూరణము.

జాతీదళప్రసవపీడనజేన పూర్ణః కర్ణో రసేన సుర
భీసలిలేన వాపి, పూత్యామయం హరతి తత్క్షణ
సంప్రమృష్టతీవ్రవ్యథః పరిచయప్రతిపన్నసౌఖ్యః.

జాజియాకులు పువ్వులు వీనిని పిండినపుడు వెలువడినస్వరసముతోఁ గాని, గోమూత్రముతోఁ గాని శ్రోత్రమును పూరణ చేసిన చీముగాఱుట, అందుంటి గలుగుబాధ, శీఘ్రకాలములో తొలఁగి సుఖము చేకూరును.

### కర్ణపాలి (చెవితమ్మ) పెరుగుటకు అభ్యంగము.

ముశలీకందజ్ఞోదో మహిషనవనీత మిశ్రితోఽభ్యంగాత్, వర్ధయతి కర్ణపాలీం సప్తాహం ధాన్యరాశిస్థః. 41

నేలతాడిగడ్డను మెత్తగా దంచి బఱ్ఱెనేయిలోఁగలిపి ఏడుదినములు ధాన్యరాశియందుంచి పిమ్మట అద్దానితో అభ్యంగముచేసి చెవులయందు బాగుగా మర్దన చేసిన చెవితమ్మ విశాలమగును.

### చెవితమ్మ పెరుగుటకు గుంజాఫలతైలము.

గుంజాఫలై ర్విదళితైః క్వథితా న్మహిష్యాః
క్షీరాత్ క్రమేణ జనితం ఘృత మాదృతానామ్,
అభ్యంజనా దనుదినం కురుతే మృదుత్వం
విస్తీర్ణతాం చ పరమా మిహ కర్ణపాల్యాః. 42

గురివెందవిత్తులలోని మజ్జను బఱ్ఱెపాలలో వైచి యాపాలను గాచి యందుండి వెన్న తీసి యావెన్నను గాఁచి యాఘృతముతో ప్రతిదినము నభ్యంగము చేసిన చెవితమ్మ విశాల మగుటయే కాక మృదుత్వమును జెందును.





### చెవితమ్మ పెరుగుటకు తైలము.

కటుకతుంబకబీజసముద్భవం ఖరజలేఽష్టగుణేస విషం శృతమ్, భవతి తైల మలంకరణోచితం శ్రవణపాలివివృద్ధి విధాయకమ్. 43

చేదుబీరవిత్తులను,వత్సనాభిని కల్కము గావించి కల్కము కంటె నాల్గింతలు నూనెఁ బోసి నూనెకు ఎనిమిదిరెట్లు గాడిద మూత్రముఁ బోసి తైలపాకానుసారము సిద్ధము గావించి యాతైలమును ప్రయోగించిన తమ్మ విశాలముగా పెరుగును.

### కర్ణపాల్యాది వర్ధనార్థము అభ్యంగము.

బృహతీఫలసితసర్షపరోహితతిమి పిత్తరోహిణీమాంసైః, యుక్తం శ్రుతికుచవృద్ధ్యై మాహిష నవనీత ముద్దిష్టమ్. 44

వాకుడుపండ్లు, తెల్లయావాలు, రోహితమత్స్యముయొక్క పిత్తము, మాంసము వీనిని కల్కము గావించి బఱ్ఱెనేయిలో వైచి ఘృతపాకముగఁ గాఁచి యభ్యంగనము చేసిన చెవితమ్మ, స్తనములు వృద్ధిఁ జెందును.

### శ్రోణ్యాదివర్ధనార్థము అభ్యంగము.

క్షౌద్రకుష్ఠద్రాతగరమరిచైః పిప్పలీసైంధవాభ్యాం
ప్రత్యక్పుష్పీయవతిలగదైః శ్వేతసిద్ధార్థమాషైః,
శ్లక్ష్ణీభూతై ర్భవతి మలనం వాజిగంధాసనాథైః
శ్రోణిశ్రోత్రస్తనభుజశిరశ్శేఫసాం వృద్ధికారి. 45

తేనె, వాకుడుపండ్లు, గ్రంథితగరము, మిరియము, పిప్పళ్లు, సైంధవలవణము, ఉత్తరేణివిత్తులు, యవలు, నువ్వులు, చెంగల్వకోష్టు, తెల్లఆవాలు, మినుములు, పెన్నేరుగడ్డ వీనిని సమముగానూరి శరీరమునకు నలుగు పెట్టుకొని అభ్యంగము చేసినచో పిఱుఁదులు, శ్రోత్రములు, స్తనములు, భుజములు, లింగము వృద్ధిఁజెందును.

→ లింగవర్ధనార్థము దాడిమాదితైలము. ←

సంసాధితం దాడిమవల్కలై ర్యత్ క్షుద్రాఫలా
రుష్కరచూర్ణయుక్తైః, అభ్యంజనా త్సర్షపసం
భవం య త్తైలం నృణాం లింగవివర్ధనం స్యాత్.

దానిమ్మపట్ట, వాకుడుపండ్లు, నల్లజీడివిత్తులు, వీనిని కల్కము గావించి ఆవనూనెలో వైచి పాకము చేసి యాతైలమును లేపనము చేసిన లింగము వృద్ధి నొందును.

→ లింగవర్ధనార్థము ఉద్వర్తనము. ←

భల్లాతకం వాలక మంబుజిన్యాః పత్రాణి కృష్ణం
లవణం చ తుల్యమ్, దగ్ధ్వా పుటాంత స్స్వరసం
నిదధ్యా త్పక్వస్య తస్మిన్ బృహతీఫలస్య. 47
లింగం పురీషై ర్మహిషస్య పశ్చా దుద్వర్తితం
తేన విలిప్తమాత్రమ్, పుంసో భవ త్యున్మదవా
జిమేఢ్రసంకాశ మాతాళ మభిప్రమాణమ్. 48

నల్లజీడివిత్తులు, కురువేరు, తామరయాకులు, కృష్ణలవణము వీనిని సమముగా పుటము వైచి భస్మము గావించి యందు



వాకుడుపండ్లస్వరసమును గలిపి లింగమునకు నలుగుపెట్టి పిమ్మట బఱ్ఱెపేఁడతో చఱిమిన లింగము వృద్ధి నొందును.

→ లింగవర్ధనార్థము సేవాలాదిలేపము. ←

సేవాలగోఽపి సితచూర్ణయుతేన లిప్త
మాజ్యేన యత్ప్రతిముహుర్మృదితంమహిష్యాః,
తల్లింగ మున్మదసునిష్ఠురదాక్షిణాత్య
కాంతారతోత్సవసహస్రసహత్వ మేతి. 49

ఆకాశమాంసి (జటామాంసిభేదము) గోమాంసము వీనిని బఱ్ఱెనేయిలో గలిపి పలుమాఱులింగమున లేపనము చేసిన లింగము వృద్ధి నొందును.

→ లింగవర్ధనార్థము రెండవసేవాలాదిలేపము. ←

సేవాలసైంధవసరోరుహిణీదళాని
భల్లాతకాని చ ఫలాని చ కంటకార్యాః,
హయ్యంగవీన మపి మాహిష మశ్వగంధా
కందే సుధీః ప్రణిదధీత దినాని సప్త. 50
తై రుద్ధృతై స్తదను యన్మహిషీపురీషే
ణోద్వర్త్య లింగ ముపలేపిత మాద్య తేన,
తస్యాగ్రతః ఖరతురంగమతంగజానాం
లింగాని. లాఘవపదం పరమం ప్రయాంతి. 51

ఆకాశమాంసి (జటామాంసిభేదము) సైంధవలవణముః, తామరపత్రములు, నల్లజీడివిత్తులు, వాకుడుపండ్లు వీనిని మెత్తగనూరి బఱ్ఱెనేయితోఁగలిపి యీమొత్తమును పెన్నేరుగడ్డకు రంధ్రము

గావించి యందుంచి ఏడుదినములపిమ్మట దీనిచే లింగమునకు మర్దన గావించి పిమ్మట బఱ్ఱెపురీషముచే చరిమిన లింగము వృద్ధి నొందును.

→ లింగవర్ధనార్థము ఉద్వర్తనము. ←

ఉన్మత్తకస్వరసపేషితవాజిగంధా
కందోపగూఢమహిషీనవనీత మాద్యా,
ధార్యం ఫలే వృషభవాహనవల్లభస్య
నిష్పేష్య బీజరహితే కతిచిద్దినాని. 52

ఉద్వర్తితం తదను యన్మహిషీపురీషై
ర్ధత్తూరకాంబునవనీతవిలేపితం చ,
తత్సాధనం నిధువనప్రదనోద్ధరాంధ
నారీవరాంగదళనక్షమతాం దధాతి. 53

పెన్నేరుగడ్డను ఉమ్మెత్తకాయరసముతో మర్దన చేసి యందు నేయి వైచి పిమ్మట నీముద్దను గింజలు తీసివైచిన యుమ్మెత్తకాయలో కొన్నిదినంబు లుంచి పిమ్మట నీయౌషధమును లింగమునకు చరిమి పిమ్మట గోపురీషముతో శుద్ధిచేసిన లింగము వృద్ధి నొందును.

కర్ణరోగాధికారము సమాప్తము.

# 3.

# నేత్రరోగాధికారము.

→ నేత్రప్రకోపంబున అక్షిపూరణము. ←

శ్వేతకరవీరకిసలయవిచ్ఛేదరసేన పూరితాక్షస్య,
తత్కాలసముత్పన్నో నయనప్రకోపశ్శమం యాతి.

తెల్లకరవీరపుచిగుళ్లు త్రుంచిన నందుండి రసము బైలువెడలును. ఆరసమును నేత్రములయందు వైచిన నూతనముగా పుట్టిన అభిష్యందరోగము శమించును.

→ నేత్రప్రకోపంబున అపామార్గాద్యంజనము. ←

ప్రత్యక్పుష్పీమూలం తామ్రమయే భాజనే ససింధూత్థమ్, మధుసహితం నిర్ఘృష్టం నయనప్రకోపం హరత్యాశు. 55

ఉత్తరేణువేరు, సైంధవలవణము వీనిని తేనెతోడ రాగిపాత్రమున నూరి నేత్రములయం దంజనము వైచిన అభిష్యందము త్వరలో హరించును.

→ నేత్రరోగంబునందు కర్ణమున సహదేవీమూలబంధనము. ←

కర్ణే నిబద్ధం నయనామయఘ్నం
దండోత్పలాయాః ప్రవదంతి మూలం.

సహదేవిచెట్టువేరును చెవులయందు కట్టిన నేత్రరోగంబు శమించును.

⊸ నేత్రరోగంబున శిగ్రుపత్రరసాశ్చ్యోతనము. ⊷

క్షౌద్రాన్విత శ్శిగ్రుదలోద్భవో వా
రసోఽక్ష్ణి దత్తోఽక్షిరుజం క్షిణోతి. 56

మునగయాకురసములో తేనెఁ గలపి నేత్రములయందు పోసిన నేత్రబాధ తొలంగును.

⊸ నేత్రరోగంబున శీతజలాసించనము. ⊷

సీతాంబుపూరితముఖః ప్రతివాసరం యః
కాలత్రయేఽపి నయనద్వితయం జలేన,
ఆసించతి ధ్రువ మసౌ న కదాచి దక్షి
రోగవ్యథావిధురతాం భజతే మనుష్యః. 57

ప్రతిదినంబునను త్రికాలములయందు నోటినిండ చల్ల నీరు పోసికొని పిమ్మట రెండునేత్రములను చల్లనినీటితో తడిపిన నట్టివాని కెన్నఁడును నేత్రరోగభయము గలుగ కుండును.

⊸ నీలి యను నేత్రదోషంబున కారవేల్లీమూలాశ్చ్యోతనము. ⊷

మూలేన కారవేల్లా స్తురంగమూత్రాన్వితేన
పిష్టేన, పరిపూరితనయనానాం నీలీదోష శ్శమం
యాతి. 58

కాకరవేరును గుఱ్ఱపుమూత్రముతో నూఱి కండ్లయందు ప్రయోగించిన 'నీలి' యను నేత్రదోషము శమించును.

⊸ పక్ష్మశాతంబున దేవదార్వాశ్చ్యోతనము. ⊷

త్రిదశదారురజః పరిభావితం మసృణ మాజజలేన



పునఃపునః, హరతి పూరణత స్సకలా నృణాం
నయనపక్ష్మవినాశకృతో రుజః. 59

దేవదారుచూర్ణమును సంప్రదాయానుసారముగా మేఁక మూత్రంబున భావన చేసి నేత్రములయందు ఆశ్చ్యోతనము (పూరించుట) చేసిన ఱెప్పలయందలివెండ్రుకలు ఊడిపోవుట మానును.

⊸ నేత్రరోగంబున రక్తచందనాదివర్తి. ⊷

అరుణచందనమాగధికానిశాః కరకబీజయుతా
గగనాంభసా, సనుభిపేష్య కృతా నయనామ
యాన్ హరతి వర్తి రుదీర్ణతరా నపి. 60

రక్తచందనము, పిప్పళ్లు, పసుపు, కరకవిత్తులు వీనిని సమము వర్షపునీటితో లేక తుంగముస్తలకషాయంబుతోఁ గాని నూఱి వర్తి గావించి దానిని దోషానుసారముగా నేయితోఁ గాని, తేనెతోఁ గాని చాది అంజనము వైచిన దారుణంబులగు నేత్రరోగంబులు సయితము నివర్తించును.

⊸ నేత్రరోగంబున హరిద్రాద్యంజనము. ⊷

నిశాహ్వయా ఉభయా మాంసీ కుష్ఠకృష్ణాఽవ
చూర్ణితా,సర్వనేత్రామయాన్ హన్యా దేతత్సౌ
గత మంజనమ్. 61

పసుపు, కరకవిత్తులు, జటామాంసి, చెంగల్వకోష్టు, పిప్పళ్లు వీనిని నీటితో నూఱి కండ్లయందు కలికము వైచిన నేత్రరోగంబు లన్నియు శమించును.

### నేత్రశూలంబున నాగరాదిపూరణము.

నాగరం నింబపత్రం చ పిష్టం తోయేన పూర
ణాత్, చక్రాంగామూలచూర్ణా ద్వా చక్షుః
శూలం ప్రశామ్యతి. 62

సొంటి, వేపయాకు వీనిని సమముగా నూఱి నీటితోఁ గలిపి గాని, తుంగముస్తలను చూర్ణము గావించి దానిని నీటితోఁ గలిపి గాని నేత్రములయందు పూరించిన కండ్లపోటు నివర్తించును.

### నేత్రరోగంబున ధాత్రీఫలరసాశ్చ్యోతనము.

వృక్షస్థితా ద్విగళితో నఖభేదనేన
ధాత్రీఫలా ద్విదలితాత్ పరిపూర్ణరూపాత్,
రోగాన్ రసో హరతి లోచనయోః ప్రభూతాన్
దోషైః కృతాన్ పవనపిత్తకఫైః ప్రదుష్టైః. 63

ఏదోషప్రకోపంబువలనఁ బుట్టినదైనను నేత్రరోగంబుచే బాధనొందుచున్నరోగి ప్రాతఃకాలంబు ఉసిరికచెట్టువద్దకుఁ బోయియందలిబాగుగాపక్వమైనఫలమును వృక్షంబున నుండఁగనే గోళ్లతో బ్రద్దలు గావించిన నందుండి రసము స్రవించును. ఆరసము స్రవించునపుడు ముఖమును పైకి ఎత్తి కండ్లను ఆధారకు ఎదురుగ నుంచవలెను. ఇందువలన నారసము కండ్లయందు బిందురూపముగా పడును. ఆప్రయోగంబుచే నెట్టి నేత్రరోగంబైనను నివర్తించును.



### వాతంబువలన జనించిన నేత్రశూలయందు ఆసేచనము.

శ్వేతోరుబూకద్రుమపత్రమూలైః రాజం పయ
స్సాధిత మంబుయుక్తమ్, ఆసేచనా దీక్షణయో
స్సమీరసంభూతశూలోపశమం కరోతి. 64

తెల్లఆముదపుచెట్టువేళ్లు, ఆకులు ఇవి ఒకభాగము బాగుగా నలియఁ గొట్టి ఎనిమిదిభాగముల మేకపాలులో వైచి యందు ముప్పదిరెండు భాగములు నీరుపోసి నీరు అంతయు ఇగిరిపోయి పాలుమాత్రము మిగులునటుల కాఁచి వడఁబోసి యాపాలను నేత్రములయందుఁ బోసిన వాతముచే జనించిన కండ్లపోటు నివర్తించును.

### నీలి మున్నగు నేత్రరోగంబులందు చందనాద్యంజనము.

క్రమసంవృద్ధమలయజసైంధవ పథ్యాఫలాశరస
విహితమ్, అంజన మపహర్తు మలం నీలీపట
లార్మపుష్పాణి. 65

చందనము ఒక భాగము, సైంధవలవణము రెండు భాగములు, కరకవిత్తులు మూఁడు భాగములు ఇట్లు వీనిని మోదుగపట్టరసముతో మర్దనచేసి కండ్లయందు అంజనమువైచిన నీలి పొరలు, అర్మము, పువ్వు మున్నగు నేత్రరోగంబులు శమించును.

### శుక్రరోగంబున గిరికర్ణ్యాద్యక్షిపూరణము.

శ్వేతాద్రికర్ణ్యా స్సపునర్నవాయా మూలైః
ప్రపిష్టై ర్యవచూర్ణయుక్తైః, విలోచనం పూరిత
మంబుయుక్తైఃవిముచ్యతే పుష్పకృతోపసర్గాత్.

తెల్లదింటెనవేరు, తెల్లగలిజేరువేరు. వీనినిసమముగా మెత్తగానూఱి పిమ్మట యవమార్జముగలిపి నూఱి నీటిలోఁగలపి నేత్రములయందు పోసిన నేత్రములయందుపుట్టు కంటిపువ్వు రోగము నశించును.

→ శుక్రరోగంబున కరంజబీజవర్తి. ←

కింశుకస్య రసభావితం ముహు ర్నక్తమాలతరు
బీజజంరజః,వర్తియోగవిధినా వినాశయ త్యాశు
నేత్రగతపుష్పపాండుతామ్. 67

క్రానుగువిత్తులచూర్ణమును పలుమాఱులు మోదుగపువ్వుల రసములో భావన చేసి వత్తి గావించి యావత్తిని చాది నేత్రములయం దంజనము వైచిన, కంటిపువ్వు నివర్తించును.

→ నేత్రపుష్పంబున విభీతఫలమజ్జాంజనము. ←

కలితరుఫలమజ్జా గ్రావణి శ్లక్ష్ణపిష్టా
హరతి నయనపుష్పం ప్రాత రే వాంజనేన.

తానికాయలోని గుజ్జును నీటితో రాతియందు మెత్తఁగ నూఱి ప్రాతఃకాలంబున నేత్రములయం దంజనము వైచిన కంటిపువ్వు తొలంగును.

→ రేచీఁకటియందు అంజనము. ←

శ్రవణమలసమేతం మధ్వథ క్షుద్రమత్స్యే,
హుతవహపుటదగ్ధో నైశ మాంధ్యం క్షిణోత్తి.



చెవిలోని గుబిలిని (మలము) నేతితోఁ గలపినగాని, క్షుద్రమత్స్యము (చేపభేదము) మ నిప్పునం దుడికించి దానిని గాని నేత్రములయం దంజనము వైచిన రేచీఁకటి తొలంగును.

→ ఆంధ్యరోగంబున గుంజామూలాద్యంజనము. ←

గుంజామూలం బస్తమూత్రేణ ఘృష్టం
నిర్ఘృష్టా వా వారిణా భద్రముస్తా,
ఆంధ్యం సద్య స్తైమిరం హంతి పుంసాం
అత్యుద్గాఢం నేత్రయో రంజనేన. 69

గురివెందవేరును మేకమూత్రముతో నూఱి కాని, ముస్తలను నీటితో నూఱికాని నేత్రమున అంజనము వైచిన, కండ్లు కాన్పించకపోవుట (ఆంధ్యము) తిమిరరోగము శమించును.

→ పటలాదులయందు ద్రోణపుష్పీనస్యము. ←

హరతి పటల మక్ష్ణోః తండులాంబుప్రపిష్టా
సిచయగళితసారా నావనా ద్రోణపుష్పీ,
శమయతి చ రసో ఽస్యా నేత్రయో రంజనేన
ప్రసభ మతిచిరోత్థం కామలారోగ మాశు. 70

బియ్యపునీటితో ద్రోణపుష్పిని మెత్తగా నూఱి వడఁబోసి యానీటిని నస్యము చేయించిన కండ్లయందలిపొరలు నశించును. దీనిరసమును నేత్రములయందు వైచిన కామలారోగము శమించును.

అంజనగుళికా నిహంతి సూర్యాహ్వేన పునః

పునర్ఘృష్టా, రజతేన వాఽథ హేమ్నా కణా
కుకే నాథవా శైలా. 71

మణిశిలను జిల్లేడు ఆకురసముతో గలిపి వెండిపాత్రము
తోఁ గాని బంగారుపాత్రముతోఁగాని నూరి అంజనము వైచిన
కంటియందలిపటలరోగము శమించును.

→ కామలారోగంబున అంకోలమూలాది నస్యము. ←

అంకోలమూల మథవాఽర్కజటా ప్రపిష్టా
స్వచ్ఛేన తండులజలేన సమం ప్రయత్నాత్,
స్యాత్కామలామయహరీ కృతనావనానాం
ఆఘ్రాతమాత్ర మపి జాలనికాఫలం వా. 72

ఊడుగువేరును గాని, జిల్లేడువేరును గాని, సమముగా
నిర్మల మైనబియ్యపునీటిలో నూరి నస్యము చేయించినఁ గాని,
చేదుబీరపండును వాసనఁ జూచినఁ గాని కామలారోగము
శమించును.

→ కామలారోగంబున నస్యము. ←

జీమూతకేన సహితం నిశి స్థితం వారి కామలాం
హంతి, శిశిరజలపిష్ట మథవా నస్యేన కుమారికా
మూలమ్. 73

దావరదంగిచెట్టును రాత్రియందు నీటిలో వైచి ఉదయ
మున నానీటిని నేత్రములయందు పోసినఁ గాని, ఆకాకరవే
రును చల్లని నీటిలో నూరి నస్యము చేయించినఁ గాని కామలా
రోగము శమించును.



→ కామలారోగంబున హింగ్వాద్యంజనము. ←

హింగునా ద్రోణపుష్ప్యా వా రసే నాంజిత
లోచనః, అచిరాత్కామలా వ్యాధిం నరో విజ
యతే ధృవమ్. 74

ఇంగువను నీటిలో చాది గాని, ద్రోణపుష్పిస్వరసమును
గాని నేత్రములయం దంజనము వైచిన త్వరలో కామలా
రోగము శమించును.

నేత్రరోగాధికారము సమాప్తము.

# 4.

# నాసారోగాధికారము.

ముక్కునుండి రక్తము కాఱుచుండినపుడు హారీతక్యాదినస్యము.

హారీతకీదాడిమపుష్పదూర్వాలాక్షారసో నస్య
విధానయోగాత్, నివారయత్యేవ చిరప్రవృత్త
మప్యాశు నాసాంతరశోణితౌఘమ్. 75

కరకకాయలు, దానిమ్మపువ్వు, దూర్వాలు, లక్క వీనిని
సమముగా నీటితో నూరి వడబోసి యారసమును ముక్కుల
యందు నస్యముచేయించిన చిరకాలంబునుండి బాధించెడు రక్త
స్రావము సయితము నశించును.

→ నాసార్శస్సునందు కటుతుంబీమూలనస్యము. ←

సంపేషితః పర్యుషితోదకేన పటాంతనిశ్చ్యోతి
తననిర్మలశ్చ, ఘ్రాణోద్భవార్శాంసి నిహంతి
సద్యో నస్యేన కందః కటుతుంబికాయాః. 76

చేదుసొరతీఁగవేరును రాత్రియందు పట్టియుంచిననీటితో
ఊదయమున నూఱి వడగట్టి నిర్మలంబైనయాయుదకమును
ముక్కులయందు నస్యము చేయించిన ముక్కులయందు పుట్టు
కొలకలు నశించును.

→ నాసారక్తమునందు ఉదుంబర ఫలప్రయోగము. ←

ఉదుంబరాణి పక్వాని గుడేన మధునాఽపి వా,
ఉపయుక్తాని నిఘ్నంతి నాసారక్తం నృణాం
ధ్రువమ్. 77

బాగుగా పండినమేడిపండును బెల్లముతోఁగాని, తేనెతోఁ
గాని భుజించిన ముక్కునుండి గలిగెడిరక్తస్రావము శమిం
చును.

→ పీనసాదులయందు లాంగలీనస్యము. ←

లాంగలీకందసురసా వ్యోషకుష్ఠైః సకట్ఫలైః,
నస్యం తు పీనసం హన్యా త్పూతినాసం చ దా
రుణమ్. 78

చిన్నచర్లగడ్డ, తులసియాకు, త్రికటుకములు, చెంగల్వ
కోష్టు, గుమ్ముడు, రేగు వీనిని సమముగా నీటితో నూఱి వడబోసి



యారసమును నస్యము చేయించిన పీనసము, ముక్కునుండి దుష్ట
మగుద్రవము గాఱుట శమించును.

నాసారోగాధికారము సమాప్తము.

## 5.

## ముఖరోగాధికారము.

→ ఓష్ఠస్ఫుటనంబున జీవంత్యాదిక్షీరము. ←

జీరంతికామదనతుత్థకచిత్రవల్లీ
వద్యావయుతం కలమశాలిసమన్వితం చ,
దుగ్ధం శృతం శమయతి స్ఫుటనోపసర్గ
మాలేపనా దధరసంశ్రయ మాశు పుంసామ్.

పాలకూర, మ్రంగకాయ, మయూరతుత్థము, చిత్రమూ
లము, మ్రానుపసుపు, యవధాన్యము వీనిని సమముగా నలియఁ
గొట్టి ఎనిమిరెట్లయావుపాలలోఁ బోసి పాలకంటె ముప్పది
రెండు రెట్లు నీరుపోసి నీరు ఇగిరి పాలు మిగులువఱకును గాఁచి
వడఁ బోసి యాపాలను పెదవులయందు లేపనము చేసిన పెద
వులు పగులుట, పుండ్లు మున్నగునవి శమించును.

→ ఓష్ఠస్ఫుటనంబున లేపము. ←

సఘృతఫాణితతైలవిమిశ్రితం కనకగైరికసర్జరసా
న్వితమ్, సలవణం మదనం వినివారయ త్యధర
జాన్ స్ఫుటనోచ్చటికావ్రణాన్. 80

ఉన్మత్తకాయ, కావిరాయి, సర్జరసము, సైంధవలవణము, మ్రంగకాయ వీనిని సమముగా నేయి, ఘాణితము, నూనె వీనితో నూఱి పెదవులకు లేపనముఁచేసిన పుండ్లుపడుట, పగులుట నివర్తించును. పెదవులయం దుపయోగింపఁబడు ఈ రెండుయోగములందు మయూరతుత్థము ఒకదానిలోను, ఉన్మత్త, రెండవదానిలోను ప్రయోగింపబడుటచేత ఈ ఔషధము నోటిలోనికి పోకుండ జాగ్రతగా లేపనము చేయవలయును.

### ముఖమునుండి స్రవించురక్తమున కాకోదుంబరికామూలప్రయోగము.

కాకోదుంబరికామూలం పిష్టం తండులవారిణా,
పానా న్నివారయ త్యాశు ప్రవృత్తం వదనా
దసృక్. 81

బ్రహ్మమేడివేరును బియ్యపునీటితో నూఱి త్రాగిన ముఖమునుండి గలుగు రక్తస్రావము శీఘ్రముగా తొలంగును.

### ముఖరోగంబున జాతీపత్రధారణము.

సంచర్వితై ర్వక్త్రధృతైః ప్రశాంతిం వక్త్రామ
యో గచ్ఛతి జాతిపత్త్రైః,

జాపత్త్రిని నోటిలో వైచికొని నమలుచుండిన ముఖరోగములు అనఁగా దౌర్గంధ్యము, పాచిచేరుట, పగులుట మున్నగునవి నివర్తించును.





### దంతచలనంబున వకుళబీజచర్వణము.

దంతా స్తు బీజై ర్వకుళద్రుమస్య స్థానచ్యుతా
అ ప్యచలా భవంతి. 82

పొగడవిత్తులను నోటిలో వైచికొని నమలుచుండిన కదలుచున్న దంతము గట్టిపడును.

### ముఖదౌర్గంధ్యమున ముస్తాదివటి.

ముస్తైలవాలుమధుకై ర్గదధాన్యకాభ్యాం
త్రుట్యా వటీ వినిహితా వదనాంతరాళే,
స్వాభావికోఽపి ముఖ ముజ్ఝతి పూతిగంధో
వార్తా తు మద్యలశునాదిభవస్య కైవ. 83

ముస్తలు, ఏలవాలుకము (సుగంధద్రవ్యము.) అతి మధురము, చెంగల్వకోష్టు, ధనియము, పిన్నఏలకులు వీనిని సమముగా నూఱి మాత్రగావించి యామాత్రను నోటిలో నుంచికొనిన స్వభావముగా నోటియందు పుట్టిన దుర్గంధము, కల్లు, ఉల్లి వీని ఉపయోగముచే జనించిన దుర్గంధము తొలంగును.

### ముఖదౌర్గంధ్యమున హారితకీప్రయోగము.

గోమూత్రమధ్యే క్వథితా ప్రగాఢం మాంస్య
న్వితా వాలకకుష్ఠయుక్తా, హరే చ్చ పథ్యా
విహితా ముఖాంతే దౌర్గంధ్య మన్యా నపి వక్త్ర
రోగాన్. 84

కరకకాయలను మొదటగోమూత్రములోవైచి బాగుగ కాచి పిమ్మట దానిని తీసికొని వానితో జటామాంసి, కురువేరు,

చెంగల్వకోష్టు, వీనిని కలిపికొని భక్షించిన ముఖదౌర్గంధ్యముఖ రోగములు నివర్తించును.

→ ముఖదౌర్గంధ్యమున కుష్ఠాదివటికలు. ←

గదకువలయజాతీకోశజాతీఫలత్వ
ద్విరచితగుళికాభి ర్వక్త్రమధ్యే ధృతాభిః,
వ్రజతి ఝుడితి నాశం పూతిరాస్యస్య గంధః
సవిధగతనితాంతోద్వేజితాశేషలోకః. 85

చెంగల్వకోష్టు, నల్లకలువ, జాపత్రి, జాజికాయ, లవంగపట్ట వీనిని సమముగా నూరి మాత్రలు గావించి యొక్క మాత్రను నోటియందుంచికొని ద్రవము మ్రింగుచుండిన సమీపంబునఁ గూర్చుండిన వారు సహింపలేనియంతటి ముఖదౌర్గంధ్యము గూడ నశించును.

→ ముఖదౌర్గంధ్యంబున దంతధావనము. ←

దౌర్గంధ్యముఖరోగఘ్నం కటుతిక్తకషాయకమ్,
అభ్యస్యమానం తైలాక్త మన్వహం దంత
ధావనమ్. 86

కారముగాను, చేదుగాను, ఒగరుగాను, ఉండిన ద్రవ్యములను నూనెలోఁ దడపి వానిచే ప్రతిదినంబున దంతధావనము చేయుచుండిన ముఖదౌర్గంధ్యము తొలంగును.

→ తాంబూలంబుచేఁగలుగుముఖదాహంబున గండూషము. ←

తాంబూలమధ్యస్థితచూర్ణకేన దగ్ధం ముఖం
యస్య భవే త్కథంచిత్, తైలేన గండూష
మసౌ విదధ్యా దమ్లారనాళేన పునః పున ర్వా



తాంబూలములో సున్నమును అధికముగా నుపయోగించి ననుటచేత ముఖమునందు పుండుపడి మంటలు జనించును. అట్టి సమయంబున నూనెను గాని పులిగంజిని గాని పలుమాఱులు పుక్కిలించిన (గండూషము) నామంట తొలంగును.

→ స్వరవృద్ధికొఱకు జాతీపత్త్రాదిలేహము. ←

శ్లో. జాతీదళైలామధుమాతులుంగపత్రైస్సలాజైః
ఖలు పిప్పలీభిః, కృతో ఉవలేహః కురుతే నరా
ణాం కంఠధ్వనిం కిన్నరనాదతుల్యమ్. 88

జాపత్రి, ఏలకులు, మాదీఫలపుఆకులు, పేలాలు, పిప్పళ్లు వీనితో లేహనిర్మాణవిధిప్రకారము లేహముగావించి భక్షించిన కంఠస్వరంబు కిన్నరకంఠము వోలె మధురంబగును.

→ { కంఠశాలూక, ఉపజిహ్వక అను ముఖ రోగంబులందు నిర్గుండీ ప్రయోగము. } ←

శ్లో. శేఫాలికామూల ముశంతి కంఠశాలూకహంతృ
ప్రతిచర్వితం తత్, రోగం నిహన్యా దుపజిహ్వ
కాఖ్యం నాసాంతరప్రస్రుతరక్తధారామ్. 89

వావిలివేరును నమిలినచో కంఠశాలూకము, ఉపజిహ్వక అనురోగములు నశించును. ముఖమునుండి గలుగు రక్తస్రావము లణంగును.

→ కంఠరోగంబున దేవదారుతైలనస్యము. ←

శ్లో. అగ్నౌ సిద్ధం దేవదారోః ఫలానాం మిశ్రీభూతం
వాజినో వర్చసా యత్, తైలం తత్తాస్యచ్ఛీర్ష

కంఠీమయానాంనాశాయాలం నస్యకర్మప్రయోగాత్. 90

దేవదారుఫలములను, కల్కము గావించి, గుజ్జుపురీష మును వైచి తైలమును పక్వము చేసి యాతైలమును నస్యము చేయించిన శిరోరోగంబులు, కంఠరోగంబులు శమించును.

⊰ కృమిదంతకమందు గుంజాదిమూల ప్రయోగము. ⊱

శ్లో. గుంజావరాహకర్ణ్యో రన్యతరస్యాః సముద్ధృతం
మూలమ్, దంతై శ్చర్విత మాత్రం దశనఘుణో
త్థాం వినాశయతి. 91

శ్లో. మూలాని దుగ్ధికాయాః కమలిన్యా వా వరాహ
కర్ణ్యా వా, స్నుహ్యా వా ఘ్నంతి ఘుణం దం
తై స్సంచర్వ్యమాణాని. 92

గురివెందవేరు, పెన్నేరువేరు, పాలతీఁగెవేరు, తామరదుంప, జెముడువేరు, వీనిలో నెద్దానినైన దంతములయందు నమలిన పురుగులు చచ్చి బాధ తొలంగును. ఇదినమలునపుడు నోట తగుల కుండ దంతములచేతనే నమలవలెను.

⊰ కృమిదంతకమందు లాంగలీలేపము. ⊱

శ్లో. యస్యాంగుష్ఠస్య నఖో భవతి సముత్పిష్టలాం
గలీలిప్తః, తదితరదిగ్భవదశనకృమి రచిరాత్ప
తతి నిర్జీవః. 93

కులీరపాదాన్వితదుగ్ధసిద్ధఘృతావసిక్తా దశనా న



శబ్దమ్, కుర్వంతి సుప్తస్య విలేపితా వా భవంతి
చేత్కర్కటికాంఘ్రిక్లైతే. 94

చెన్నచర్లగడ్డను మెత్తగానూరి ఏపార్శ్వమునందలి దంతము నందు పురుగులుగలవో ఆపార్శ్వము గాక రెండవపార్శ్వము నందు చేయియొక్క బొట్టనవ్రేలుగోరునకు లేపనముచేసిన దంత మునందలి పురుగు చచ్చి క్రిందపడును. చేదుదోసవేరు, పాలు, వీనిని ఘృతములో వైచి కాచి యాఘృతమును, లేక చేదుదోసవేరును మూత్రముతో నూరికాని నిద్రింపఁబోవు సమయమున దంతము లకు లేపనము చేసికొని పరుండిన దంతముల యందు పురుగులు పుట్టుటచే జనించుబాధ తొలంగును.

⊰ వ్యంగమునకు శశరక్తలేపము. ⊱

తత్కాలశస్త్రప్రహతో శశో య స్తస్యాసృ
జా నశ్యతి లిప్యమానమ్, వ్యంగం ముఖే జాతి
ఫలస్య బాహ్యత్వచా ఽథవా సంతత మేవ
లిప్తమ్. 95

శస్త్రప్రహారముచే చంపఁబడినచెవులపిల్లి రక్తమును గాని, జాజికాయపై బెరడును నూరిగాని, లేపనమును చేసిన ముఖము నందు గలిగెడివ్యంగరోగము శమించును.

⊰ వ్యంగమున ఇంగుదీఫలమజ్జాలేపము. ⊱

ఇంగుదీఫలసముద్భవమజ్జా పేషితాఽతిశిశిరేణ
జలేన, ఏకవింశతిదినప్రవిలిప్తా వ్యంగమానన
భవం పరిమార్ష్టి. 96

గారకాయలోని మజ్జను చల్లనినీటితో నూఱి ఇరువది యొక్కదినము లేపనముచేసిన ముఖమందలి వ్యంగము నశించును.

### ⇝ వ్యంగమునందు కృష్ణతిలాదిలేపము. ⇜

కృష్ణై స్తిలై రసితజీరకజీరకాభ్యాం
సిద్ధార్థకై శ్చ విహితై ర్మసృణప్రపిష్టైః,
దుగ్ధాన్వితో వదనచంద్రమసః ప్రలేపో
వ్యంగం విలుంపతి ముహుః పరిశీల్యమానమ్. 97

నల్లజీలకఱ్ఱ, జీలకఱ్ఱ, నల్లనువ్వులు, తెల్ల ఆవాలు, వీనిని బాగుగా పాలతోనూఱి లేపనము చేసిన మంగురోగము శమించును.

### ⇝ వ్యంగమునందు లేపనము. ⇜

హైయంగవీనగుడమాక్షికకోలమధ్య
సారైః ప్రణశ్యతి ముఖస్య కలంకవర్ణమ్,
తద్వారుణీత్వ గథవా చ్ఛగలీ స్తనోత్థ
క్షీరాన్వితా క్షపయతి ప్రసభం ప్రలేపాత్. 98

నేయి, బెల్లము, తేనె, రేగుకాయలోనిమజ్జ, వీనిని నూఱిగాని, ఉలిమిడిపట్టను మేకపాలతో నూఱిగాని లేపనముచేసిన ముఖమునందలి వ్యంగము తొలంగును.

### ⇝ ముఖకాంతివృద్ధికొఱకు క్షౌద్రాదిలేపము. ⇜

క్షౌద్రరోధ్రమధుకై స్సనర్షపై ర్నిస్తుషీకృత



యవై శ్చ పేషితైః, లేపితం భవతి తత్ప్రకాంచనం
ప్రేక్ష్య మానన మతీవ సుందరమ్. 99

లొద్దుగచెక్క, యష్టిమధుకము, తెల్ల ఆవాలు, యవబియ్యము వీనిని తేనెతో నూఱి లేపనముచేసిన ముఖము సుందరంబై బంగారు వర్ణంబును బొందును.

### ⇝ ముఖకాంతి వృద్ధికొఱకు వటపత్త్రాదిలేపము. ⇜

పరిణతవటపత్త్రం స్వర్ణగంధాప్రియంగు
ర్మధుకమధసరోజం రోధ్రకాశ్మీరలాక్షాః,
సలిలయుత మితీదం చిత్రవల్లీప్రపిష్టం
జనయది వదనానాం కాంతిమత్యం ప్రలేపాత్.

పండిన మఱ్ఱియాకు, రేణుకలు, ప్రేంకణము, అతిమధురము, పద్మము, లొద్దుగు, కుంకుమపువ్వు, లక్క, మంజిష్ఠ వీనిని సమముగా నీటితో నూఱి లేపనముచేసిన ముఖమునందు కాంతి యభివృద్ధి నొందును.

### ⇝ ముఖకాంతివృద్ధికొఱకు ప్రియంగ్వాదిలేపము. ⇜

ప్రియంగుకాశ్మీరజకోలమజ్జాహ్రీబేరకై శ్చందన
భాగయుక్తైః, పిష్టైః ప్రలేపో విహితో ముఖ
స్య ద్యుతిం శశాంకా దధికాం విధత్తే. 101

ప్రేంకణము, కుంకుమపువ్వు, రేగుకాయలోనిమజ్జ, కురువేరు, చందనము వీనిని సమముగా నీటితోనూఱి లేపనము చేసిన ముఖము చంద్రకాంతి నొంది ప్రకాశించును.

### ముఖకాంతి వృద్ధికొఱకు పత్త్రాంగాదిలేపము.

యః పత్త్రాంగమృణాళపద్మకగదైః కోలాస్థిమ
జ్జాన్వితైః, స్వర్ణత్వఙ్మలయోత్థకుంకుమనిశా
యుగ్మైః సకాలీయకైః, శ్యామాసావరరోచనా
మధుజపాయుక్తై ర్మసూరై రపి, శ్లక్ష్ణై స్సాంబుభి
రాహితః ప్రకురుతే లేపో ముఖే గౌరతామ్.

రక్తచందనము, తామరతూఁడులు, పద్మకములు, చెంగల్వకోష్టు, రేగుకాయలలోని మజ్జ, నాగకేసరములు, చందనము, కుంకుమపువ్వు, పసుపు, మ్రానుపసుపు, పచ్చచందనము, కస్తూరి, గోరోచనము, తేనె, మంకెనపువ్వు, చిఱుసెనగలు, వీని నన్నిటిని సమముగా నీటితోనూఱి లేపనముచేసిన ముఖము స్వర్ణ వర్ణము నొంది తేజరిల్లును.

### ముఖకాంతి వృద్ధికొఱకు మధూకసారాదిఘృతము.

యత్పక్వం మధుసారపద్మకనిశారోధ్రై స్సకాలీ
యకైః,కంగూసర్షపసంయుతై స్తదమలీ కుర్యా
ద్ఘృతం వాససా, పశ్చా త్సింధుకచూరకుంకుమ
యుతం శీతాంభసి స్థాపితం, పక్వం మృద్వనలే
ముఖస్య శిశిరే కాంతిం విధత్తే పరామ్. 103

అతిమధురము, పద్మకములు, పసుపు, లొద్దుగు, పీతచందనము, ప్రేంకణము, ఆవాలు వీనిని మొదట నేతిలోవైచి కాచి యా నేయిని వడఁబోసిన శుద్ధమగును.తరువాత నానీటిలో



సైంధవలవణము, కచ్చూరములు, కుంకుమపువ్వు వీనిని కల్కముగావించి కల్కముకంటె నాల్గింతలు నేయిఁబోసి నేతికి నాల్గురెట్లు నీరుఁబోసి పక్వముగావించి యాఘృతముచే నభ్యంగనము చేసిన ముఖకాంతి వృద్ధి నొందును.

### ముఖశ్రీవృద్ధ్యర్థము మంజిష్ఠాది తైలము.

మంజిష్ఠామధుకసుచందనై స్సలాక్షైః
కాశ్మీరప్రభవయుతై శ్చ కర్షమాత్రైః,
తైలస్య ప్రమితపలాష్టకం విపక్వం
యత్క్షీరే ద్విగుణమితే భవ త్యజాయాః. 104
అభ్యంగా దనుదివసం విధీయమానం
నారీణాం వితరతి స ప్తభి ర్దినై స్తత్,
వక్త్రాబ్జే ష్వతనుకపోలభి త్తిభాసః
ప్రస్ఫూర్జద్రుచిసుభగత్వ మత్యుదారమ్. 105

మంజిష్ఠ, అతి మధురము, చందనము, లక్క, కుంకుమపువ్వు వీనిని ప్రత్యేకముగా నొక్కొకకర్షమును గ్రహించి ఎనిమిది పలముల నూనెలో కల్కముగావించి నూనెకు రెట్టింపుగా మేకపాలుఁబోసి పక్వముగావించి యాతైలంబుచే నభ్యంగము చేసిన ఏడుదినంబులలో ముఖమునందు విమలంబగు ప్రకాశము జనించును.

### వ్యంగాదులందు తామ్రాదితైలము.

అంభఃక్షాళితటంకణేన మసృణోత్పిష్టేన యల్లే
పితం, తామ్రం త త్పరితాప్య సూక్ష్మకణికాభావ

క్రమా త్స్రాపయేత్, తైలం తత్ర చతుర్గుణం
వినిహితం తైలా త్సురభ్యాః పయో, విన్యస్యా
ష్టగుణం పచే త్సునిపుణో నాత్యంతతీవ్రే ఽనలే.
కర్షం తైలపలే క్షిపే దథమధూచ్ఛిష్టస్య కాశ్మీరజ
స్యాష్టాంశం వినిధాయ తేన శిశిరే వక్త్రం సమా
లేపయేత్, ఏవం వ్యంగకలంకబిందువళిభి ర్నిర్ము
క్తమత్యుజ్వలం,త త్స్యా త్పార్వణచంద్రబింబ
విజయి ప్రస్ఫారచారుద్యుతి. 106

టంకణక్షారమును నీటితోనూరి దానిని సూక్ష్మంబులగు రాగిరేకులందు పూసి నిప్పుపైన కాచి యాతామ్రమును క్రమముగా చూర్ణము గావించి యాతామ్రచూర్ణముకంటె నాల్గింతలు నూనెఁబోసి, నూనె కెనిమిదిరెట్లు ఆవుపాలుఁబోసి కమలాగ్నియందు పక్వము గావించి ఒకపలము తైలములో ఒక కర్షము మైనము, పలములో ఎనిమిదవవంతు కుంకుమపువ్వు గలిపి ముఖమునకు లేపనముఁజేసినవ్యంగము, నలుపు, ముడతలు మున్నగుదోషంబులన్నియు హరించి చంద్రప్రతిమానకాంతిగలిగి శోభిల్లును.

### గండమాలయందు ఇంద్రవారుణ్యాదిప్రయోగము.

మూలం సురవారుణ్యా గోమూత్రయుతం మహీ
ధ్రకర్ణ్యా వా, అపహరతి గండమాలాం పీతం
సుశ్లక్ష్ణపరిపిష్టమ్. 107

చేదుపుచ్చవేరునుగాని, తెల్లదింటెనవేరుగాని గోమూత్రముతో నూరిత్రావిన గండమాలారోగంబు శమించును.



### కంఠమాలయందు లేపము.

అర్కక్షీరజపాపుష్పతైలలాక్షారసై స్సమైః,
కంఠమాలా శమం యాతి ప్రలిప్తా సప్తభి ర్దినైః.

మంకెనపువ్వు, లక్క,వీనిని జిల్లేడుపాలు, తైలము,వీనితో నూరి లేపనముచేసిన ఏడుదినములలో కంఠమాలశమించును.

### అపచియందు శ్వేతాపరాజితామూలప్రయోగము.

పుష్యే గృహీతం గిరికర్ణికాయా మూలం సితా
యా గళకే నిబద్ధమ్, గవ్యేన లీఢం యది వా
ఘృతేన నిహంతి ఘోరా మపచీం త దేవ. 109

తెల్లదింటెనవేరును పుష్యమినక్షత్రదినంబున గ్రహించి కంఠమునకు వ్రేలాడగట్టినగాని, లేకయా వేరును నూరి ఆవునేతితో సేవించినఁగాని ఘోరమగుఅపచిరోగము శమించును.

### గండమాలయందు చుచ్ఛుందరీతైలము.

చుచ్ఛుందరీసాధితతైలలిప్తా స్వల్పై ర్దినై ర్నశ్య
తి గండమాలా, శ్లేష్మాంతకక్వాథరసస్య యద్వా
సతైలనిష్పావకృతాశనస్య. 110

చుంచును జంపి దానిని తైలములోవైచి కాచి యాతైలము మర్దనచేసిన శీఘ్రకాలములో గండమాలశమించును. లేక నూనె, అనుములు, వీనితోడ అన్నమును భుజించుచు ఇరిగిపట్టకషాయమును త్రాగినను గండమాల శమించును.

⟶ కంఠరోగములందు నస్యప్రయోగము. ⟵

నస్యప్రయోగా త్కపికచ్ఛుమూలమిశ్రో రసో ఝింఝిణికాద్రుమోత్థః, గ్రీవాభుజస్కంధభవా నశేషా న్నిహంతి రోగా నపి బద్ధమాలాన్.

నల్లబూరుగుపట్టయొక్క రసమును దూలగోవిలవేరుతో నూటి వడఁబోసి దానిని నస్యము చేసిన కంఠము, భుజముల మూపులు, వీనియందుఁబుట్టుగండమాల, ఆపచి మున్నగురోగములు శమించును.

⟶ అపబాహుకమందు నస్యప్రయోగము. ⟵

ఉదుంబరీక్షీరయుతం స్వగుప్తామూలం సమం ఝింఝిణికారసేన, సరామఠం హంత్యవబాహుకాఖ్యం నస్యప్రయోగా త్పురుషస్య రోగమ్.

తీటగోవిలవేరును, ఇంగువను, మేడిపాలు, నల్లబూరుగుపట్ట రసము, వీనితో నూటి వడఁబోసి నస్యము చేయించిన అపబాహుకరోగము శమించును.

ముఖరోగాధికారము సమాప్తము.



# 6.

# స్తనరోగాధికారము.

⟶ కుచవృద్ధికొఱకు లేపము. ⟵

మహిషసూకరకుంజరమేదసా బిలనివాసివసాసహితేన యా, కుచయుగం ప్రవిలింపతి కామినీ భవతి పీనపయోధరశాలినీ. 113

ఎనుము, పంది, ఏనుఁగు, వీనిమేదస్సు, సింహపువస, వీనిని గలిపి స్తనములకు లేపనముచేసిన స్తనములు వృద్ధినొందును.

⟶ కుచవృద్ధికొఱకు అశ్వగంధాదిలేపము. ⟵

తురఙ్గంధేభకణావచాభిః కుష్ఠాన్వితాభి ర్మసృణీకృతాభిః, యుతం మహిష్యా నవనీత మృద్ధిం కరోతి కర్ణస్తనమేహనానామ్. 114

పెన్నేరుగడ్డ, ఏనుఁగు పిప్పళ్లు, వస, చెంగల్వకోష్టు, వీనిని చూర్ణముగానించి బఱ్ఱెవెన్నలోఁగలిపి లేపనముచేసిన స్తనములు, చెవులు, లింగము వృద్ధినొందును.

⟶ కుచవృద్ధికొఱకు నస్యము. ⟵

స్రోతోఞ్జనం తండులధావనేన నస్యక్రియాయాముపయుజ్యమానం, స్త్రీణాం మృదుస్పర్శమలబ్ధసంధి కుచద్వయం పీవర మాతనోతి. 115

స్రోతోంజనము నూఱి బియ్యపునీటఁగలిపి నస్యము చేయించిన కుచములు వృద్ధినొందును.

కుచవృద్ధికొఱకు అభ్యంగము.

కుష్ఠం వచా గజబలేతి సమం విచూర్ణ్య
సర్వం విధాయ మహిషీనవనీతయుక్తమ్,
అభ్యంజయేత్కుచయుగం యువతిర్యదీచ్ఛే
న్మత్తేభకుంభవిభవప్రతిభం విధాతుమ్. 116

చెంగల్వకోష్టు,వస,ఏనుఁగుపిప్పళ్లు,వీనిని సమముగా నూఱి బఱ్ఱెవెన్నలో గలిపి కుచములకు అభ్యంజనము చేయించిన కుచములు ఏనుఁగుకుంభంబులవలె వృద్ధినొందును.

కుచవృద్ధికొఱకు దాడిమాదితైలము.

విపాచితం దాడిమకల్కయుక్తం తైలం భవే
త్సర్షపసంభవం యత్, అభ్యంజనాత్తత్కు
రుతే నితాంతం ఉచ్చైః స్తనౌ వృద్ధియుతౌ చ
కర్ణౌ. 117

దానిమ్మపట్టను కల్కము గావించి ఆవనూనెలో వైచి సిద్ధముచేసి యాతైలమును కుచములకుమర్దనచేసిన కుచములును,కర్ణములకు మర్దనచేసిన కర్ణములును వృద్ధినొందును.

కుచవృద్ధికొఱకు వచాదితైలము.

వచాహరిద్రాకటుకాప్రియంగుకృతాంజలీభి



స్సహితం విపక్వమ్, తైలం ఘృతం గోమహిషీ
భవం చ నస్యేన వృద్ధిం స్తనయోర్విధత్తే. 118

వస, పసుపు, కటుకరోహిణి, ప్రేంకణము, కృతాంజలి వీనిని కల్కము గావించి నూనెను, గోవు బఱ్ఱె వీనినేయిని బోసి పక్వము గావించి నస్యము చేయించిన కుచములు వృద్ధినొందును.

కుచవృద్ధికొఱకు అలంబుషాతైలము.

అలంబుషాకల్కకషాయసిద్ధం పానేన నస్యేన చ
కామినీనామ్, తైలం విధత్తే స్తనయుగ్మమా
శు స్మరేభకుంభద్వితయానుకారి. 119

అత్తిపత్తిచెట్టుయొక్క కల్కము, కషాయము, వీనిలో తైలమును బోసి పక్వము గావించి పానార్థము, నస్యార్థము గూడ నుపయోగించిన స్తనములు వృద్ధినొందును.

స్తనరోగాధికారము సమాప్తము.

# 7.

# ఉదరరోగాధికారము.

ప్లీహవృద్ధియందు శరపుంఖామూలచర్వణము.

యా విశాలవిటపా శరపుంఖా మూలమాత్మ
దశనైర్మృహుర్రస్యాః, చర్వితం నిగిరితో విని
హంతి ప్లీహవృద్ధి మకఠోరభుజశ్చ. 120

శరపుంఖ వృక్షముయొక్క వేరు నోటిలో వైచికొని నమల వలెను. ఇట్లు ప్రతిదినమున నములుచు ద్రవాహారమును భుజించుచుండిన ప్లీహాభివృద్ధి తొలంగును.

### ప్లీహోదరంబున ఇంద్రవారుణీమూలప్రయోగము.

మూలం విదార్య సురనాయకవారుణీజం
నామాభిధాయ యది రోగవతో నరస్య,
ప్రక్షిప్యతే వియతి దూరతరం తదానీం
ప్లీహోదరం క్షయ ముపైత్యచిరేణ తస్య. 121

చేతిపుచ్చవేరు నలియగొట్టి ప్లీహోదరముచే బాధనొందెడు రోగినామమును చెప్పి ఆకాశముపైకి యావేరును ఎగురవైచిన శీఘ్రకాలములో ప్లీహోదరము శమించును.

### ప్లీహోదరంబున అర్కపత్రలవణము.

విధాయ పూర్వం లవణేన యుక్తా న్యర్కస్య
పత్త్రాణి పుటేన దగ్ధ్వా, యో మస్తుయుక్తాని
పిబ త్యభీక్ష్ణం ప్లీహోదరం గచ్ఛతి తస్య నాశమ్.

జిల్లేడుఆకులును సైంధవలవణమును సమముగాఁగలిపి నూఱి పుటమువైచి యాలవణమును పెరుఁగుమీఁదినీటితో సేవించిన ప్లీహోదరము శమించును.

### ఉదరరోగంబున పిప్పలీమూలయోగము.

య స్సప్తరాత్రత్రితయం సుధాయాః
క్షీరేణ చూర్ణం మృదితం కణాయాః





లేఢి ప్రకామం మధురం చ భుఙ్క్తే
త స్యోదరవ్యాధి రుపైతి నాశమ్. 123

పిప్పళ్లచూర్ణమును ఇరువదియొక్కదినములు జెముడు పాలతో నూఱి యాచూర్ణమును అనుపానవిశేషముచే సేవించి మధుర (తీపి) పదార్థములను భుజించుచుండిన ఉదరరోగము శమించును.

### ప్లీహోదరంబున శ్వేతపునర్నవాదిమూలయోగము.

మూలం సమం తండులధావనేన ప్రపేషితం
శ్వేతపునర్నవాయాః, పీతం భవే త్ప్లీహవినాశ
హేతుః పాఠాజటా ఛిన్నరుహాజటా వా. 124

తెల్లగలిజేరువేరు, విషబొద్దివేరు, తిప్పతీఁగవేరు, వీనిలో నెద్దానినైన బియ్యపునీటితో నూఱి సేవించిన ప్లీహరోగము శమించును.

### ఉదరంబున విలేపీయోగము.

విస్రావ్య రంభాదళభస్మమధ్యా త్తోయం తత
స్తేన కృతా విలేపీ, స్యా ద్భక్షితా స త్త్యుదరా
మయానాం నాశాయ నూనం దివసత్రయేణ.

అరఁటియాకులను గాల్చి భస్మము గావించి యాభస్మములో నీరు వైచి యొక్కరాత్రి యుంచిన నందలిక్షారము అంతయు నీటిలో కరిగి స్వచ్ఛమైననీరు పైకి తేరియుండును. ఆనీటిని వడఁబోసికొని యానీటితో విలేపిని గాచియిచ్చిన ఉదరరోగము మూఁడుదినంబులలో శమించును.

కృమిరోగంబున కందలీకంద ప్రయోగము.

సర్పిర్గుడాభ్యాం సహ పాచయిత్వా
యః కందలీకంద మిహాత్తి తస్య
పతంతి సద్యః కృమయ స్సమగ్రా
యే ఉప్యగ్రదత్తోదరకుక్షిరోగాః. 126

తామరదుంపను నేయి, బెల్లము, వీనిలో పాకము గావించి భుజించిన కుక్షియందలిపురుగులు చచ్చి క్రిందఁబడును.

ఉదరరోగాధికారము సమాప్తము.

# 8

# కుష్ఠరోగాధికారము.

కుష్ఠమందు ఆమలకచూర్ణము.

యః ప్రాతరామలకనింబదళాని లేఢి
చూర్ణీకృతా న్యనుదినం ప్రవిముక్తతంద్రః,
శీర్ణాంఘ్రిపాణి రవగాఢతమోఽపి కుష్ఠ
రోగేణ కై రపి దినైః ప్రవిముచ్యతేఽసౌ. 127

ఉసిరికయొలుపు, వేపయాకు, వీనిచూర్ణమును ప్రతిదినమును అనుపానవిశేషముచే [illegible] గాఢ మగుకుష్ఠము నయితము తొలఁ[illegible].



కుష్ఠమునందు హరీతక్యాదిప్రయోగము.

హరీతకీసైంధవసోమరాజీ విడంగసిద్ధార్థకరంజ
బీజైః, కరోతి గోమూత్రయుతైః ప్రపిష్టైః కుష్ఠ
ప్రణాశం విహితః ప్రలేపః. 128

కరకకాయ, సైంధవలవణము, బావంచాలు, వాయువిడంగములు, తెల్లఆవాలు, కానుగువిత్తులు, వీనిని సమముగా గోమూత్రములో నూఱి లేపనము చేసిన కుష్ఠము తొలంగును.

దద్రుకుష్ఠమునందు సోమరాజీప్రయోగము.

భాగం తిలానాం సహ సోమరాజ్యా భాగద్వ
యేన ప్రతివాసరం యః, అశ్నాతి తస్య ద్రుత
మంఘ్రిదద్రూ శ్చిరప్రరూఢాఽపి వినాశ మేతి.

నువ్వులు ఒక భాగము, బావంచివిత్తులు రెండుభాగములు చూర్ణము గావించి ప్రతిదినంబును భుజించుచుండిన పాదములయందలి దద్రుకుష్ఠము శమించును.

రసకమందు గోమూత్రాదిలేపము.

ఆరణ్యగోమయనిఘృష్టమతిప్రలిప్తం
గోమూత్రతక్రలవణైః క్వథితైః ప్రయత్నాత్,
నాశం ప్రయాతి రసకం చిరసంప్రరూఢ
మ ప్యాశు పాప మివ సంస్మరణేన శంభోః. 130

రసకకుష్ఠము గలప్రదేశమునందు మొదట అడవియేరుపిడకతో పైఁగలదోషము గోకి వైచి పిమ్మట గోమూత్రము, మజ్జిగ,

సైంధవలవణము వీనిని సమముగాఁ గలిపి కాచి యీక్వాథమును ఆకుష్ఠప్రదేశమున లేపనము చేయు చుండిన చిరకాలము క్రిందట పుట్టిన దైనను రసకము శంభుసంస్మరణచే పాపంబు వోలె నశించును.

### కుష్ఠంబున గుంజాదిలేపనము.

అపగతతుషగుంజా చూర్ణహైయంగవీన
ప్రమృదిత ముపశాంతిం కుష్ఠినో యాతి కుష్ఠమ్,
యది తు భవతి లిప్తం సర్వత స్తామ్రపాత్రే
పిహితమధితకిట్టై స్తన్న భూయో భవే త్తత్.

గురివెందవిత్తులపైపొట్టు తీసివైచి యందు ఆవునేయి గలిపి నూఱి లేపనము చేసినఁ గాని, లేక ఈముద్దను తామ్రపాత్రము నందుంచి ఇనుపబండతో మథించి లేపనము చేసిన గాని మరల జనింపనుండ కుష్ఠము శమించును.

### దద్రు-తీట,వీనియందు హరితాళాదిలేపము.

గోమూత్రపిష్టై ర్హరితాళదూర్వాసింధూద్భవై
ర్లేపిత మాదరేణ, ప్రయాతి నాశం నియతం
నరాణాం దద్రుశ్చపామాసుచిరప్రరూఢా. 132

అరిదలము, దూర్వాలు, సైంధవలవణము, వీనిని సమముగా గోమూత్రములో నూఱి లేపనము చేసిన దద్రు, తీట నశించును.



### శ్విత్రమందు బాకుచికాప్రయోగము.

చూర్ణేన భాండ ముపలిప్య శశాంకరాజ్యా
స్తత్ర స్థితేన పయసా దధి సంవిదధ్యాత్,
స్నేహం తదీయ మసకృ న్మధు నోపయుజ్య
శ్విత్రం నరో జయతి త న్మథితానుపానాత్. 133

బావంచివిత్తులచూర్ణము నీటితో నూఱి యాకల్కమును మంటిపాత్రములో నంతటను పూసి పిమ్మట నందు పాలు పోసి కాచి పెరుఁగు చేసి యాపెరుఁగునుండి వెన్న తీసి యావెన్నను తేనెతోఁగలిపి భక్షించి పిమ్మట నామజ్జిగ త్రాగవలెను. ఇట్లు చేయుచుండిన బొల్లిరోగము నశించును.

### శ్విత్రమందు గిరికర్ణీమూలప్రయోగము.

మూలేన పిష్టేన సితాద్రికర్ణ్యా
శీతాంబుయుక్తేన విలిప్య గాఢమ్,
పక్షా త్ప్రణాశం సిత మేతి కుష్ఠం
చిరప్రరూఢం ద్విగుణై ర్దినై స్తు. 134

తెల్లదింటెనవేరును చల్లనినీటితో నూఱి పదునైదుదినములు లేపము చేసిన శ్విత్రము తొలంగును. అట్లు శ్విత్రము చాల దినములనుండి యుండి పురాణ మైనచో ఒక నెలవఱకు లేపనము చేయవలెను.

### శ్విత్రమందు ద్వీపత్వగాదిలేపము.

దగ్ధే ద్వీపద్వీపిశరీరకృత్తి తైలేన మిశ్రే తిల

సంభవేన, సవర్ణతా మానయతః ప్రలేపా దంగం
నృణాం పాండురకుష్ఠజుష్టమ్. 135

ఏనుఁగు, పులి, వీనిచర్మములను అగ్నియందు మాడ్చి బొగ్గుగాఁ జేసి యాబొగ్గును నువ్వులనూనెలోఁ గలిపి లేపనము చేయుచుండిన బొల్లు (శ్విత్రము) నశించును.

→ తీటయందు సిందూరాదితైలము. ←

సిందూరతుత్థమదనాంజనగుగ్గులూనాం
చూర్ణేన మధ్యనిహితేన సమం విపక్వమ్,
సిద్ధార్థకప్రభవ మాశు నిహంతి తైల
మభ్యంజనేన బహుశో విహితేన పామామ్. 136

సిందూరము, మయూరతుత్థము, రసాంజనము, గుగ్గిలము, వీనిని సమముగా చూర్ణము గావించి యాచూర్ణమును ఆవనూనెలో వైచి పక్వముఁజేసి యాతైలమును శరీరంబు మర్దన సేసి స్నానంబుఁ జేయుచుండినవో తీట తొలంగును.

→ తీటయందు సిందూరాద్యభ్యంగనము. ←

సిందూరమరిచక్షోదయుక్తేనాభ్యంగయోగతః,
మాహిషే. ణాచిరాత్పామా నవనీతేన నశ్యతి.

బఱ్ఱెవెన్నలో సిందూరము (రససిందూరము) మిరియములు వీనిని నూఱి కలిపి శరీరమునకు మర్దన చేసి స్నానము చేయుచుండిన తీట తొలంగును.



→ శీతపిత్తమందు కాశ్మీరఫలప్రయోగము. ←

కాలేన పాకం ప్రతిపద్య శుష్కం గవ్యేన సిద్ధం
పయసోపయుక్తమ్, కాశ్మర్య మాశు ప్రతి
హంతి శీతపిత్తం హితాహారరతేన లీఢమ్. 138

కాలస్వభావముచే పండి ఎండిన పెగ్గుమ్మడుపండును ఆవుపాలలో వైచి కాచి భుజించి పథ్యాహారమును భుజించుచుండిన శీతపిత్తము శీఘ్రకాలంబున నివర్తించును.

→ సిధ్మమందు శ్యామాద్యుద్వర్తనము. ←

శ్యామాత్మగుప్తామలయోద్భవాని కుష్ఠంచ బీ
జాని చ మూలకస్య, సమా న్యుపాదాయ కృతం
నరాణాం ఉద్వర్తనం సిధ్మహరం వదంతి. 139

పసుపు, దూలగొండి, చందనము, చెంగల్వకోష్ఠు, ముల్లంగి విత్తులు వీనిని సమముగా గ్రహించి చూర్ణము గావించి శరీరమునకు నలుగు పెట్టుకొనుచుండిన సిధ్మకుష్ఠము తొలంగును.

→ సిధ్మమందు కార్పాసికాపత్రాదిలేపము. ←

కార్పాసికాపత్రవిమిశ్రకాకజంఘాకృతో మూ
లకబీజయుక్తః, తక్రేణ లేపః క్షితిపుత్రవారే
సిధ్మాని సద్యో నయతి ప్రణాశమ్. 140

ప్రత్తియాకులు, కాకిదొండయాకులు, ముల్లంగివిత్తులు, వీని నూఱి మజ్జిగలోఁగలిపి భౌమవారమున లేపనము చేసిన సిధ్మకుష్ఠము తొలంగును.

⊸ సిధ్మకుష్ఠంబున మూలకబీజాదిలేపము. ⊸

పిష్టైః ర్మూలకబీజైః ప్రత్యక్పుష్పీరసాన్వితైః ర్లేపః,
సిధ్మాని హరతి యది వా రంభాక్షీరేణ సంయు
తా ఖీ నిశా. 141

ముల్లంగివిత్తులను ఉత్తరేణియాకులరసముతో నూరి గాని, అరటిక్షారము, పసుపు వీనిని గలపి గాని శరీరమున లేపనము చేసిన సిధ్మకుష్ఠము తొలంగును.

⊸ చర్మమునకు కాంతిగలుగఁజేయు ఉద్వర్తనములు. ⊸

పిష్ట్వా జలేన రజనీ మహిషీపురీష
మధ్యే నిధాయ మృదునా దహనేన పక్త్వా,
ఉద్వర్తనేన విదధాతి శరీర ముద్య
చ్ఛీతాంశుబింబరుచిసోదరచారుకాంతి. 142

యః కుష్ఠసర్షపనిశై స్సతిలై స్సదార్వ్యై
గాత్రం ప్రలిప్య సలిలైః కురుతేఽభిషేకమ్,
తప్తప్రతప్తవరకాంచనకాంతిగౌర
ముద్దామసౌరభ మతీవ విరాజతే తత్. 143

జంబూదళార్జునతరుప్రసవై స్సకుష్ఠై
రుద్వర్తనం ప్రకురుతే ప్రతివాసరం యః,
ప్రస్వేదబిందుకణికానికరానుషంగ
దుర్గంధతా వపుషి తస్య పదం న ధత్తే. 144



పచ్చిపసుపు నీటితో నూరి బఱ్ఱెపేడలో మధ్య నిడి మందాగ్నియందు ఆపేడను గాల్చిన మధ్య నున్నపసుపు గూడ పాకము చెందును. ఆపసుపును గ్రహించి శరీరమునకు నలుగు పెట్టిన చర్మము చంద్రకాంతివలె ప్రకాశము నొందును. చెంగల్వకోష్టు, ఆవాలు, నువ్వులు, పసుపు, మ్రానుపసుపు వీనిని నీటితో నూరి శరీరమునందు నలుగు పెట్టుకొని స్నానము చేసిన చర్మము బంగారుకాంతి గలిగి విశేషముగ సౌరభంబు గలిగి ప్రకాశించును. నేరేడుఆకులు మద్దిపువ్వులు, చెంగల్వకోష్టు, వీనిని నీటితో నూరి ప్రతిదినమున శరీరమునందు నలుగు పెట్టుకొని స్నానము చేయుచుండిన చెమ్మటబిందువులు శరీరమున నెల్లపుడు వ్యాపించుటచే గల్గినదుర్గంధము శమించును.

⊸ శరీరదౌర్గంధ్యంబున శిరీషాద్యుద్వర్తనము. ⊸

శిరీషపద్మకోశీరరోధ్రోద్వర్తితవిగ్రహః, గ్రీష్మే
ష్మణాపి నాప్నోతి దౌర్గంధ్యం జాతు మానవః.

దిరిసెనపట్ట, పద్మకములు, వట్టివేరు, లొద్దుగచెక్క వీనిని సమముగా చూర్ణము గావించి నీటితో నూరి లేపనము చేసిన వేసవికాలంబున నుండు వేఁడిమిచేఁ గూడ శరీరమున దుర్గంధము జనింపకుండును.

⊸ శరీరదౌర్గంధ్యమున హ్రీబేరాదిలేపము. ⊸

హ్రీబేరోశీరదళై ర్మలయజకాశ్మీరకాంజికై
ర్లేపాత్, అపగచ్ఛతి దౌర్గంధ్యం ముండీచూర్ణ
స్య పానా ద్వా. 146

సొంటి, వట్టివేరు, ఆకుపత్రి, చందనము, కుంకుమ పువ్వు, వీనిని సమముగా కాంజికముతో నూరి శరీరమునందు లేపనముఁ జేసినఁగాని, బోడతరపుచూర్ణమును నీటితో సేవించినఁగాని శరీరదౌర్గంధ్యము నశించును.

→ చర్మమునకు కాంతి గలిగించు శ్యామాదిలేపము. ←

శ్యామార్గ్వధరోధ్రలోహరజనీముస్తైః శిరీష
త్వచా, యుక్తైర్దాడిమవల్కలేన చ కృత స్సాన్వ
దంగరాగ శ్శుభః, యద్వా దాడిమచూర్ణవల్కల
రసైః నింబస్య పత్రైశ్చ యః, స స్త్రీణాం ద్యుతి
కృ న్నృణాం తు కథితో జంబ్వాః కషాయో
ద్భవః. 147

పసుపు, రేలకాయలోనిగుజ్జు, లొద్దుగ, లోహము, మ్రాను పసుపు, ముస్తలు, దిరిసెనపట్ట, దానిమ్మపట్ట, వీనిని నీటితో నూరి శరీరమునకు లేపనము చేసిన కాంతి నొందును. స్త్రీలు తమశరీరంబున దానిమ్మపట్ట చూర్ణమును, దానిమ్మపట్ట, వేపయాకులు వీనిరసముతోఁ గలపి లేపనము చేసికొనందగును. అట్లు చేసికొనిన శరీరమునకు కాంతి హెచ్చును. పురుషులు నేరేడు ఆకులకషాయంబును నేరేడుపట్ట చూర్ణములో గలిపి లేపనము చేసికొనిన వారిశరీరంబున కాంతి వృద్ధి నొందును.

కుష్ఠరోగాధికారము
సమాప్తము.

---



# 9.

# రక్తపిత్తాధికారము.

→ రక్తపిత్తంబున ఆటరూషక రసాదిప్రయోగము. ←

మధ్వాటరూషకరస స్సితశర్కరా చ
చూర్ణీకృతా సమధుకా కృతతుల్యభాగా
యో వై నరః పిబతి పథ్యతరః ప్రభాతే
తద్రక్తపిత్త మతిదారుణ మేతి నాశమ్. 148

అడ్డసరపు రసములో తేనెను గలిపి గాని, యష్టిమధురచూర్ణమునకు సమముగా తెల్లచక్కెరను గలపి గాని ప్రాతఃకాలంబున సేవించిన రక్తపిత్తంబు ప్రబలముగా నున్నను శమించును.

రక్తపిత్తాధికారము సమాప్తము.

# 10.

# పీనసస్వరభంగాధికారము.

→ పీనసంబునదధిప్రయోగము. ←

గుడమరిచవిమిశ్రం పీత మాశు ప్రకామం
హరతి దధి నరాణాం పీనసం దుర్నివారమ్,
యది తు సఘృత మత్తి క్షుణ్ణగోధూమవల్లైః
కృత ముపహిత మన్నం తత్కుతోఽస్యావకాశః.

ప్రాతబెల్లము, మిరియములచూర్ణము, వీనిని పెరుగులోఁ గలిపి త్రాగినను గోదుమఅన్నములో నేయిఁ గలిపి భుజించినను పీనసము నశించును.

→ పీనసంబున శిశిరజలప్రయోగము. ←

పిబతి శిశిర మంభో యః ప్రభాతే నిశాయాం
తదను చ శయనీయా ధిష్ఠితో యాతి నిద్రామ్,
ధ్రువమితివిషమోఽపి క్షీయతేఽస్య త్రిరాత్రా
దధిగతపరిపాకః పీనస స్స్నిగ్ధభోక్తుః. 150

ప్రాతఃకాలంబునను, రాత్రియందును చల్లనినీటిని త్రాగి పరుండిన మూఁడుదినములలో పీనస శమించును. ఇందు స్నిగ్ధంబులగుపదార్థములను సేవింపవలెను.

→ స్వరభంగమందు విభీతకాదిలేహము. ←

విహితమసృణచూర్ణా న్యారనాళేన సార్ధం
కలితరుఫలకృష్ణాసైంధవాని ప్రలిహ్యాత్,
అభిలషతి విజేతుం యః స్వరస్య ప్రణాశం
స పిబతు సహ దుగ్ధే నామలక్యా ఫలం వా.

తానికాయ, పిప్పళ్లు, సైంధవలవణము, వీనిని సమముగా చూర్ణము గావించి గంజితోడను గాని, ఉసిరికపండును చూర్ణము గావించి వేఁడిపాలతోఁగాని త్రాగిన స్వరభంగము శమించును.

పీనసస్వరభంగాధికారము సమాప్తము.



# 11.

# కాసశ్వాసహిక్కాధికారము.

→ కాసమందు జాత్యాదిధూమపానము. ←

జాతీ వృషాంకోలజటాం సపత్రాం ఆదాయ
తద్వ న్మహిషాక్షభాగమ్, దత్వా తతో నాగ
బలాసుయుగ్మం కాసప్రశాంత్యై విదధీత
ధూమమ్. 152

జాజివేరు, జాజియాకులు, అడ్డసరపువేరు, ఆకులు, ఊడుగువేరు, ఆకులు, మహిషాక్షిగుగ్గిలము, ఇవి ఒక్కొకభాగము, నాగబల రెండుభాగములు, వీనినిచూర్ణము గావించి నిప్పులపై వైచి యందుండి వచ్చుపొగను లోనికి తీసికొనిన కాసము తొలంగును.

→ కాసమందు జాత్యాదిధూమపానము. ←

జాతీజటాకిసలయై ర్బదరీదళై శ్చ
లాజామయూరకఫలై స్సుమనశ్శిలై శ్చ,
స్సా ద్ధూమవర్తి రిహ గుగ్గులునా సమేతైః
కాసచ్ఛిదే బదరికాగ్నివిదహ్యమానైః. 153

జాజివేళ్లు, చిగుళ్లు, రేగుఆకులు, పేలాలు, ఉత్తరేణివిత్తులు, మణిశిలగుగ్గిలము, వీనిని సమముగా నూరి వర్తిగావించి యావర్తినిరేగు కట్టెలనిప్పులలోఁ గాల్చి యందుండి వచ్చుపొగను పీల్చుచుండిన కఫము శమించి కాసము హరించును.

### కాసమందు పిప్పల్యాదిచూర్ణము.

మాగధికాత్రిఫలాకృతచూర్ణం యో మధునా
సహ భోజనకాలే, ఖాదతి తస్య వినశ్యతి శోష
శ్వాసకఫజ్వరఫీనసపీడా. 154

పిప్పళ్లు, త్రిఫలములు, వీనిని సమముగా చూర్ణము గావించి భోజనకాలంబున తేనెతోఁగలిపి సేవించిన క్షయము, శ్వాసము, కఫజ్వరము, పీనస తొలంగును.

### హిక్కలయందు పిప్పల్యాదిలేహము.

కృష్ణామయూరచ్ఛదభస్మయుక్తాక్షౌద్రేణలీఢా వి
నిహంతి హిక్కామ్, శ్వాసం చ సాపూరమపి
ప్రవృద్ధం సుసూత్రితా మానయతి ప్రసహ్య.155

పిప్పళ్లచూర్ణము, నెమలియీకులభస్మము, వీనిని తేనెతోఁ గలపి సేవించిన హిక్కను పోగొట్టును. మఱియు ప్రబలముగు కాసరోగమును సయితము నశింపచేయును.

### శ్వాసలయందు లీఢకఫలచూర్ణము.

మధ్వాక్తమక్షఫలకల్పితచూర్ణకర్ష
ముద్ధింసికాం హరతి భుక్తవతాఽవలీఢమ్,
శ్వాసం చ సంతతవినాశవికారభావం
దుస్స్థీకృతోదర మిదం సతతం నియుక్తమ్. 156

ఒకకర్షప్రమాణము తానికాయలచూర్ణమును తేనెలోఁగలిపి భోజనమునకు పిమ్మట సేవించిన శ్వాసకాసలు తొలంగును.

కాసశ్వాసహిక్కాధికారము సమాప్తము.



# 12.

# రాజయక్ష్మాధికారము.

### క్షయమందు నాగబలాచూర్ణము.

లీఢం నాగబలాచూర్ణం ఘృతమాక్షికసంయు
తమ్,సాజక్షీరమథైణాజమాంసచూర్ణం క్షయా
పహమ్. 157

నాగబలాచూర్ణమును నేయి, తేనె వీనితో గలిపి గాని మేకపాలతో లేడి, మేఁక, వీనిమాంసచూర్ణమునుగలిపి గాని, సేవించిన క్షయరోగము శమించును.

### క్షయరోగంబున వానరమాంస ప్రయోగము.

ఘృతేన గవ్యేన సహోపయుక్తం క్షయాపహం
వానరమాంస మాహుః,

కోఁతిమాంసమును ఆవునేయితో భక్షించిన క్షయరోగము నశించును.

### క్షయమందు నీలీమూల ప్రయోగము.

గోక్షీరయుక్తం ప్రశమాయ తస్య స్యాన్నీలినీ
మూల మథామయస్య. 158

నీలిచెట్టు వేరును నూఱి ఆవుపాలతో సేవించిన క్షయరోగము శమించును.

### క్షయమందు శ్వదంష్ట్రాదిచూర్ణము.

చూర్ణం శ్వదంష్ట్రాఫలవాజిగంధా
వినిర్మితం మాక్షికసంప్రయుక్తమ్,

క్షీరేణ సార్ధం పరిపీయమానం
శోషం చ కాసం చ నిహంతి పుంసామ్. 159

పెద్ద పల్లేరు, పెన్నేరుగడ్డ వీనిచూర్ణమును తేనెతోఁ గలిపి సేవించిన పిమ్మట ఆవుపాలను త్రాగిన క్షయము, దాని లక్షణం బగుకాసము హరించును.

-:- క్షయరోగంబున కాకజంఘాది ప్రయోగము. -:-

గవ్యేన పిష్టా పయసా నిపీతా
నిహంతి శోషం ఖలు కాకజంఘా,
సంపేష్య పీతాఽథ రసాంజనేన
స్యాన్నీలపుష్పీ హ్యథ శోషశాంత్యై. 160

కాకిదొండను ఆవుపాలతో నూఱి కాని, రసాంజనము, నీలిచెట్టు వీనిని ఆవుపాలతో నూఱి కాని సేవించిన క్షయరోగము శమించును.

-:- కార్శ్యమందు యష్ట్యాది చూర్ణము. -:-

యష్ట్యశ్వగంధాసహితాఽర్కపుష్పీ
చూర్ణీకృతా క్షీరయుతా ప్రదత్తా,
కృశోఽప్యసౌ పీవరతాం దధాతి
పయఃకృతాహారతయైవ మాసాత్. 161

అతిమధురము, పెన్నేరు, పాలకూర, వీనిని సమముగా చూర్ణము గావించి ఆవుపాలతో నొక్కమాసము సేవించుచు





ఆవుపాలతో మాత్రము అన్నమును భుజించుచుండిన శరీరము మిగుల వృద్ధిఁజెంది బలము పెంపొందును.

-:- బలవృద్ధికొఱకు యవాదిచూర్ణము. -:-

ఖాదంతి యే సయవనాగబలాతురంగ
గంధాం స్తిలా న్గుడవిమిశ్రితమాషయుక్తాన్,
పీత్వా పయోఽపి న చిరేణ భవంతి వన్య
మాతంగభంగపటవ స్స్వబలాతిరేకాత్. 162

యవలు, నాగబల, పెన్నేరుగడ్డ, నువ్వులు, మినుములు, వీనిని చూర్ణము గావించి బెల్లములో గలిపికొని సేవించి పిమ్మట ఆవుపాలు త్రాగిన కొద్దిదినములలో ఏనుఁగును జయించునంతటి బలము చేకూరును.

రాజయక్ష్మాధికారము సమాప్తము.

# 13.

# శూలాధికారము.

-:- పరిణామశూలయందు త్రిఫలాచూర్ణము. -:-

పరిణామశూల మపహంతి హఠాత్ మధులోహ
చూర్ణసహితా త్రిఫలా,

త్రిఫలాచూర్ణము, లోహము, వీనిని తేనెతోఁ గలిపి సేవించిన పరిణామశూల తొలంగును.

పరిణామశూలయందు శంఖభస్మ ప్రయోగము.

క్వథితోదకేన గలితం విధినా లఘుశంఖభస్మ
యది వా బహుశః. 163

కాచిననీటిలో కొంచెము శంఖభస్మమును గలిపి త్రాగిన పరిణామశూలము తొలంగును.

శూలమునందు హరిణశృంగభస్మప్రయోగము.

పుటప్రదగ్ధం హరిణస్య శృంగం ఘృతేన గవ్యేన
నిపీయమానమ్, హృత్పృష్ఠశూలార్తి మపోహతి
ద్రాక్ నృణాం హితాహారవిహారభాజామ్. 164

లేడికొమ్మును పుటమువైచి భస్మము గావించి యాభస్మమును ఆవునేయితో సేవించుచు పథ్యభోజనము చేయుచుండిన గుండెలు, పృష్ఠము వీనియందలిశూలము హరించును.

హృదయాది శూలయందు రుచకాదిక్వాథము.

రుచకహింగుమహౌషధమిశ్రితం పిబతి యః క్వథి
తం సలిలం నరః, అభిభవంతి న తం కటిపృష్ఠహృ
త్ప్రభవశూలరుజో విషమా అపి. 165

సౌవర్చలవణము, ఇంగువు, సొంటి వీనిని కషాయముగావించి సేవించిన నడుము, పృష్ఠము, హృదయము వీనియందుగలుగు శూలము హరించును.

శూలాధికారము సమాప్తము.



# 14.

# అతిసారాధికారము.

అతిసారంబున వటజటాప్రయోగము.

గవ్యేన తక్రేణ సహ ప్రపిష్య న్యగ్రోధపాదాః
పరిపీయమానాః, నవోద్గతం ఘ్నం త్యతిసార
మాశుయథా తమిస్రాణి హిమాంశుమాలీ.

మఱ్ఱియూడను ఆవు మజ్జిగతో నూరి యావుమజ్జిగలో గలిపి త్రాగిన నూతనముగా జనించినఅతిసారము నశించును.

అతిసారంబున బబ్బూలపల్లవప్రయోగము.

బబ్బూలపల్లవచయం సలిలేన సార్ధ
మాపిష్య యః పిబతి తస్య కుతోఽతిసారః,

తుమ్మచిగుళ్లను నీటితో నూరి సేవించిన అతిసారము తొలంగును.

రక్తాతిసారంబున తండులీయమూలప్రయోగము.

ఘృష్టోదకేన ఘననాదజటా తు హంతి
తం రక్తయుక్తమపి మాక్షికశర్కరాఢ్యా. 167

చిట్టికూరవేరును నీటితో నూరి తేనె, చక్కెర వీనిని గలిపి సేవించిన రక్తాతిసారము నశించును.

అతిసారాధికారము సమాప్తము

# 15.

# ప్రమేహాధికారము.

### ప్రమేహంబున లోహాదియోగము.

చూర్ణాని లోహత్రిఫలాశివానాం
క్షౌద్రేణ లీఢాని పృథక్ సమం వా,
మేహాన్ సమస్తా నపి నాశయంతి
పీతః కదాచి త్స్వరసో గుడూచ్యాః. 168

లోహభస్మము, త్రిఫలములు, పసుపు, వీని నన్నిటిని గలిపి కాని ప్రత్యేకముగాఁ గాని తేనెతోఁ గలిపి సేవించినను. తిప్పతీఁగెస్వరసమును త్రాగినను సమస్త ప్రమేహములు తొలంగును.

### ప్రమేహంబున ధాత్రీఫలస్వరసాదియోగము.

చూర్ణం నిశాయా మధునా సమేతం
ధాత్రీఫలానాం స్వరసేన మిశ్రమ్,
ప్రలీఢ మల్పై ర్పి దినై ర్నిహంతి
ప్రమేహసంజ్ఞా నఖిలాన్ వికారాన్ 169

పసుపుచూర్ణములో తేనె గలిపి ఉసిరికకాయరసముతో సేవించిన కొద్దిదినములలో సర్వ ప్రమేహంబులు తొలంగును.

ప్రమేహాధికారము సమాప్తము.

---



# 16.

# అశ్మరీమూత్రకృచ్ఛ్రాధికారము.

### మూత్రకృచ్ఛ్రంబున హంసపదీమూలప్రయోగము.

గోధాపదీమూల మనల్పసర్పి స్తైలాన్వితం గో
క్షురసంయుతం చ, నిహంతి సద్య కృథితం
నిపీత మప్యుత్కటాం మూత్రనిరోధపీడామ్. 170

హంసపాదియాకు, పెద్దపల్లేరు వీనిని కషాయముగాచి యాకషాయములో నేయి, నూనె గలిపి త్రాగిన ఎట్టిమూత్రకృచ్ఛ్రమైనను తొలంగును.

### అశ్మరీరోగంబున తిలక్షార ప్రయోగము.

క్షారో నిపీత స్తిలమూలజాతః
సమాక్షికః క్షీరయుత స్త్రిరాత్రాత్,
హం త్యశ్మరీం సింధువిమిశ్రితం వా
నిపీయమానం రుచకం ప్రయత్నాత్. 171

నువ్వులక్షారమున తేనె గలిపి ఆవుపాలతో సేవించినను, సైంధవ లవణము, సౌవర్చలవణము, వీనిని నీటితో సేవించినను మూఁడుదినములలో అశ్మరీరోగము శమించును.

→ అశ్మరియందు గోపాలకర్కటీముల ప్రయోగము. ←

గోపాలకర్కటీ మూలం పిష్టం పర్యుషితాం
భసా, పీయమానం త్రిరాత్రేణ పాతయత్యశ్మ
రీం హఠాత్. 172

అడవిదోసవేరును ప్రాఁచినీటితో నూరి మూఁడు దినములు సేవించిన మూత్రనాళంబునగల అశ్మరి (రాయి) క్రిందపడును.

→ అశ్మరియందు అర్కపుష్పప్రయోగము. ←

గవ్యేన పిష్టా పయసాఽర్కపుష్పీ నిపీయమానా
ఽనుదినం ప్రభాతే, విదార్యవీర్యేణ నిజేన తీవ్రా
మప్యశ్మరీం నాశయతే దశాహాత్. 173

పాలతీఁగను నూరి యావుపాలతో పదిదినములు ప్రాతఃకాలంబున సేవించిన అశ్మరీరోగము శమించును.

అశ్మరీమూత్రకృచ్ఛ్రములందు మాలతీమూలప్రయోగము.

గ్రీష్మోత్ఖాతం మాలతీమూల మాజే క్షీరే సిద్ధం
శర్కరాచూర్ణమిశ్రమ్, పీతం సద్యో మూత్ర
సంరోధజాతాం హన్యాత్పీడాం పాతయే దశ్మ
రీం చ. 174

గ్రీష్మకాలంబున త్రవ్వితెచ్చిన మాలతివేరు నలియఁగొట్టి మేకపాలలో వైచి కాచి యాపాలను త్రాగిన తక్షణంబే మూత్రబంధమణంగి అశ్మరి క్రిందపడును.

అశ్మరీమూత్రకృచ్ఛ్రాధికారము సమాప్తము.



# 17.

# వృద్ధ్యుపదంశాధికారము.

→ కురంటాదులయందు భార్గీమూలాదిలేపము. ←

సంపేషితం బ్రాహ్మణయష్టికాయా మూలం సమం
తండులధావనేన, నిహంతి లేపాద్గళగండమాలాం
కురంటముఖ్యా నఖిలాన్ వికారాన్. 175

గంటుబారంగివేరును బియ్యపునీటితో నూరి లేపనముచేసిన గండమాల, కురంట మనువృద్ధిరోగము శమించును.

→ చర్మకీలంబున ఇంద్రవారుణీమూలలేపము. ←

సురేంద్రవారుణీమూలం వృషమూత్రేణ పేషి
తమ్, చర్మకీలాన్నిహంత్యాశు ప్రలేపాత్సాధ
నోద్భవాన్. 176

చేదుపుచ్చవేరును ఎద్దుమూత్రముతో నూరి లేపనముచేసిన చర్మకీలములు నశించును.

→ ఉపదంశంబున త్రిఫలామసీప్రయోగము. ←

పుటప్రదగ్ధత్రిఫలారజోభిరుద్ధూండ్యమానస్సతతం
నరాణామ్, లింగామయశ్శామ్యతి లేపితో వా
హారీతకీయుక్తరసాంజనేన. 177

త్రిఫలములను పుటములో మాడ్చి యాబొగ్గునీటితో గలిపిగాని, కరక్కాయలను రసాంజనముతోఁ గలిపికాని లేపనము చేసిన ఉపదంశరోగము శమించును.

ఉపదంశంబున నరాస్థిలేపము.

నారం కపాలం కరవీరమూలం పూగీఫలం వా
కఠినం నిఘృష్టమ్, లేపా న్నిహంతి ప్రసభం నరా
ణా మప్యుగ్రతాం సాధనరోగపీడామ్. 178

మనుజులతలపుఱ్ఱెపు డిప్ప యందులో గన్నేరువేరునుగాని పోకపండునుగాని గలిపి మెత్తగానూఱి స్నేహములోఁ గలిపి లేపనముచేసిన దారుణంబగు ఉపదంశరోగము సయితము శమించును.

కురంటమందు ఇంద్రవారుణీప్రయోగము.

వాతారితైలమృదితం సురవారుణీజం
మూలం నరః పిబతి యో మసృణం విచూర్ణ్య
గవ్యే నిధాయ పయసి త్రిదినావసానే
తస్య ప్రణశ్యతి కురంటభవో వికారః. 179

చేదుపుచ్చవేరు ఆముదములోఁ గలపి నూఱి పిమ్మట యాకల్కమును ఆవుపాలలో వైచి మూఁడుదినముల పిమ్మట నాపాలను త్రాగిన కురంటరోగము శమించును.

కురంటమందు ఈశ్వరీమూలయోగము.

తరుమూషకచర్మణా నిబద్ధః ప్రవిలిప్తో జటయే



శ్వరీభువా చ, ఉపశాంతి ముపైతి మానవానా
మచిరే ణైవ కురంటసంజ్ఞరోగః. 180

కురంటరోగము గలవృషణమందు ఈశ్వరివేరును మెత్తగా నూఱి లేపనముపైన వృక్షములయందు నివసించుఎలుకచర్మమును వైచి బంధించిన త్వరలో శమించును.

పిత్తకురంటంబున కర్ణవేధము.

యః పిత్తదోషేణ కురంటరోగో
భవే చ్ఛిశో ర్దక్షిణముష్కభాగే,
తతో౽ర్ధ్వభాగం శ్రవణస్య విధ్యే
ద్వామస్య వామప్రభవే ఽపరస్య. 181

పిత్తప్రకోపంబుచే బాలురకు వృషణములందు కురంటరోగము జనించును. అందు కుడిభాగంబున జనించినచో కుడిచెవిపైభాగంబునను, ఎడమభాగమునజనించినచో ఎడమచెవిపైభాగంబునను వేధించవలయును.

వృద్ధ్యుపదంశాధికారము సమాప్తము.

---

# 18.

# భగందరాధికారము.

భగందరమందు దంత్యాదిలేపము.

దంతీనిశామలకపిప్పలి మాశు నాశం
పుంసాం భగందర ముపై త్యపి దుర్నివారమ్,

నేపాళపువిత్తులు, పసుపు, ఉసిరిక, వీనినిసమముగా నీటితో నూతి లేపనముచేసిన దారుణంబగుభగందరరోగము సయితము నశించును.

భగందరమందు గుగ్గులుప్రయోగము.

క్వాథోదకేన మిలిత స్త్రిఫలోద్భవేన
పీతః ప్రణాశయతి తత్కటుగుగ్గులుర్వా. 182

త్రిఫలాకషాయంబున మాత్రానుసారముగ మహిషాక్షి గుగ్గిలమును గలిపి త్రాగినను భగందరరోగము శమించును.

భగందరంబున ఖరరుధిరాదిలేపము.

ఖరరుధిరసమేతం భూలతాయాశ్శరీరం
దృషది సహిత మస్థ్నా సారమేయస్య ఘృష్టమ్,
భవతి సముపలేపా దాశు భాగంధరీణాం
అపి విషమతరాణా మాపదాం నాశహేతుః. 183

విష్ణుక్రాంతము, కుక్కఎముక, వీనిని సమముగా గాడిద రక్తముతో రాతియందు నూతి లేపనముచేసిన భగందరరోగము శమించును.

భగందరమందు బిడాలాస్థిలేపము.

ఆకృష్యరక్తం జలసర్పిణీభి ర్భగందరం భాతి కృత
ప్రలేపమ్, ఆఖుద్విషో ఽస్థ్నా త్రిఫలాకషాయ
ఘృష్టేన నాశం సహసా ఽభ్యుపైతి. 184



నీటుపాములరక్తమును గాని, పిల్లిఎమ్ముకను త్రిఫలకషాయంబులో నూతికాని లేపనముచేసిన భగందరముశమించును.

భగందరాధికారము సమాప్తము.

# 19.

# అర్శోరోగాధికారము.

మూలరోగంబున సూరణాదికల్కము.

అర్శాంసి నాశయతి సూరణచూర్ణమిశ్రం
తక్రం నృణాం కుటజవల్కయుతం నిపీతమ్,

కందచూర్ణము, కొడిసెపట్టచూర్ణము, వీనిని సమముగా మజ్జిగలో గలిపి త్రాగిన మూలరోగము శమించును.

మూలరోగంబున జీమూతఫలవర్తి.

యత్నేన వర్తి రథ వా గమితా గుదేన
యా జాలినీఫలరజోగుడసంప్రయుక్తా. 185

దావరడంగిపండు, బెల్లము, వీనిని నూతి రోగియొక్క బొట్టనవ్రేలులావునవర్తిచేసి యావర్తిని గుదములోనికి పోనిచ్చి కొంతసేపుంచినను మూలరోగము శమించును.

మూలరోగంబున కట్వలాబ్వాదివర్తి.

కట్వలాబుసురనాథవారుణీజాలినీఫలరజోగుడైః

కృత్వా, వర్తి రాశు వినిహంతి దేహినాం
పాయుమధ్యనిహితాఽర్శసాం చయమ్. 186

చేదుసొరకాయ, చేదుపుచ్చకాయ, వాయువిడంగి, వీనిని సమముగా చూర్ణము గావించి యందు బెల్లము గలపి వర్తిచేసి యావర్తిని గుదములోనికి పోనిచ్చిన మూలరోగము శమించును.

### మూలరోగంబున కటుతుంబీబీజయోగము.

ఆర్ద్రస్య బీజైః కటుతుంబకస్య సంపేషితైః కాం
జికబీజయుక్తైః, ప్రయాంతి పాయుప్రభవాః ప్ర
ణాశం కీలాః ప్రలేపేన కృతేన సద్యః. 187

పచ్చిగానుండు చేదుసొరకాయవిత్తులు, రేగువిత్తులు, వీనిని సమముగా నూఱి లేపనముచేసిన మూలరోగంబుశమించును.

### మూలరోగంబున పలాశాదిఘృతము.

త్రిగుణేన పలాశభస్మనః సలిలే నోషణకత్రయే
న వా,పరిపాచిత మాజ్య మశ్నతే ధ్రువ మాశు
ప్రశమోఽర్శసాం భవేత్. 188

ఆవునేతికంటె మూఁడింతలు మోదుగపట్టభస్మము గలిపిన నీటినిగాని, మూఁడు రెట్లు త్రికటుకకషాయంబుగాచికాని యా నేతిని పక్వము చేసి సేవించిన తప్పకమూలరోగము శమించును.

### మూలరోగంబున హరిద్రాదిలేపము.

హరతి కులిశవృక్షప్రస్రుతక్షీరయుక్తం
ప్రమృదిత ముపలేపా న్నైశ మర్శాంసిచూర్ణమ్,



అథ భవతి రజశ్చే ద్దేవదాళీఫలానాం
తదపి ఖలు విధత్తే సైంధవోపేత మేతత్. 189

పసుపును చూర్ణము గావించి యాచూర్ణమును జెముడు పాలతో నూఱి లేపనముచేసినఁగాని, దావరడంగికాయలను సమముగా సైంధవలవణము గలిపి లేపనముఁజేసినఁగాని మూల రోగముశమించును.

### మూలరోగంబునబిల్వ ఫలాదియోగములు.

య స్సంతతం బిల్వశలాటుభోజీ రక్తార్శసాం నాశ
మసౌ కరోతి, కృష్ణై స్తిలై ర్మిశ్రిత మత్తి యో
వా హైయంగవీనం సతతాభియుక్తః. 190

మారేడుపండులోనిగుజ్జుగాని, నల్లనువ్వులచూర్ణమును నేతిలో గలిపికొనిగాని సేవించిన రక్తార్శస్సు శమించును.

### అర్శస్సునందు చిత్రకమూలాదియోగము.

య శ్చిత్రకోత్థ మథవా ముశలీసముత్థ
మాదాయ కృష్ణచిరబిల్వసముద్భవం వా,
గోమూత్రయుక్త మభిపిష్య పిబ త్యభీక్ష్ణం,
మూలం న తస్య గుదకీలకృతాఽస్తి భీతిః. 191

చిత్రమూలపువేరునుగాని, నేలతాడివేరునుగాని, నల్లకానుగవేరునుగాని, గోమూత్రముతో నూఱి త్రాగిన తప్పక మూలరోగము శమించును.

అగ్నిమాంద్యంబున యవక్షారాదిచూర్ణము.

ప్రాతర్యవక్షారమహౌషధాభ్యాం చూర్ణేన తు
ల్యేన విమిశ్రితం యః, లిహ్యాద్ఘృతం తస్య న
శామ్యతి క్షుద్యో వా పిబ త్యుష్ణజలేన శుంఠిమ్.

యవక్షారము, శొంఠి, సమముగా చూర్ణముగావించి నేతిలోఁ గలిపిగాని, సొంటిచూర్ణమును వేఁడినీటితోఁ గలిపిత్రాగినఁగాని అగ్నిమాంద్యము తొలంగును.

అగ్నిమాంద్యంబున సైంధవాదిచూర్ణము.

య సైంధవం మాగధికాం శివాం చ
సంచూర్ణ్య వహ్నిం చ సమానభాగమ్,
ప్రాతః పిబ త్యుష్ణజలేన తస్య
క్షుత్తో౽పి సమాంసై రపి నైతి శాంతిమ్. 193

సైంధవలణము, పిప్పళ్లు, కరకకాయలు, చిత్రమూలము, వీనినిసమముగా చూర్ణము గావించి వేఁడినీటితో సేవించిన అగ్నిదీప్తి అధికముగా గలుగును.

అర్శోరోగాధికారము సమాప్తము.

# 20.

# ఛర్దితృషాధికారము.

ఛర్దియందు గుడూచ్యాది యోగములు.

క్వాథం గుడూచ్యా శ్శృతశీతలం యో
మధ్వన్వితం శ్రీతరుసాధితం వా



దూర్వాం పిబే త్తండులవారిణా వా
తస్య ప్రశాంతిం సముపైతి వాంతిః. 194

కాచి చల్లారిన తిప్పతీఁగె కషాయంబులోఁగాని, మారేడుపట్టకషాయంబులోఁగాని తేనె గలిపి సేవించిన గాని దూర్వగడ్డినినూఱి బియ్యపునీటితో సేవించినఁగాని వాంతి యణఁగును.

దప్పియందు రక్తచందనాదిశిరోలేపము.

అరుణచందనచందనవాలకై
ర్నలదపద్మకతుల్యకృతాంశకైః,
శిరసి లేపన మాచరతాం నృణాం
తృ షపయా త్యుపశాంతి మసంశయమ్. 195

రక్తచందనము, చందనము, కురువేరు, జటామాంసి, పద్మకములు, వీనిని సమముగా నూఱి శిరస్సునందు లేపనముగావించిన దప్పియణంగును.

దప్పియందు నీలోత్పలాదివటికలు.

నీలాబ్జకుష్ఠమధులాజనటప్రరోహైః
శ్లక్ష్ణీకృతై ర్విరచితా గుటికా ముఖస్థా,
తృష్ణాం నివారయతి తత్క్షణ మేవ తీవ్రా
మర్థస్పృహా మివ యతేః పరమార్థచింతా. 196

నల్లకలువ, చెంగల్వకోష్టు, పేలాలు, మఱ్ఱిలేఁతయూడలు, వీనిని తేనెతో మర్దనచేసి మాత్రలుగావించి నోటియం దుంచుకొని చప్పరించుచుండిన తీవ్రమగు దప్పి సయితముశమించును.

ఛర్దితృషాధికారము సమాప్తము.

# 21.

# జ్వరాధికారము.

⊸ జ్వరమునందు ఔషధప్రయోగావస్థ. ⟜

నిర్వాతసేవాక్వథితానుపాన
స్వేదోపవాసైః క్షపితావశేషే
ఆమే సమస్తజ్వరపీడితానాం
యోగాన్ ప్రయుంజీత న పూర్వ మేవ. 197

జ్వరమువచ్చినతోడనే రోగిని గాలిలేనిస్థలంబుననుంచి దప్పి యైనచో వేడినీటి నిడి, స్వేదముచేసి, లంఘనముచేయించ వలెను. అట్లుచేసిన ఆదోషమునశించును. పిమ్మట జ్వరనాశకంబులకు ఔషధంబును ప్రయోగింపవలెను గాని అంతకుమున్ను జ్వరమువచ్చినతోడనే జ్వరనాశకౌషధంబులను ప్రయోగింపం జనదు.

⊸ వాతజ్వరంబున గుడూచ్యాదికషాయము. ⟜

వాతజ్వరోపశమనాయ పిబే ద్గుడూచీ
దుస్పర్శనాగరఘనక్వథితం కషాయమ్,

తిప్పతీఁగె, దూలగొండి, సొంటి, ముస్తలు, వీనిని సముగా కషాయము గాచి యాకషాయంబును సేవించిన వాతజ్వరము హరించును.





⊸ పిత్తజ్వరంబున నలదాదికషాయము. ⟜

పిత్తోద్భవే నలదపర్పటకాబ్దశుంఠీ
శ్రీఖండనిక్వథిత మేత దుశంతి వైద్యాః. 198

జటామాంసి, పర్పాటకము, ముస్తలు, శొంఠి, చందనము, వీనిని సమముగా కషాయము గాచి సేవించిన పిత్తజ్వరము శమించును.

⊸ శ్లేష్మజ్వరమునందు శుంఠ్యాదికషాయము. ⟜

శుంఠీయవాసకవృషాబ్దకృతః కషాయః
శ్లేష్మోద్భవం శమయతి జ్వర మాశు పీతః,

శుంఠి, అడ్డసరము, దూలగొండి, ముస్తలు, వీనిని సముగా కషాయము గాచి యాకషాయంబును త్రాగిన కఫజ్వరము శమించును.

⊸ సర్వజ్వరములయందు శుంఠ్యాదికషాయము. ⟜

సర్వజ్వరప్రశమనార్థ ముదాహరంతి
విశ్వౌషధేన సహ పర్పటకం మునీంద్రాః. 199

శొంఠి, పర్పాటకము, వీనినిసముముగా కషాయముగాచి సేవించిన సర్వజ్వరంబులు తొలంగును.

⊸ సర్వజ్వరములయందు ముస్తాదికషాయము. ⟜

పిబంతి యే ఉబ్దయవాసకవాలకాన్ (?)
సకటుకాం శ్చ మహౌషధసంయుతాన్,

శృతకషాయవరాణ్ జ్వర మస్య తే
వ్యపనయం త్యనలం చ వితన్వతే. 200

ముస్తలు, అష్టసరపుఆకులు, కురువేరు, కటుకరోహిణి, సొంటి, వీనిని సమముగా కషాయము గాచి సేవించిన సర్వ జ్వరంబులు తొలంగును.

### సర్వజ్వరంబులందు శుంఠీక్వాథము.

విశ్వౌషధచ్ఛిన్నరుహాకిరాత
తిక్తైస్సముస్తైః క్వథితం జలం యః,
పిబ త్యసౌ న జ్వరసంభవానా
మాధారతా మేతి రుజాం కదాచిత్. 201

సొంటి, తిప్పతీఁగె, నేలవేము, ముస్తలు, వీనిని సమముగా కషాయముగాచి త్రాగిన సర్వజ్వరంబులు తొలంగును.

### సర్వజ్వరంబులందు నిదిగ్ధికాదిక్వాథము.

నిదిగ్ధికావారిదదేవదారు
శృతం జలం హంతి రుజో జ్వరోత్థాః,

తా. వాకుడుచెట్టు, ముస్తలు, దేవదారు, వీనిని సమముగాఁ గాచి త్రాగిన సమస్తజ్వరములు హరించును.

### సర్వజ్వరములందు మృణాలాదిక్వాథము.

మృణాళముస్తాసహితం కదాచి
త్తదేవ హంతి క్వథితం జ్వరార్తిమ్. 202

తామరతూండ్లు, ముస్తలు, వీనిని సమముగా కషాయము గాచి త్రాగిన సమస్తజ్వరములు హరించును.



### సర్వజ్వరములందు గుడూచ్యాదిక్వాథము.

ఛిన్నోద్భవా నింబపటోలముస్తా
ఫలత్రయై ర్ధాన్యకసంయుతై ర్వా,
కృతం కషాయం మధుశర్కరాఢ్యం
పిబే జ్జ్వర స్తస్య శమం ప్రయాతి. 203

తిప్పతీఁగె, వేపచెక్క, చేదుపొట్ల, ముస్తలు, త్రిఫలములు, ధనియములు, వీనిని సమముగా కషాయముగాచి యందు తేనె, చక్కెర, వైచి త్రాగినచో సమస్తజ్వరములు హరించును.

### హరీతక్యాదిచూర్ణము.

చూర్ణం శివామలకచిత్రకపిప్పలీనాం
శ్లక్ష్ణీకృతం పిబతి యః శిశిరోదకేన,
దీప్తిం కరోతి చ పరాం జఠరానలస్య
క్షీణేంద్రియస్య కురుతే రతిశక్తి మేతత్. 204

కరకకాయలు, ఉసిరిక, చిత్రమూలము, పిప్పళ్లు, వీనిని చూర్ణముగావించి చల్లనినీటితో నూటి యాకల్కమును సేవించిన అగ్నిదీప్తిని గలిగించును. శుక్రమును వృద్ధిచేసి సంభోగశక్తినిగలిగించును.

### సర్వజ్వరములయందు మృణాళాదికషాయము.

మృణాళధాత్రీఫలచందనైర్యా
శ్శృతం గుడూచీఘనపర్పటైశ్చ,

సధాన్యకై రంబు పిబే త్సితాఢ్యం
మధ్వన్వితం తస్య కుతో జ్వరార్తిః?. 205

తామరతూండ్లు, ఉసిరికయొలుపు, చందనము, తిప్పతీఁగె, ముస్తలు, పర్పాటకము, ధనియాము, వీనిని సమముగా కషాయముగాచి, యందు తేనె, చక్కెర, వైచి త్రాగిన సర్వజ్వరంబులు తొలంగును.

### సన్నిపాతజ్వరంబున ద్రాక్షాదికషాయము.

ద్రాక్షాటరూషకృతమాలయవాసభూమి
నింబైః శృతం మలయజేన యుతైః పయోయః,
దోషత్రయేణ జనితేఽపి పిబే జ్జ్వరేఽసౌ
తత్కాల మాశు లభతే బల మత్యుదారమ్. 206

ద్రాక్షపండు, అడ్డసరము, కొండగోగు, దూలగొండి, నేలవేము, చందనము, వీనిని సమముగా కషాయంబు గాచి త్రాగిన సన్నిపాతజ్వరంబు నశించి శరీరమునకు పుష్టికలుగును.

### సర్వజ్వరములందు వ్యాఘ్ర్యాదికషాయము.

వ్యాఘ్రీపటోలత్రిఫలానిశాబ్దైః
సరోహిణీకైః పిచుమర్దయుక్తైః,
సదేవకాష్ఠైశ్చ జలం నరాణాం
సర్వజ్వరాన్ హంతి నిపీయమానమ్. 207

వాకుడుచెట్టు, చేదుపొట్ల, త్రిఫలములు, పసుపు, తుంగముస్తలు, కటుకరోహిణి, వేపచెక్క, దేవదారు, వీనిని సము



ముగా కషాయముగాచి త్రాగిన సమస్తజ్వరములు హరించును.

### సన్నిపాతజ్వరంబున పుష్కరమూలాదికషాయము.

పుష్కరమూలగుడూచీ
నిదిగ్ధికానాగరైః కృతః క్వాథః,
కాసశ్వాసాన్ సబలాన్
జ్వరంచ హంతి త్రిదోషభవమ్. 208

పుష్కరమూలము, తిప్పతీఁగె, వాకుడు, సొంటి వీనిని సమముగా కషాయము గాచి సేవించిన సన్నిపాతజ్వరంబున నుపద్రవంబు లగు కాసము, శ్వాసము, వీనిని నశింపఁజేసి జ్వరమును గూడ తొలఁగించును.

### జ్వరంబున నిదిగ్ధికాదిక్వాథము.

నిదిగ్ధికాచ్ఛిన్నరుహోపకుల్యా
విశ్వౌషధై స్సాధిత మంబు పీతమ్,
హంతి జ్వరం శ్వాసబలాసకాస
శూలాని మాంద్యం జఠరానలస్య. 209

వాకుడు, తిప్పతీఁగె, ఏనుగుపిప్పళ్లు, సొంటి వీనిని సముముగా కషాయము గాచి సేవించిన జ్వరము, శ్వాసము, శ్లేష్మకాసము, శూలము, అగ్నిమాంద్యము వీనిని తొలగించును.

### పిత్తజ్వరమందు పిప్పలీమూలాదికషాయము.

యః పిప్పలీమూలశివాంబువాహ
వ్యాధిఘ్నశుంఠీకటురోహిణీనామ్,
యః పర్పటోశీరవిమిశ్రితానాం

క్వాథం పిబే త్పిత్తసముద్భవోఽస్య. 210
జ్వర శ్శమం యాతి సతృట్ సమూర్ఛ
స్తిక్తాస్యతాదాహయుతః క్షణేన. 211

మోడి, కరకకాయలు, ముస్తలు, రేలకాయ, సొంటి, కటుకరోహిణి, వీనిని సమముగాఁ గలిపి కాచిన కషాయంబును గాని, పర్పాటకము, వట్టివేరు, వీనిని పైకషాయములోఁ జేర్చి కాచినకషాయంబును గాని సేవించిన దప్పి, మూర్ఛ, నోరుచేదు తాపము వీనితోఁ గూడి యుండుపిత్తజ్వరము తత్క్షణంబున శమించును.

### పిత్తజ్వరంబున హ్రీబేరాదికషాయము.

హ్రీబేరపర్పటకచందనశుంఠ్యుశీర
ముస్తైః కృతం పిబతి యః పురుషః కషాయమ్,
తృడ్దాహఖేదజననం జయతి జ్వరం స
పిత్తోత్థ ముగ్ర మపి దత్తదురంతమూర్ఛమ్. 212

కురువేరు, పర్పాటకము, చందనము, సొంటి, వట్టివేరు, ముస్తలు వీనిని సమముగా కషాయము గాచి సేవించిన దప్పి, తాపము, చెమ్మటలు, మూర్ఛ, వీనితోఁ గూడియుండు పిత్తజ్వరము శమించును.

### విషమజ్వరంబున క్షీరప్రయోగము.

యః పిప్పలీచూర్ణవిమిశ్ర మాజం
మధ్వన్వితం సుక్వథితం చ గవ్యమ్,



పయః పిబ త్యాశు వినశ్యతే ఽస్య
హృద్రోగకాసౌ విషమజ్వర శ్చ. 213
గవ్యం పయో గోమయసారిబాది మిశ్రం ప్రదే
యం విషమజ్వరార్తే, ఆజం కదాచి న్మసృణ
ప్రపిష్టవిశ్వౌషధోపేత మిమాం నిహంతి. 214

మేఁకపాలలో పిప్పళ్లచూర్ణము వైచికాచి చల్లారినపిమ్మట తేనె వైచి త్రాగిన విషజ్వరము హరించును. హృద్రోగము, కాసము తొలంగును ఆవుపాలలో గోమయరసము, సుగంధిపాల, వట్టివేరు, పెగ్గుమ్ముడు ఇప్ప, రక్తచందనము, శ్వేతచందనము, అతిమధురము, చిట్రీత, వీనిని గలిపి కాచి త్రాగినను, మేఁకపాలలో మెత్తగా నూరినశొంఠికల్కమును గలిపి త్రాగినను విషమజ్వరము హరించును.

### జ్వరమండలితంద్రారోగంబున నస్యము.

సింధూత్థము స్తబృహతీఫలయష్టిచూర్ణ
నస్యేన నశ్యతి నృణాం విషమోఽపి నిద్రా,
శామ్య త్యసౌ మరిచమాక్షికవాజిలాలా
పూర్ణేక్షణస్య యది వా పురుషస్య సద్యః. 215

సైంధవలవణము, ముస్తలు, వాకుడుకాయ, అతిమధురము వీనిని సమముగా నీటితో నూరి నస్యము చేయించినను మిరియములు, తేనె, గుఱ్ఱపుజొల్లు వీనిని నూరి అంజనముచేసినను జ్వరమందలితంద్ర (మతిభ్రమ) తొలంగి జ్ఞానము గలుగును.

### జ్వరమునందుఁ గలుగుతంద్రయందు కాకజంఘామూలబంధనము.

యస్సతతమేవ నిద్రా, పరిఘూర్ణితలోచనో
దివా రాత్రౌ, వాయసజంఘామూలం,మూర్ధ్ని
తదీయే నిబధ్నీయాత్. 216

జ్వరమునందు జ్ఞానము లేక,ఎల్లపుడు నిద్ర గలుగుచుండి నపుడు కాకిదొండవేరును రోగిశిరస్సునందు కట్టిన నాదుర్గుణము శమించును.

### జ్వరతాపంబున సర్జరసాదితైలము.

సకాంజికం సర్జరసేన యుక్తం, తైలం విపక్వం
మృదితం జలేన,అభ్యంజనాన్మారుతరక్తదాహ,
జ్వరార్తిసంతాప మపోహతి ద్రాక్. 217

సర్జరసము, కాంజికము, వీనిని తైలములో వైచి కాచి యాతైలముచే నభ్యంజనము చేసిన వాతరక్తము, తాపము, జ్వరసంతాపము తొలంగును.

### దాహజ్వరమునందు ఇంద్రయవాదితైలము.

ఇంద్రయవచూర్ణకుడవం, మంజిష్ఠాయాః పలార్ధ
మాదాయ, తైలప్రస్థం తేన, ప్రస్థశతే కాంజికే
విపచేత్. 218

ఉపయుక్తం తద్దారుణ,దాహజ్వరనాశనం భవతి
పుంసామ్, అంగానాం చ కరోతి. ప్రహర్ష మ
భ్యంగయోగేన. 219



ఒక ప్రస్థము తైలంబున నూఱు ప్రస్థములు కాంజికము పోసి యందు ఒకకుడవము కొడిసెపాలవిత్తులచూర్ణము, అరపలము మంజిష్ఠ, వీనిని కల్కము గావించి పాకము చేసి యాతైలమును శరీరమున మర్దన చేసిన జ్వరతాపము, అభ్యంగముఁ జేసిన అవయవదౌర్బల్యమును పోగొట్టును.

జ్వరాధికారము సమాప్తము.

---

# 22

# వాతరోగాధికారము.

### ఊరుస్తంభమున భల్లాతకాదికషాయము.

భల్లాతకోపకుల్యా, తన్మూలై స్సాధితం పిబన్నంభః, ఊరుస్తంభా దచిరా,ద్ఘోరా దపి ముచ్యతే నియతమ్.

శుద్ధిచేసిననల్లజీడివిత్తులు, ఏనుఁగుపిప్పళ్లు, మోడి, వీనిని సమముగా కషాయము గాచి యాకషాయము త్రాగిన శీఘ్రకాలములో ఊరుస్తంభము తొలంగును.

### ఊరుస్తంభమున వల్మీకమృత్తికాద్యుద్వర్తనము.

వల్మీకమృన్మూలకబీజయుక్తా, తురంగగంధాసహితా ప్రలేపాత్,ఉన్మర్ద నేనాపి చ ఘోర మూరుస్తంభం వినాశం నయతి ప్రసహ్య.

పుట్టమన్ను, ముల్లంగివిత్తులు, పెన్నేరుగడ్డ, వీనిని సమముగా నీటితో నూరి లేపనము చేసినను, నలుగుపెట్టినను, ఊరుస్తంభరోగము శమించును.

సంధివాతమున నింబమూలప్రయోగము.

జరఠపిచుమందమూలం పిష్టం శీతేన వారిణా
పీతమ్, అపహరతి వాతదోషం సంధికసంజ్ఞం
ప్రకర్షేణ. 202

ముదిరిన వేపవేరును శీతజలముతో నూరి భక్షించిన సంధికవాతము తొలంగును.

సంధికవాతంబున తగరమూలాదియోగము.

తక్రేణ పిష్టం తగరస్య మూలం, మార్ద్రం నిపీతం
వినిహంతి శీఘ్రం, శేఫాలికామూలవినిర్మితో
వా, క్వాథో నృణాం సంధికవాతరోగమ్. 223

పచ్చిగా నున్న గ్రంథితగరపుచెట్టువేరును మజ్జిగలో నూరి భక్షించిన కాని, వావిలివేరును కషాయముఁ గాచి త్రాగినఁ గాని సంధికవాతము శమించును.

వాతరోగంబున అస్థిసంఘాతికాయోగము.

సార్ధం మాంసై రస్థి సంఘాతికాం యో
భుఙ్క్తే యద్వా వ్యంజనే నాపరేణ,
క్షిప్రం శామ్య త్యస్థిభంగోఽస్య నూనం
వాతవ్యాధి శ్చాతితీవ్రోఽపి య స్స్యాత్. 224



నల్లేరును, మాంసముతోడ భుజించినను, లేక ఎద్దియేని వ్యంజనముతో భక్షించినను, అస్థిభంగము, వాతరోగము శమించును.

వాతరోగాధికారము సమాప్తము.

# 23

# పాదరోగాధికారము.

పాదదాహంబున లేపము.

సాజ్యై స్సక్తుభి రభ్యక్తౌ వజ్రీక్షీరసమన్వితైః,
శాల్మలిత్వగ్విలిప్తౌ వా పాదౌ సంతాప ము
జ్ఝతః. 22

పేలపిండిలో జెముడుపాలు, నేయి గలపి పాదములకు లేపనము చేసినను, బూరుగుపట్టను నూరి లేపనము చేసినను పాదములయందలితాపము అణంగును.

పాదస్ఫుటనమందు గుడాదిలేపము.

గుడగుగ్గులుసర్జరసై, ర్గైరికసింధూత్థసిక్థకాక్షౌద్రైః,
సిద్ధార్థకమధుకఘృతై, ర్న స్ఫుటతో లేపితా
వంఘ్రీ. 226

బెల్లము, గుగ్గిలము, సర్జరసము, గైరికము, సైంధవలవణము, మైనము, తేనె, తెల్లఆవాలు, ఇప్ప, వీనిని నూరి లేపనము చేసిన పాదములయందలిపగుళ్లు శమించును.

పాదరోగాధికారము సమాప్తము.

# 24

# చర్మకీలాధికారము.

### చర్మకీలంబున కుమారికాప్రయోగము.

హారతి గృహకుమారీపత్ర మావేష్టనేన
గ్రథనవిధివిశేషా చ్చర్మకీలాం స్త్రుతీయే,
అహని గురుతరా న ప్యంగలబ్ధప్రతిష్ఠాః
విధి రివ విపరీతః పౌరుషస్య ప్రకారాన్. 227

కలబందపత్రమును దెచ్చి దానిని రెండుగా మధ్యను చీల్చి నిప్పుపైన ఉడికించి యామట్టును కట్టుగట్టిన మూఁడవదినము నాఁటికి చర్మకీలంబు శమించును.

### చర్మకీలంబున గోక్షీవల్లీమూలప్రయోగము.

గోక్షీవల్లీమూలనిర్ఘృష్టవక్త్రై
స్తస్యాః పత్రై రేవ వా ఘృష్యమాణాః,
నాశం పుంసాం చర్మకీలాః ప్రయాంతి
ధ్యాతాసక్త్యా దుర్మతీనా మి వార్థాః. 228

గోక్షీవల్లియొక్క వేరుతో దంతధావనము చేయుచు దాని పత్రములచే చర్మకీలంబులను మర్దనచేయుచుండిన చర్మకీలంబులు నశించును.

### మషకరోగంబున చూర్ణఘర్షణము.

వాతారిపత్రవృంత,ప్రాంతే నాదాయ చూర్ణకం



బహుశః, తేన నిఘృష్టస్తు మషః ప్రస్రుతరుధిరః
క్షయం యాతి. 229

సున్నమును ఆముదపాకు తొడిమతో తీసికొని మషములను వ్రాసిన వానినుండి రక్తము స్రవించి యామషరోగము నశించును.

### మషకరోగంబున శంఖభస్మయోగము.

నిశోషితసువర్చికాసహితతోయనిర్వాపితం
సముద్రభవకంబుజంభవతిభస్మలేపాన్నృణామ్,
మషస్య శమహేతవే భుజగకంచుకీ వా దృఢం
ప్రఘర్షణవిధానత స్తదను కోరితే కంచుకే.
తీవ్రానలే ప్రోషితకోటిభాగః,కార్పాసికాకాండ
వితీర్ణదాహః, మషః ప్రయాతి ప్రశమం న
రాణాం, చిరప్రరూఢోఽప్యచిరేణ నూనమ్.

సువర్చలవణమును రాత్రియంతయు నీటిలోనుంచి మఱునాఁ డుదయంబున నానీటిలో శంఖభస్మము గలిపి లేపనముచేసినఁ గాని, పాముకుబుసమును మర్దనఁజేసినఁ గాని, ప్రత్తికట్టెను ఒకవైపున గాఢాగ్నియందుఁ గాల్చి మషరోగముగలప్రదేశంబును గాల్చినఁ గాని మషరోగము నివర్తించును.

చర్మకీలాధికారము సమాప్తము.

# 25

# అగ్నిదగ్ధాధికారము.

అగ్నిదగ్ధంబున జీరకాదిఘృతము.

ప్రాగ్జీరకేణ సహితం పరిపాచ్య సర్పి
స్తత్రావపే న్మదనసర్జరసౌ తతో ను,
అభ్యంజనం వపుషి తేన హుతాశదగ్ధే
కుర్వం స్తదార్తి మచిరేణ జయ త్యయత్నాత్.

జీలకఱ్ఱను కల్కము గావించి ఘృతమును పక్వముఁ జేసి పిమ్మట నాఘృతంబున మ్రంగకాయలోనిగుజ్జు, సర్జరసము, వీనిని వైచి నిప్పుచేఁ గాలినస్థలమున లేపనము చేయుచుండిన మంటు తగ్గి పుండుగూడ క్రమముగా హరించును.

అగ్నిదగ్ధంబున యవమష్యాద్యభ్యంగము.

యవాన్ ప్రతప్తే వినిధాయ తైలే,తిలోద్భవే శ్లక్ష్ణమషీం విధాయ,తల్లిప్తమగ్నిప్రవిదగ్ధ మంగం,
తత్తైలలిప్తం చ రుజం జహాతి. 233

క్రాగుచున్నతైలములో యవలను బోసిన నయ్యవి నల్లగ మాడిపోవును. వానిని తీసి చూర్ణము గావించి యాబొగ్గుచూర్ణమునుగాని, యాతైలమును గాని యగ్నిచే దగ్ధంబైనప్రదేశంబున లేపనము చేసిన మంట హరించును.

నల్లజీడివిత్తులచేఁ గలిగినవాపునందు అభ్యంగము.

హైయంగవీనం మహిషీసముత్థం పయఃప్రపిష్టై



స్సహితం తిలై ర్యత్,అభ్యంగయోగేన తదా
మనంతి భల్లాతకోత్థశ్వయథో ర్నిహంతి. 234

పాలలో నూఱిననువ్వులను బట్టినేయిఁ గలిపి అభ్యంగము చేసిన నల్లజీడివిత్తులపొగ ముస్నగునవి సోకుటచే జనించినవాపు శమించును.

అగ్నిదగ్ధాధికారము సమాప్తము.

# 26

# వ్రణాధికారము.

శస్త్రప్రహారంబున కర్పూరసర్పిఃపూరణము.

సద్యఃకర్పూరసర్పిర్భ్యాం,పూరితో వస్త్రయంత్రితః, శస్త్రప్రహార స్సంరోహ, త్యపూయఃపాకవర్జితః. 235

శస్త్రమువలన గాయము తగిలినవెంటనే యాగాయంబున కర్పూరము, నేయి, వీనిని సమముగాఁ గలిపి పోసి పైనగట్టిగా వస్త్రముచే కట్టు గట్టిన నావ్రణమునందు చీము చేరక పాకము నొందక శీఘ్రకాలములో మానును.

శస్త్రప్రహారంబున శరపుంఖారసపూరణము.

శస్త్రక్షతే దశనచర్విత బాణపుంఖా
మూలోద్భవం వినిదధీత రసం ప్రయత్నాత్,

తస్మిన్ పురీష మథవా మహిషీసుతస్య
ప్రాజ్నిర్గతం మసృణచూర్ణిత మాశు దద్యాత్.

శరపుంజ యను (దీనిపువ్వులు బాణంబులవలె నుండును) చెట్టును నోటిలో వైచికొని నమలి యారసమును కత్తినరుకుడు నందు పోసినగాని, లేఁగదున్న మొదట వైచిన రేణము (పేడను) చూర్ణము గావించి యాచూర్ణమును గాయమునందు నింపినఁగాని గాయము మానును.

→ శస్త్రక్షతమందు దండోత్పలారసపూరణము. ←

దండోత్పలాయా స్స్వరసేన పూర్ణో
రిక్తీకృతో యః పరిపూరిత శ్చ,
పశ్చా న్నిబద్ధో మృదుపట్టకేన
క్షిప్రం స సంరోహతి శస్త్రఘాతః. 237

శస్త్రప్రహారముచే కలిగినగాయంబునందు స్వరసమునుబోసి పిమ్మట మృదువుగ నున్నవస్త్రంబుచే కట్టు గట్టిన శీఘ్రకాలములో గాయము మానును.

→ శస్త్రప్రహారంబున లజ్జాలుకాదిమూలలేపము. ←

లజ్జాలుకేషుపుంఖాభాగ్గనాం మధ్యతః ప్రలేపేన, ఏకస్యా జలపిష్టం మూలం శస్త్రక్షతేషు హితమ్. 238

ముణుఁగుఁదామర, బాణపుంఖ, గంటుబారంగి వీనిలో నెద్దానివేరునైనను నీటిలోనూఱి గాయములయందు వైచిన గాయము మానును.





→ శస్త్రక్షతంబునకాకజంఘాదిప్రలేపము. ←

దినత్రయం వాయసజంఘికాయా శ్శస్త్రప్రహారే కురుతే ప్రలేపమ్, అజాతపూయో వ్యథయా విహీన స్సంరోహ మభ్యేతి స తస్య శీఘ్రమ్.

కాకిదొండను నూఱి మూఁడుదినములు శస్త్రప్రహారముచే గలిగిన గాయమునందు లేపనము చేసిన గాయమునందు చీముపట్టక పుండు మానును.

→ శస్త్రక్షతంబున లజ్జాలుమూలతైలము. ←

ఆర్ద్రేణ లజ్జాలుకినీభవేన మూలేన తైలం పరిపాచితం యత్, తత్సేవితః పాకవివర్జితో ద్రాక్ సంరోహ మాగచ్ఛతి శస్త్రఘాతః. 240

పచ్చిముణుగుతామరయొక్క వేరును తైలములో వైచి కాచి యాతైలమును వెచ్చగా నుండునపుడు గాయమునందు వైచిన చీము జనింపక పుండు మానును.

→ శస్త్రప్రహారంబున అపామార్గమూలతైలము. ←

తిలతైల మపామార్గమూలే నాంభోన్వితేన యత్, సిద్ధంత త్సేవిత శ్శస్త్రఘాతో న కురుతే వ్యథామ్. 241

ఉత్తరేణువేరును కల్కము గావించి యాకల్కము కంటె నాలుగింతలు తైలములో నీకల్కమును వైచి తైలమునకు నాలుగింతలు నీరు పోసి తైలము మిగులునట్లు కాచి యాతైలమును

వెచ్చగా నుండునపుడు గాయముపైన స్వేదము చేసిన గాయము బాధ తగ్గును.

→ శస్త్రప్రహారంబున గోష్ఠామ్లికాది ఘృతము. ←

గోష్ఠామ్లికారణ్యకుమారికాయాః
కంద స్తథా వేశ్మకుమారికాయాః,
గోపాలపీఠం చ మయూరక శ్చే
త్యేతై ర్విపాచ్యం ఘృత మంశుతుల్యైః. 242
స్వేదేన తచ్ఛస్త్రనిపాతజాతా మార్తిం నృణాం
తా మచిరా న్నిహంతి,పుత్రః పితౄణాం నరకే
స్థితానాం యథా తృడాదీ నుదకాదిదానైః.243

గోష్ఠామ్లిక, (పులుసుభేదము) అడవికాకర గడ్డ, కలబంద, గోపాలపీఠము, ఉత్తరేణు వీనిని సమముగా కల్కము గావించి నేతిలో వైచి పాకముచేసి యా నేతితో స్వేదముచేసిన గాయము నుండి జనించుబాధ తొలంగి పుండుమానును.

→ { శస్త్రప్రహారంబున రక్తము కట్టుటకు అపామార్గపత్రరసము. } ←

నిష్పీడితైః కరపుటేన మయూరకస్య
పత్త్రై ర్వినిస్సరతి యః స్వరసోఽతిసాంద్రః,
తత్పూరితే సతతనిర్యదపి క్షణేన
రక్తం నిరుద్ధ మివ తిష్ఠతి శస్త్రఘాతే. 244

ఉత్తరేణుఆకులను చేతిలో వేసికొని రెండుచేతులతోను నలిపి పిండిన రసము వచ్చును. ఆరసమును గాయము తగిలిన



తోడనే గాయమునందు పిడిచిన తత్క్షణంబున రక్తస్రావము తగ్గిపోవును.

→ శల్యనిర్గమనార్థము లాంగలీకందలేపము. ←

పిష్టేన లాంగలక్యాః కందేన విలేపితే వ్రణస్య
ముఖే, సద్యో నిర్యాతి క్షతా చ్ఛల్యం చిర
కాలనష్ట మపి. 245

చిన్నచర్లగడ్డను నూరి వ్రణమునందు లేపనమును చేసినచో నందు గ్రుచ్చికొనుయుండు ఇనుపముక్కలు, ముళ్లు, రాళ్లు మున్నగు శల్యములు బైటికి వచ్చును.

→ శల్యనిర్గమనార్థము ఇంద్రవారుణీమూలలేపము. ←

వ్రణపర్యంతాలేపా న్మూలం జలపిష్టశక్రవారు
ణ్యాః,కర్షతి నష్టం శల్యం కదా చి దజశృంగికా
మూలమ్. 246

చేతిపుచ్చవేరును గాని, ఒడ్డిచెట్టువేరును గాని నీటితో నూరి వ్రణముఖంబున లేపనముచేసిన వ్రణమందున్న ఇనుపముక్కలు రాళ్ళు, ముళ్లు మున్నగుశల్యంబులు బైటికివచ్చును.

→ నాడీవ్రణంబున ఆవల్లికామూలతైలము. ←

ఆవల్లికామూలయుతై ర్విపక్వం
తైలం తిలోత్థం శకలై ర్నిశాయాః,
నాడీం చిరోత్థా మపి పూర్యమాణా
మభ్యంజనా ద్రోహయతి ప్రసహ్య. 247

154713



ఆకాశవల్లి, పసుపు వీనిని కల్కముగావించి నువ్వులనూనెను పక్వముగావించి నాడీవ్రణంబున పోసిన నచిరకాలంబున నాడీవ్రణము మానును.

→ నాడీవ్రణంబున కోద్రవాన్నోపయోగము. ←

యో మాహిషేణ దధ్నా భుఙ్క్తే౽న్నం కోద్ర
వోద్భవం సతతమ్, నాడీవ్రణం విరోహతి తస్య
భృశం పూర్యమాణో౽పి. 248

బఱ్ఱెపెరుగుతోడ కొఱ్ఱ యన్నమును భుజించుచుండిన నెట్టినారికురుపు అయినను శమించును.

→ నాడీవ్రణంబున కంగుణీమూలప్రయోగము. ←

యః కంగుణీమూలసమాంశఖండ
మశ్నాతి నిత్యం పురుషో౽భియుక్తః,
నాడీవ్రణం రోహతి తస్య శీఘ్ర
మనారతప్రస్రుతసాంద్రపూయః. 249

ప్రేంకణపువేరు, కండచక్కెర వీనిని సమముగా భుజించుచుండిన దుష్టంబుగ పూయంబును స్రవించెడి నాడీవ్రణంబు నయితము తొలంగును.

→ దుష్టవ్రణంబున తాళకాదిమషీలేపము. ←

దహేత్పుటే తాళకతండులీయా
తుల్యాంశకౌ తత్ర భవేన్మషీయా,



తత్పూరితా రోహతి దుష్టనాడీ
దుష్టవ్రణో వా చిరకాలజాతః. 250

తాళకము (అరిదళము), చిఱ్ఱికూర వీనిని సమముగానూటి పుటముపైచి యాబూడిదను లేపముచేసిన నాడీవ్రణము దుష్టవ్రణము శమించు.

→ నల్లమందు (అభిని)చే జనించిన శోపంబునలేపము. ←

అంభోధిఫేనకషణాకుపితాసృగుత్థం
యన్మండలం భవతి తచ్ఛిశిరాంబుపిష్టైః,
బీజైః ప్రణశ్యతి పలాశతరోః ప్రలిప్తం
సాంధ్యం యథా తిమిర మిందుకరోపగూఢమ్.

మోదుగమాడలను చల్లనీటితో నూరి లేపనముచేసిన నల్లమందును నలుపుటచేఁ గలిగిన రక్తప్రకోపముచే జనించినవాపు శమించును.

వ్రణాధికారము సమాప్తము.

---

# 27.

# గ్రంథ్యర్బుదాధికారము.

→ అర్బుదంబున యవక్షారాదిలేపము. ←

లిప్తం యవక్షారవిడంగబీజ
గంధోపలై స్సాస్వ న్మసృణీకృతై ర్యత్,

రక్తేన మిశ్రైః స్సురటస్య సద్య
స్తదర్బుదం శామ్యతి నాన్యథైతత్. 252

యవక్షారము, వాయువిడంగములు, గంధకము వీనిని మొత్త గానూతి తొండరక్తములోఁ గలిపి లేపనముచేసిన అర్బుదము శమించును.

⊰ గ్రంథ్యాదులందు ఉత్తిండీమూలలేపము. ⊱

యత్తైలమ్యాదిక్పరిస్రుత ముక్తవిధానపూర్వ
ముత్పాటితం శిశిరపర్యుషితాంబుపిష్టమ్,
ఉత్పిండిమూల ముపలేపనత స్తదాశు
గ్రంథీన్ వినాశయతి సార్బుదగండమాలాన్.

క్రానుగువేరును రాత్రి పట్టియుంచిననీటితో నూఱి లేపనము చేసిన గ్రంథి అర్బుదము గండమాల తొలంగును.

⊰ గ్రంథ్యాదులయందు అతసాద్యదిలేపము. ⊱

ఉమాశమీసర్షపశిగ్రుబీజై
ర్జపాన్వితై స్స్థూలకబీజయుక్తైః,
తక్రేణ పిష్టై ర్విహితః ప్రలేపో
గ్రంథీ న్నిహం త్యాశు సగండమాలాన్. 25[illegible]

అవిసివిత్తులు, జమ్మివిత్తులు, ఆవాలు, మునగవిత్తులు, మంకెనవిత్తులు, ముల్లంగివిత్తులు వీనినిసమముగా మజ్జిగతోనూఱి లేపనము చేసిన గ్రంథ్యాదిరోగములు శమించును.



⊰ గ్రంథ్యాదులయందుయోగము. ⊱

యో భవ త్యతికఠోరతరోఽపి, ప్రాప్నుయాచ్చ
న కదాచన పాకమ్, సో ఽర్కగుల్మశలభస్య
రసేన, గ్రంథి రాశు శమ మేతి విలిప్తః. 255

అతికఠోరంబై పాకమును జెందక బాధించుచుండెడి గ్రంథియందు జిల్లేడుపొదలోనుండి మిడతను సలిపి యారసమును లేపనముచేసిన శీఘ్రకాలంబులో హరించి పోవును.

గ్రంథ్యర్బుదాధికారము సమాప్తము.

## 28.

## అపస్మారోన్మాదాధికారము.

⊰ అపస్మారంబున యోగము. ⊱

ఉద్బధ్యమానవగళవ్యతిషక్త మగ్నా
రజ్జుం విదహ్య నిపుణేన మషీ కృతా యా,
సా శీతలేన సలిలేన సమం నిపీతా
పుంసా మపస్మృతివినాశకరీ ప్రదిష్టా. 256

త్రాడును ఉరిపోసికొని మృతిఁ జెందినవానికంఠమందలి త్రాడును దెచ్చి అగ్నియందు మాడ్చి యామసి చల్లనినీటితో త్రాగిన అపస్మారము తొలంగును.

### భూతగ్రహశాంతికొఱకు గిరికర్ణమూలయోగము.

సంపిష్య తండులజలేన సితాద్రికర్ణి
మూలం ఘృతేన సహ నస్యవిధౌ ప్రయుక్తమ్,
భూతగ్రహోపశమనం మునివృక్షపుష్ప
జాతో రస స్సమరిచ శ్చ తథైవ దృష్టః. 257

తెల్లదింటెనవేరును బియ్యపునీటితో నూఱి ఆవునేయిలోఁ గలిపి నస్యము చేయించినఁగాని, అగిసెపువ్వులరసములో మిరియములచూర్ణమును గలిపి నస్యము చేయించినఁగాని భూతావేశము, గ్రహావేశము శమించును.

### గ్రహశాంతికొఱకు ధూపము.

సిద్ధార్థనింబదళపన్నగకృత్తిహింగు
సంయోజితో నిగదితః సహ సైవ పుంసామ్,
డాకిన్యుపద్రవభయోపశమాయ ధూప
స్తద్ధూపనా ద్భవతి తద్విధృతస్య మోక్షః. 258

తెల్లఆవాలు, వేపయాకులు, పాముకుబుసము, ఇంగువ వీనిని సమముగా చూర్ణము గావించి నిప్పులపైన వైచి యందుండివచ్చు ధూమమును రోగికి ప్రసరింపఁజేసిన గ్రహావేశము శమించును.

### గ్రహోపశమనార్థము నస్యము.

గోమూత్రేణ తు సహితం సమ్య క్పక్వం ఫలం



విశాలాయాః, నస్యేన హంతి భూతాన్ రక్షాంసి
చ బ్రహ్మపూర్వాణి. 259

బాగుగాపండిన చేదుపుచ్చకాయను నూఱి గోమూత్రములోఁ గలిపి నస్యముచేయించిన బ్రహ్మరక్షస్సు, భూతములు తొలంగును.

### గ్రహశాంతికై యంజనము.

గోపిత్తసింధుభవమాగధికాప్రసూత
చూర్ణైః కృతం సమరిచై ర్నయనాంజనం యత్,
భూతగ్రహప్రశమనం త దుదాహరంతి
సంత్రాసనం చ రజనీచరసంహతానామ్. 260

ఆవుపిత్తము, సైంధవలవణము, పిప్పళ్లు, మిరియములు వీనిని సమముగా చూర్ణము గావించి నూఱి (నీటితో) అంజనము చేసిన భూతగ్రహావేశము తొలంగును.

### గ్రహోపశమనార్థము అంజనము.

కూష్మాండీఫలసలిలేన పుష్యసంజ్ఞే
నక్షత్రే మసృణతరాం ప్రపిష్య దార్వీమ్,
కర్తవ్యం నయనయుగేం జనం ప్రశస్తం
నిశ్శేషగ్రహరజనీచరోపశాంత్యై. 261

పుష్యమినక్షత్రమునాఁడు మ్రానుపసుపును గుమ్మడుకాయ రసముతో మెత్తగానూఱి కన్నులయందు అంజనమువైచిన గ్రహావేశము, రాక్షసావేశము తొలంగును.

### చాతుర్థకజ్వరంబున ధూపము.

కృష్ణాంబరగ్రథితగుగ్గులుధూకపత్త్రై-
ర్మిశ్రీకృతో హరతి తక్షణ మేవ ధూపః,
చాతుర్థికజ్వర మనల్పదినోపగూఢ
సర్వాంగ మప్యహిమరశ్మి మి వాంధకారమ్.

నల్లగుడ్డ, గ్రంథితగరము, గుగ్గిలము, ధూకపక్షిరెక్కలు వీనిని సమముగాఁగలపి ధూపమువైచిన శీఘ్రకాలంబులో చాతుర్థికజ్వరము హరించును.

అపస్మారోన్మాదాధికారము సమాప్తము.

---

# 29
# విషరోగాధికారము.

### వృశ్చికాదవిషంబున పునర్నవాయోగము.

యః పిబతి పుష్యదివసే జలపిష్టం సితపునర్నవా-
మూలమ్, తత్సన్నిధౌ న వర్షం వృశ్చికభుజగాః
ప్రసర్పంతి. 263

పుష్యమీనక్షత్రదివసంబున తెల్లగలిజేరువేరును నీటితో నూఱి భక్షించిన సంవత్సరమువఱకు వానిసమీపమునకు పాములు, తేళ్లు జేరవు.



### సర్పవిషశాంత్యర్థము గరుడప్రతిమాధారణము.

తరక్షుదంతేన వినిర్మితాం యః, పతత్రిరాజప్రతి
మాం బిభర్త్తి, న వీక్షితుం తస్య ముఖం క్షమం
తే, యేఽపి స్వయం వాసుకితక్షకాద్యాః. 264

చిఱుతపులిదంతముచేత గరుడవిగ్రహమును నిర్మించి యావిగ్రహమును శరీరమున ధరించుచుండిన నట్టివానిసమీపమునకు సర్పములు చేరకుండును.

### విషశాంతికై గరుడీమూలయోగము.

పుష్యే నిపీతం గరుడీసముత్థం, మూలం నృ
ణాం పన్నగదష్టభీతిమ్, సంవత్సరార్ధం హరతి
ప్రసహ్య, కా వృశ్చికాద్యైర్గణనైవ తేషామ్.
నస్యాంజనాలేపనపానయోగై, ర్భుజంగదష్టస్య
విషం నిహంతి, మూలం గరుడ్యాః పరిఘృష్య
మాణం, న శ్యామలత్వం ప్రతిపద్యతే చేత్.

పుష్యమినక్షత్రదినంబున పాతాళగరుడివేరును నీటితో నూఱి సేవించిన ఆఱుమాసంబులవఱకు పాములు, తేళ్లు చేరకుండును. మఱియు పాముగఱచినచో పాతాళగరుడిని నస్యముగాఁగాని, అంజనముగాఁగాని, పానముగాఁగాని ప్రయోగించిన సర్పవిషము హరించును.

### విషశాంతికై లజ్జాళుమూలయోగము.

లజ్జావతీమూలవిలిప్తపాణి ర్బధ్వా ఽథవా తత్ర
తదీయమూలమ్,గృహ్ణాతి సర్పాన్ భ్రమతో ఽతి
ఘోరాన్ పుమాన్ సువర్ణప్రతిమప్రభావః.267

అంతరతామర వేరును నూటి చేతికి లేపనముచేసికొనికాని, దానివేరును చేతిబంధించుకొనిగాని, నిర్భయముగా గరుత్మండువోలె పాములను గ్రహింపవచ్చును.

### గోనాశవిషంబున అర్కమూలాదిప్రయోగము.

అర్కమూలత్వచా చూర్ణం పీతం శీతేన వారిణా,
ధత్తూరకాశ్వమారాభ్యాం గోనాశవిషనాశనమ్.

జిల్లేడువేరుపైని చర్మమునుగాని ఉమ్మెత్తవేరుచర్మముగాని చల్లనినీటితో నూటి భక్షించిన గోనాశమను సర్పముయొక్క విషము హరించును.

### మండలివిషంబున కాకాదనీమూలయోగము.

అపహరతి కుండలవిషం పానే నాలేపనేన వా
సద్యః, కాకాదన్యా మూలం కాంజికపరిపేషి
తం పుంసామ్. 269

కాకిదొండవేరును నీటితో నూటి భక్షించిన గాని, పైన లేపనముచేసినఁగాని మండలి యనుపాముయొక్క విషము హరించును.

*

### ధత్తూరమద ప్రతీకారము.

మోహే తు ధత్తూరకఖాదనోత్థే సశర్కరం క్షీర
ముశంతి వైద్యాః. 272

పాలలో చక్కెరను గలిపి త్రాగిన ఉమ్మెత్తకాయను తినుటచేఁ గలిగిన మోహము శమించును.

### పోకవక్కను భక్షించుటచేఁ గలిగిన భ్రమయందుచికిత్స.

శాంతిం ద్రుతం వ్రజతి పూగఫలోపయోగ
జాతో జలేన చులుకై రుపయోజితేన,
శుష్కేణ వా వనసమాహృతగోమయేన
ఘ్రాతేన తస్య సహసైవ భవే త్ప్రణాశః. 273

అడవియేరుపిడకలను పచ్చిగా నున్నపుడు గాని, ఎండినవానినిగాని తెచ్చి యందు నీరు గలిపి యానీటిని వడఁబోసికొని త్రాగిన పోకపండును భక్షించుటచే గలిగిన తలతిరుగుడు శమించును.

### మద్యమద ప్రతీకారము.

లీఢ్వా ఘృతం శర్కరయా సమేతం
నిషేవతే యో మదిరాం ప్రకామమ్,
ఉద్దామదర్పోఽపి న తస్య సా స్యా
న్మదస్య హేతుః పరిపీయమానా. 274

నేయిలో చక్కెరను గలిపికొని భక్షించి పిమ్మట మద్య



మును త్రాగిన సామర్థ్యమెంతటి తీక్ష్ణంబైనను మదమును గలిగింపనేరదు.

### కృత్రిమవిషంబున కృష్ణాదిచూర్ణము.

కృష్ణాంకోల్లక్వాథ స్తచ్చూర్ణం వా దినత్రయం
పీతమ్, పుంసాం నిహంతి నూనం దారుణమపి
కృత్రిమం గరళమ్. 275

పిప్పళ్లు, ఊడుగువేరు, వీనికషాయంబునుగాని, చూర్ణమును గాని మూఁడుదినములుసేవించిన దారుణంబగు కృత్రిమ విషంబుసయితము శమించును.

### వృశ్చికవిషంబున మనశ్శిలాలాదిగుటిక.

మనశ్శిలా కుష్ఠకరంజబీజశిరీషకాశ్మీరభవై స్స
మాంశైః, వినిర్మితా వృశ్చికసంభవస్య సంహారిణీ
స్యా ద్గుళికా విషస్య. 276
అవతారయ త్యధోనీతం ఊర్ధ్వ మారోపితం
తు వర్ధయతి, దంశా ద్వృశ్చికగరళం విదిబద్ధ
మంజికామూలమ్.

మణిశిల, చెంగల్వకోష్టు, కానుగువిత్తులు, దిరిసెనవిత్తులు, కుంకుమపువ్వు వీనిని సమముగానూఱి మాత్రగావించి నీటితో చాది తేలుకుట్టునస్థలమున లేపనముచేసిన విషముహరించును. ముంజగడ్డివేరును తేలుకుట్టిన ప్రదేశమునకు పైన కట్టిన క్రిందికి దిగును. క్రిందఁగట్టిన పైకి ఎక్కును.

### వృశ్చికవిషంబున అంగుళికాధారణము.

ద్విరదపురీషసముత్థచ్ఛత్రకబహుకరకృతాఽంగు
లికా, వృశ్చికవిషస్య కురుతే సంక్రామణ మాశు
కరవిధృతా. 278

ఏనుఁగుపురీషమునందు జనించిన పుక్కగొడుగు, మొండి చేతులు, వీనిచే నుంగరమును నిర్మించి యా యుంగరమును చేతి యందుంచికొనినతోడనే వృశ్చికవిషము దిగిపోవును.

### వృశ్చికవిషమున అర్కాదిగుటిక.

రవిశలభవేశ్మగోధా పురీషకుంకుమకుసుంభహరి
తాళైః, సమనశ్శిలై స్సకర్కటమాంసార్కరసైః
కృతా గుటికా. 279

వృశ్చికదంశస్థానే సకృదపి సంశ్లేషణం విధా
యాదౌ, అపరస్యాంగే క్షిప్తా తద్విషసంక్రా
మణీ భవతి. 280

జిల్లేడుచెట్లలో నుండు మిడత, ఇంటియుడుము, వీని పురీషము, కుంకుమపువ్వు, కుసుంభనూనె, అరిదళము, మణిశిల, పీతమాంసము, వీనిని సమముగా జిల్లేడురసముతో మర్దనచేసి గుటిక చేసి యాగుటికను మొదట తేలుకుట్టినస్థలమున ముట్టించి పిమ్మట తేలుకుట్టని మఱియొకనిశరీరమున నీగుటికను స్పృశింపఁజేసిన కుట్టినవానినుండి యావిషము కుట్టనివానికి వ్యాపించును.





### వృశ్చికవిషంబున ఘృతసైంధవయోగము.

ఉష్ణం ఘృతం సైంధవచూర్ణయుక్తం నిపీత మా
శు ప్రశమం కరోతి, నిశ్వాసకంపశ్రమవారితాప
రుజాం జయే ద్వృశ్చికదంశజాతామ్. 281

వెచ్చని నేయిలో సైంధవలవణమును గలిపి త్రాగిన తత్క్షణంబున తేలు కుట్టుటచే జనించిన ఆయాసము, కంపము, చెమ్మట, తాపము మున్నగు లక్షణంబులు తొలంగి విషదోషము హరించును.

### ఖర్జూరకదంశంబున దీపతైలాభ్యంగము.

అభ్యంగం దీపతైలేన దంశే ఖర్జూరకస్య యః,
కరోతి న కరోత్యార్తిం తస్యతత్సంభవం విషమ్.

దేవదారుతైలముతో నభ్యంగము చేసిన "ఖర్జూరక విషము" శమించును.

### రక్తకీట దంశంబున గుగ్గులుధూపము.

దష్టం నరం రక్తకకీటకేన ప్రధూపయే ద్గుగ్గులు
నా ప్రకామమ్; ప్రస్వేదనాశే సఘృతార్క
పత్రపిండీ చ దంశే విధివ త్ప్రదేయా. 283

ఆర్ద్రపురుగు కుట్టినచో గుగ్గిలము ధూపము వేయవలెను. చెమ్మట పట్టకుండినచో కుట్టినప్రదేశంబున నేయి, జిల్లేడు ఆకులు, వీనిని వెచ్చఁజేసి కాచిన స్వేదము జనించును.

→ మూషకవిషంబున సురసాదియోగము. ←

బహుశ స్సురసాభావితతాళకకువలయమనశ్శిలా
చూర్ణైః, మూషకవిష మపి ఘోరం నశ్యతి పీతై
ర్న సందేహః. 284

శుద్ధిచేసినతాళకము, శుద్ధిచేసినమణిశిల, నల్లకలువ, వీనిని ఏడు దినంబులు తులసియాకురసంబున భావనచేసి తగినప్రమాణము తోడ నిచ్చిన ఘోరంబగు ఎలుకవిషము శమించును.

→ మూషకవిషంబున మార్గరజోనిక్షేపణము. ←

యస్యాంగ మాఖోర్గరళేన పుంసః ప్రదూషితం
తస్య నిగద్య నామ, రజ స్సమాదాయ కరేణ
మార్గా ద్వినిక్షిపే త్తద్విషరోగశాంత్యై. 285

ఎలుకవిషము శరీరంబున వ్యాపించుటచే బాధనొందెడురోగి నామంబు నుచ్చరించి మార్గమధ్యమందలిదుమ్మును తీసి పాఱవైచిన నావిషదోషము శమించును.

→ మత్స్యదంశంబున అంకోలపత్రధూపము. ←

అంకోలవృక్షదళధూపవిధానయోగా
న్నాశం ప్రయాతివిష మాశు నరస్య మాత్స్యమ్.

ఊడుగు ఆకులను ధూపమువైచిన చేపవిషము హరించును.

→ మత్స్యదంశంబున కటుతైలధూపము. ←

ధూపః పునః కటుకతైలనృకేశసక్తు
యుక్తోఽస్య దంశపదకే సుతరాం ప్రశస్తః.



ఆవనూనె మనుష్యునివెండ్రుకలు, పేలపిండి, వీనిని గలిపి కఱచిన ప్రదేశంబున ధూపము వైచిన చేపవిషము హరించును.

→ గోధేరకవిషంబున కంథారిమూలనస్యము. ←

ఉష్ణోదకేన మసృణం దృషది ప్రఘృష్టా
కంథారిపాదపజటా కృతనావనానామ్,
గోధేరకస్య గరళం నయతి ప్రశాంతి
మర్కాంశుతాపభరమంబుదమాలికేవ. 287

కంథారివృక్షము (ముండ్లుగలిగి, తీక్ష్ణగంధము గల యొక్క పెద్దవృక్షము) యొక్క వేరును వేడినీటితో నూరి నస్యముచేయించిన "గోధేరక" విషము శమించును.

→ శృంగిమత్స్యవిషప్రతీకారము. ←

శృంగిమత్స్యదశనవ్రణాశ్రితం సన్నిహంతి గర
ళంసుదుస్సహమ్, సాజ్యచిక్కణయవస్యపిండికా
వేష్టనేన యది వేందురశ్మయః. 288

నేయి, యవలు, వీనిని గలిపి ముద్దగాఁజేసి యాముద్దనుగాని బానంచివిత్తులు ముద్దనుగాని శృంగిమత్స్యము (మత్స్యభేదము) కఱచిన ప్రదేశంబున కట్టుకట్టిన విషదోషము శమించును.

→ వరటావిషప్రతీకారము. ←

శస్త్రేణ దంశేపరిఘృష్యమాణే సముద్ధృతే తద్గత
కంటకే వా, ఫణిజ్జనిర్యాసభృతేఽథదంశే భవే
త్ప్రణాశో వరటావిషస్య. 289

ఆఁడుహంసకఱచిన ప్రదేశంబున శస్త్రముతో కొంచెము ఘర్షణచేసి యందు ఎద్దియైన హంసముక్కు సంబంధమైనముక్క దిగియున్నచో నద్దానిని పైకితీసి యాప్రదేశంబున గగ్గెరబంకను పూసిన ఆఁడుహంసవిషము శమించును.

మక్షికాదంశంబున మరీచాదిలేపము.

మరిచతగరశుంఠీకేసరై స్తోయపిష్టైః,యది భవతి
విలిప్తం మక్షికా దష్ట మంగమ్, విష ముపశమ
మేతి ద్రాక్ తదానీం తదీయం, ఘృతయుతశత
పుష్పాసైంధవాలేపనా ద్వా. 290

విషముగల ఈగలుకుట్టినచో కుట్టినప్రదేశమున మిరియములు, గ్రంథితగరము, సొంటి, నాగకేసరములు, వీనిని నీటితో నూరి లేపనముచేసినగాని, పెద్దసదాపాకు, సైంధవలవణము, వీనిని నేయిలోఁ గలిపి లేపనముచేసినఁగాని విషదోషము హరించును.

మండూకవిషంబున శిరీషపుష్పనస్యము.

శిరీషపుష్పైః కులిశద్రుమస్య క్షీరేణ పిష్టం
కృతనావనానామ్, విషం వినాశం నయతి క్షణేన
మండూకదంశప్రభవం నరాణామ్. 291

దిరిసెనపువ్వులను జెముడుపాలతో నూరి నస్యము చేయించిన కప్పవిషము క్షణకాలంబున హరించును.

అలర్కవిషంబున ధత్తూరయోగము.

ఉన్మత్తకస్య స్వరసం పయ శ్చ సర్పి ర్గుడ శ్చైతి



విమిశ్రితాని, పిబే త్పలద్వంద్వమితాని యత్నా
దున్మత్తకాలేయకదష్టగాత్రః. 292

ఉమ్మెత్తస్వరసము, పాలు, నేయి, బెల్లము, ఈమొత్తమును రెండు పలములుగా గ్రహించి త్రాగిన పిచ్చికుక్క విషముహరించును.

అలర్కవిషంబున కాకోదుంబరికాప్రయోగము.

కాకోదుంబరికామూలం ధత్తూరకఫలాన్వితమ్,
పీతం తండులతోయేన సారమేయవిషాపహమ్.

బ్రహ్మమేడివేరు, ఉమ్మెత్తపండు, వీనిని అనుకూలప్రమాణముగా గ్రహించి బియ్యపునీటితో సేవించిన పిచ్చికుక్క విషము హరించును.

అలర్కవిషంబున ధత్తూరఫలయోగము.

అసనజటాజలపిష్టం యః ఖాదతి మాతులస్య
ఫల మేకమ్, ఉన్మత్తసారమేయప్రభవం విషమ
స్య శమ మేతి. 294

ఒక ఉమ్మెత్తకాయను వేగిసవేరురసముతో నూరి భక్షణము చేసిన పిచ్చికుక్క విషము హరించును.

నఖదంతవిషంబున గోజిహ్వాయోగము.

పిష్టా జలేన మధునా మిలితా తతో ఽను
గోజిహ్వికా హరతి లేపవిధౌ ప్రయుక్తా,

సర్వాణి దంతనఖజాని విషాణి పుంసాం
అభ్యుద్గమో దినకరస్య యథా తమాంసి. 295

నల్లేరును మొదట నీటితోనూఱి పిమ్మట తేనెలోఁ గలిపి లేపనముచేసిన అన్నివిధంబులగు గోళ్లవిషంబులు, దంతవిషంబులు శమించును.

→ నఖదంతవిషంబున నింబాదిలేపము. ←

పిచుమందశమీవటకల్కయుతం
క్వథితం జలమాశు విలేపనతః,
నఖదంతవిషాణి నిహంతి నృణాం
విషమా ణ్యఖిలా న్యపి సత్య మిదమ్. 296

వేపచెక్క, జమ్మి, మఱ్ఱిపట్ట, వీనిని సమముగా కషాయంబుగాచి యాకషాయంబుచే లేపనము చేసిన గోళ్లవిషంబులు దంతవిషంబులు శమించును.

→ లూతావిషంబున మంజిష్ఠాదిలేపము. ←

మంజిష్ఠా గజకేసరపత్త్రకరజనీప్రలేపితా లూతా,
నశ్యతి గండస్తు నృణాం కృతేంగుదీత్వక్ప్రలేపా
నామ్. 297

మంజిష్ఠ, నాగకేసరము, ఆకుపత్త్రి, పసుపు, వీనిని నూఱి లేపనము చేసినగాని, గారచెట్టుపట్టను నూఱి లేపనము చేసినఁగాని, సాలెపురుగు కుట్టుటచేఁ గలిగిన గండము శమించును.



→ విషసంబంధముచే జనించిన వ్రణంబున నలినీయోగము. ←

మూలాని బీజా న్యథవా ప్రపిష్టా
న్యమ్లారనాళేన సమం నలిన్యాః,
హరంతి లేపేన తు బిందుకీట
సంపర్కజాతాః పిటికాః క్షణేన. 298

తామరతీఁగ వేరునుగాని, విత్తులునుగాని పులిగంజిలో నూఱి లేపనముచేసిన బిందుపురుగును ముట్టుటచే జనించిన విషదోషము, వ్రణములు శమించును.

→ విషమువలన జనించినవ్రణంబులందు దేవదార్వ్యాదిలేపము. ←

సురదారుకటుతుంబ్యో ర్యన్యతరస్యాః ప్రపేషి
తం మూలమ్, బీజం వా శుక్రహారం కీటకపిటి
కోపసర్గహారమ్. 299

డావరడంగివేరు, చేదుసొరకాయవేరు, వీనిలో నెద్దానినిగాని, విత్తులనుగాని నూఱి లేపనముచేసిన విషసంబంధముచే జనించిన వ్రణములు శమించును.

→ దుష్టవ్రణములందు కరంజాదిలేపము. ←

నక్తమాలతరుబీజవిమిశ్రైః సార్షపై స్తిలయుతై
శ్చ పేషితైః, యాంతి దుష్టపిటికాః ప్రతిక్షణం
లేపితా విలయ మాశు దేహినామ్. 300

క్రానుఁగువిత్తులు, ఆవాలు, నువ్వులు, వీనిని నీటితోనూఱి లేపనము చేయుచుండిన దుష్టవ్రణంబులు శమించును.

→ పిటికయందు దంత్యాది లేపము. ←

నికుంభవాతారిఫలై ర్జవేన సంపేషితై ర్యఃకురుతే ప్రలేపమ్,తస్యోపశాంతిం పిటికాః ప్రయాంతి సమస్తదోషప్రభవాః క్షణేన. 301

నేపాళపువిత్తులు, ఆముదపువిత్తులు, వీనిని నీటితోనూఱి లేపనముచేసిన సర్వవిధంబులగు వ్రణములు శీఘ్రింబుగా శమించును.

విషరోగాధికారము సమాప్తము.

# 30

# క్షుద్రరోగాధికారము.

→ జాలగర్దభంబున లేపము. ←

పయోదరవనీలినోర్మూలైః పిష్టైః ఘృతాన్వితైః, జాలగర్దభనాశాయ ప్రలేపం సకృదాచరేత్. 302

చిట్టివేరు, నీలివేరు, వీనిని నూఱి నేయిలోఁగలిపి ఒక్క లేపనముచేసిన జాలగర్దభరోగము శమించును.

→ శీతలారోగంబున ఉత్తుంగకమూలాదిలేపము. ←

ఉత్తుంగకస్య మూలం పిబంతి తండులజలేన యే



పిష్టమ్, గోజిహ్వికాజటాం వా తేషాం నభవంతి శీతలికాః. 303

ఉత్తుంగకపువేరునుగాని, నల్లేరువేరునుగాని బియ్యపునీటితోనూఱి యానీటితోడనే త్రాగిన మసూరికారోగము జనింపకుండును.

→ మసూరికారోగంబున చించాపత్రాదిలేపము. ←

చించాదళేన సహితాం రజనీం ప్రపిష్య
యే శీతలేన సలిలేన సకృత్పిబంతి
తేషాం భవంతి న హి శీతలికాశ్శరీరే
కార్యం త్విదం ప్రథమ మేవ తదుద్భవేఽపి. 304

చింతయాకులు, పసుపు,వీనిని చల్లనినీటితో నూఱి త్రాగిన మసూరికారోగము జనింపకుండును. మఱియు మసూచికజనించినతోడనే పైయౌషధముచు త్రాగిన నయ్యది బాధింపకుండును.

→ మసూరికారోగంబున శ్లేష్మాతకపత్రచ్ఛేదము. ←

యావంత్య శ్శీతలికా గాత్రే యస్యోత్థితాః ప్రథమ మేవ, శ్లేష్మాతకపత్రాణి ఛ్చింద్యా త్తావంతి తన్నామ్నా. 305

మసూరికారోగికి మొదట శరీరంబున నెన్నిబొబ్బలుండునో యన్ని విరిగియాకులను ఆరోగిపేరుచెప్పి త్రుంచివైచిన నారోగము శమించును.

⊸ మసూరికోపసర్గంబున మధూదకయోగము. ⊷

విజ్ఞాయ యశ్శీతలికోపసర్గం
ప్రవృత్త మాదా మధునా విమిశ్రమ్,
పిబే జ్జలం పర్యుషితం నరస్య
నో సంభవంతి జ్వరదర్శనేఽపి. 306

మసూరికారోగముయొక్క పూర్వరూపము గాన్పించిన తోడనే రాత్రి పట్టియుంచినచల్లనినీటిలో తేనె గలిపికొని త్రాగిన మసూరికారోగము జనింపకుండును.

క్షుద్రరోగాధికారము సమాప్తము.

---

# 31
# స్త్రీరోగాధికారము.

⊸ రక్తప్రదరంబున సుదర్శనామూలయోగము. ⊷

స్త్రీణా మజస్రం ప్రదరామయస్య
ప్రవృత్తి రుగ్రా శమ మేతి సద్యః,
సుశ్లక్ష్ణపిష్టేన పయోన్వితేన
పీతేన మూలేన సుదర్శనాయాః. 307

సుదర్శనపు వేరును నూఱి పాలలోఁ గలిపి త్రాగిన స్త్రీలకు జనించు రక్తప్రదరము శమించును.



⊸ అసృగ్దరంబున శీతలజలకుంభధారణము. ⊷

ఆరోపితే మూర్ధని శీతవారి
కుంభే శమం గచ్ఛతి తత్‌క్షణేన
అసృక్ప్రవాహః ప్రదరామయోత్థః
స్త్రీణాం నదీస్రోత ఇ వావరోధాత్. 308

కుండలో చల్లనినీరుపోసి యాపాత్రంబును శిరస్సునం దుంచిన తీవ్రంబగు రక్తస్రావము (రక్తప్రదరము) శమించును.

⊸ అసృగ్దరంబున బలామూలాదియోగము. ⊷

మూలాని తండులజలేన సమం బలాయాః
పిష్ట్వా కుశస్య చ సమాని పిబే త్ప్రియత్నాత్.

ముత్తవపులగపువేళ్లు, కుశకసవువేళ్లు, వీనిని సమముగా నూఱి బియ్యపునీటితో త్రాగిన అసృగ్దరము శమించును.

⊸ అసృగ్దరంబున కదళీఫలయోగము. ⊷

యోషిద్రజస్య నితరాం సమభిప్రవృత్తౌ
సర్పిర్యుతాని యది వా కదళీఫలాని. 309

అరటిపండును నేయితోఁ గలిపి భక్షించిన తీవ్రంబుగనున్నను రక్తప్రదరము శమించును.

⊸ అసృగ్దరంబున బదరీచూర్ణయోగము. ⊷

సమఘృతగుడభాగం శ్లక్ష్ణకర్కంధుచూర్ణం
ప్రదరశమన ముక్తం ఖాద్యమానం వధూనామ్.

రేగువిత్తులను చూర్ణముగావించి యందు సమముగా నేయి, బెల్లము గలిపి సేవించిన రక్తప్రదరము శమించును.

→ అసృగ్దరంబున బలామూలయోగములు. ←

యది తు భవతి పిష్టం వారిణా తండులానాం
తదుపశమయతి ద్రాక్ మూల మేనం బలాయాః.
మూలం బలాయాః పయసా ప్రపిష్టం
జీమూతజం తండులవారిణా వా,
క్షౌద్రేణ మిశ్రం పరిపీయమానం
స్త్రీణాం వదంతి ప్రదరామయఘ్నమ్. 311

ముత్తవపులగపువేరును బియ్యపునీటితోఁగాని, పాలతోఁగాని, డావరడంగిని బియ్యపునీటితోఁగాని, తేనెతోఁగానిసేవించిన రక్తప్రదరము శమించును.

→ రక్తప్రదరంబునరక్తశాలిపిష్టయోగము. ←

క్షీరే స్థితం లోహితశాలిపిష్టం
సుశీతలం మాక్షికసంయుతం చ,
పీతం నిహంతి ప్రదరామయోత్థా
మతిప్రవృత్తా మసృజః ప్రవృత్తిమ్. 312

ఎఱ్ఱవరిబియ్యపుపిండిని పాలలోఁ గలిపి యందు తేనెవైచి త్రాగిన తీవ్రతరమగు అసృగ్దరము సయితము శమించును.



→ రక్తప్రదరంబున లాక్షాయోగము. ←

లాక్షా ఘృతేన క్వథితా నిపీతా
నిహంతి సద్యః ప్రదరం సదుగ్ధా,
అన్యే ర థాఖ్యాయి కదాచి దేవ
మూర్ధ న్యపామార్గరసో నిషిక్తః. 313

లక్కను నేయిలోవైచికాచి యందు పాలుగలిపి త్రాగిన రక్తప్రదరము శమించును. ఉత్తరేణి ఆకులరసమును శిరస్సునందుపోసిన రక్తప్రదరము ఒకానొకపుడు శమింపవచ్చును.

→ రజోపరోధంబున త్రికటుకాదిచూర్ణము. ←

క్వాథే తిలానాం వినిధాయ పీతం
కటుత్రిక బ్రాహ్మణయష్టిచూర్ణమ్,
నిహంతి సద్యః కుసుమప్రరోధమ్
స్త్రీణా మసృగ్గుల్మ మభిప్రవృద్ధమ్. 314

నువ్వులను కషాయంబుగాచి యందు త్రికటుకచూర్ణము, అతిమధురపుచూర్ణము వీనిని గలిపి త్రాగిన ముట్టురక్తమునిలిచి పోయిన నయ్యది స్రవించును. రక్తగుల్మము గూడ శమించును.

→ రజోనిరోధంబున కిణ్వాదివర్తి. ←

కిణ్వకణాగుడదంతీమదనఫలైః కట్వలాబుఫల

బీజైః, యవక్షారయుతైః స్నుహీక్షీరభావితైశ్చ
కల్పయే ద్వర్తిమ్. 315

సా యోనికుహరనిహితా స్త్రీణా మత్యంతనష్టకు
సుమానామ్, కుసుమప్రవృత్తిజననీ నిర్దిష్టా వృ
ద్ధభావేఽపి. 316

నువ్వులపిండి, పిప్పళ్లు, బెల్లము, నేపాళపువిత్తులు, మ్రంగ
కాయ, చేదుసొరకాయవిత్తులు, యవక్షారము, వీనిని సమముగా
నూటి జెముడుపాలలో భావనచేసి వర్తినిగావించి యావర్తిని
యోనియందు ప్రవేశపెట్టి కొంతకాలమునకు తీసి వైచిన నిలిచి
పోయిన ముట్టు నెత్తురు స్రవించును.

పుత్రప్రసవార్థము నాగకేసరయోగము.

గోఘృతేన సహ నాగకేసరం శ్లక్ష్ణచూర్ణితమృ
తౌ నితంబినీ, గవ్యదుగ్ధనిరతా పిబే ద్యది స్యా
త్తదా నియత మేవ వీరసూః. 317

ఋతుకాలంబున నాగకేసరములను చూర్ణము గావించి
యావునేతితో భక్షించి యావుపాలతో నన్నము భుజించుచుం
డిన నామె గర్భము దాల్చి కుమారునిం గనును.

పుత్రసంతానార్థము లక్ష్మణామూలబంధనము.

గృహ్ణాతి లింగాంకితలక్ష్మణాయాః
మూలేన నస్యం సఘృతేన యా స్త్రీ



అవామనాసావివరే ఋతుస్థా
సా పుత్రిణీ స్యా త్పతిసంప్రయోగాత్. 318

ఋతుకాలంబున వెలిములకవేరును నూటి నేయితోడ కుడి
ముక్కునందు నస్యముచేయించిన నాస్త్రీకి గర్భముగలిగి పుత్రు
నిం గనును.

సంతానార్థము మయూరశిఖామూలయోగము.

మూలం భుజంగారిశిఖాసముత్థమ్
దుగ్ధేన సంయుక్తమృతౌ నిపీతమ్,
గర్భస్య హేతుః ప్రమదా జనస్య
స్యాల్లక్ష్మణామూల మపీత్థ మేవ. 319

ఋతుకాలంబున మయూరశిఖియొక్క వేరును నూటి
యావుపాలతో త్రాగినఁగాని, వెలిములకవేరును నూటి పాలతో
త్రాగినగాని గర్భోత్పత్తియగును.

గర్భవృద్ధికై సహచరమూలయోగము.

యది సహచరమూలం వారిణాఽతిప్రపిష్టం
పిబతి యదిచగోధామాంస మశ్నాతి యోషిత్,
ప్రతిదిన మభివృద్ధిం యాతి గర్భ స్తదానీం
క్రమవశపరిపుష్టై ర్ధాతుభిః పూర్యమాణః. 320

ములుగోరింటవేరును నీటితో నూటి భక్షించినగాని, ఉడు
ముమాంసమును భక్షించినఁగాని క్రమముగాధాతుపుష్టమై గర్భ
మభివృద్ధినొందును.

గర్భస్తంభనార్థము ఉదుంబరపర్ణీమూలయోగము.

స్తంభయతి గర్భ ముదుంబరపర్ణీమూలం జలేన
పరిపీతమ్, జ్యేష్ఠజలపిష్ట మేతత్ త్కురుతే
యోనిమధ్యగతమ్. 321

నేపాళపువేరును నీటితో నూరి త్రాగినను, నేపాళపువేరును ముత్తవపులగపుకషాయముతో నూరి యోనియందు లేపనము చేసినను గర్భస్రావము గలుగకుండును.

గర్భనిరోధార్థము పలాశబీజలేపము.

ఋతౌ ఘృతక్షౌద్రయుతైః పలాశ
బీజైః ప్రలేపం మసృణప్రపిష్టైః,
కరోతి యాస్త్రీ భగరంధ్రమధ్యే
న సా భవే ద్గర్భవతీ కదాచిత్. 322

మోదుగమాడలను చూర్ణముగావించి నేయి, తేనె,నీనితోఁ గలిపి ఋతుకాలంబున యోనిమధ్యమందు లేపనముచేసిన నట్టి స్త్రీకి ఎన్నడును గర్భముజనింప నేరదు.

గర్భనిరోధార్థముసైంధవయోగము.

తైలావిలం సైంధవఖండ మాదౌ
నిధాయ రండా నిజయోనిమధ్యే,
నరేణ సార్ధం రత మాతనోతి
యా సా న గర్భం లభతే కదాచిత్. 323





సైంధవలవణపుముక్కను నూనెలో ముంచి యాముక్కను యోనిమధ్యనుంచికొని పిమ్మట సంభోగముచేసినచో నట్టి యువతి కెన్నడును గర్భము జనింపదు.

గర్భనిరోధార్థము ధత్తూరమూలబంధనము.

ఉత్పాట్య పుష్యేణ హరప్రియస్య
మూలం స్వకట్యాం వినిబధ్య గాఢమ్,
రమేత నారీ మవిశంకిత స్తాం
విద్వేష్టి గర్భస్య సముద్భవం యా. 324

పురుషుఁడు పుష్యమీనక్షత్రదినంబున ఉమ్మెత్తవేరును తెచ్చి తనకటిప్రదేశంబున బంధించుకొని స్త్రీతో రమించిన నట్టి స్త్రీకి ఎపుడును గర్భముజనింపకుండును.

గర్భపాతంబున శర్కరాదిప్రయోగము.

శర్కరాబిసతిలై స్సమాంశకై ర్మక్షికేణ సహ
భక్షితం స్త్రియః, నాస్తి గర్భపతనోద్భవం భయం
పాపభీతి రివ తీర్థసేవయా. 325

చక్కెర, తామరతూండ్లు, నువ్వులు, వీనిని సమముగా నూరి తేనెగలిపి సేవించిన గర్భస్రావము గలుగకుండును.

గర్భపాతంబున లజ్జావత్యాదియోగము.

లజ్జావతీ శాల్మలిధాతకీభి
ర్నీలాంబుజక్షౌద్రపయోన్వితాభిః,

పీతాభి రంతర్జల మాస్థితాయాః
స్త్రియా న గర్భస్య భవే న్నిపాతః. 326

మునుగుదామర, బూరుగుపట్ట, ఆరెపువ్వు, నల్లకలువ, వీనిని సమముగా నూరి తేనె,పాలు,వీనితోఁ గలిపి త్రాగి చల్లని నీటియందు కటిప్రదేశము మునుగునటుల కూర్చుండినచో గర్భపాతలక్షణంబులు గాన్పించినస్త్రీకి గర్భపాతము గానేరదు.

గర్భపాతంబునశాలిపిష్టయోగము.

ఉదుంబరీక్వాథయుతం సితాఢ్యం
సుగంధిశాలిప్రభవం సితంచ,
యా పిష్ట మశ్నాతి న గర్భ పాత
పీడా మసౌ విందతి జాతు నారీ. 327

గర్భపాతచిహ్నంబులు గాన్పించిన తోడనే మేడిపట్టకషాయంబులో యనబియ్యపుపిండిని, చక్కెరను గలిపి భక్షించిన గర్భపాతము గలుగనేరదు.

గర్భపాతంబున యోగములు.

కుంభకారకరకర్దమపాంసుః క్షీరపుష్పరససన్ని
యోజితః,గర్భపాత మపహంతి పానతో ధారితా
ఽథగిరికర్ణికాజటా. 328

గర్భపాతచిహ్నంబులు గాన్పించినతోడనే కుమ్మరిబూడిదెను శంఖపుష్పిరసములోఁ గలిపిగాని, దింటెనవేరును యోనియందు ధరించినఁగాని గర్భపాతము గలుగనేరదు.



గర్భిణీస్త్రీకి రజోదర్శనమైనచో పారావతపురీషయోగము.

యోషిత స్సతతం యస్యా గర్భవత్యా స్స్రవ
త్యసృక్, పారావతపురీషం తాం పాయయే త్తం
డులాంభసా. 329

గర్భమునుదాల్చినస్త్రీకి రజోదర్శనమైనచో పావురపుపిట్ట, పురీషమును బియ్యపునీటితో త్రాగిన రజఃప్రవృత్తి శమించును.

గర్భపాతవ్యథయందు నీలాబ్జకందయోగము.

సశర్కరం నీలసరోజకందచూర్ణం నిపీతం సహ
మాక్షికేణ, గర్భస్య పాతే శమనం వ్యథాయా
శ్శీతై శ్చ తోయైః పరిషేచనాని. 330

నల్లకలువగడ్డను చూర్ణము గావించి యందు చక్కెర, తేనె గలిపి సేవించిన గర్భపాతమందలి బాధతొలంగును. ఆట్టిసమయంబున నాభిక్రిందిప్రదేశంబున చల్లనినీటిని పోయుచుండవలెను.

సుఖప్రసవముకై కాంజికాదియోగము.

క్వథితకాంజికసంయుత మాదృతా
సురభిహింగువిచూర్ణిత మంగనా
పిబతి యా సితసైంధవసంయుతం
సుఖయుతం ప్రసవం లభతే ధ్రువమ్. 331

ఇంగువ, సైంధవలవణము, వీనిని సమముగా చూర్ణంబు

గావించి కాచినకాంజికముతో త్రాగిన సుఖముగా ప్రసవించును.

సుఖప్రసవార్థము అపామార్గాదిమూలబంధనము.

ప్రత్యక్పుష్ప్యాః పారిభద్రస్య యద్వా
యద్వా మూలం కాకజంఘాసముత్థం,
కట్యాం బద్ధం యోషితా సత్ప్రసూతిం
కుర్యాన్మూలం నింబవృక్షోద్భవం వా. 332

ఉత్తరేణువేరునుగాని, పారిజాతపువేరునుగాని, కాకిదొండవేరునుగాని, వేపవేరునుగాని స్త్రీయొక్క కటిప్రదేశంబున గట్టిన సుఖప్రసవముగలుగును.

సుఖప్రసవార్థము అపామార్గమూలధారణము.

మూలం ప్రత్యక్పుష్ప్యాః పాఠాయా వా నివేశితం గుహ్యే, స్త్రీణాం దుఃప్రసవానాంప్రసవం
కురుతే సుఖేన ఖలు. 333
యది ప్రత్యక్పుష్ప్యాస్త్రుట్యతి మూలం తదర్థ
ముద్ధరతామ్, దుహితుర్జన్మ తదానీం జానీయా
దన్యథా సూనోః. 334

ఉత్తరేణువేరును యోనియందుంచిన సుఖప్రసవముకలుగును. ఈచికిత్సనిమిత్తమై భూమినుండి ఉత్తరేణువేరును తీయునపుడు ఆవేరు మధ్యమునకుతెగినచో నాస్త్రీకి ఆడబిడ్డజనించును. తెగకుండిన పుత్త్రుఁడు గలుగును.



మూఢగర్భంబున సర్పకంచుకీయోగము.

పుటదగ్ధ భుజగకంచుకకజ్జలమధుపూరితే క్షణ
ద్వంద్వాత్, సద్యో భవతి విశల్యా విమూఢ
గర్భాపి గర్భవతీ. 335

పాముకుబుసమును పుటములోమాడ్చి తేనెలోగలిపి యోనియందు వైచిన మూఢగర్భంబున పట్టు తప్పి ప్రసవము అగును.

మూఢగర్భంబున స్నుహీక్షీరయోగము.

న్యస్తేన మూర్ధని సుధాపయసా ఽల్పకేన
స్త్రీణాముపైతి సహసైన హి గర్భశల్యమ్,

జెముడుపాలను స్వల్పముగా శిరంబున వైచిన మూఢగర్భమునందు పట్టు దప్పి ప్రసవము అగును.

మూఢగర్భంబున శరపుంఖమూలయోగము.

మూలేన వా చికురమధ్యగతేన బాణ
పుంఖోద్భవేన సుఖమేవ భవేత్ప్రసూతిః.

శరపుంఖపువేరును శిరస్సునందు బంధించినను మూఢగర్భంబున సుఖప్రసవము గలుగును.

గర్భపాతార్థము శ్వేతగిరికర్ణికామూలయోగము.

మూలేన శుక్లాచలకర్ణికాయా గుహ్యస్య మధ్యే
నిహితేన సద్యః, గర్భస్య పాతః క్రియతే ప్రస
హ్య కుర్యాదిదం కాకనికాజటా వా. 337

తెల్లదింటెనవేరునుగాని, గురివిందవేరునుగాని యోనియందుంచిన తత్‌క్షణంబున గర్భపాతము గలుగును.

⟶ మృతగర్భపతనార్థము ఉత్తరణీమూలయోగము. ⟵

గర్భం విపన్న మపి పాతయతి క్షణేన
స్త్రీణాం జరాయుపటలం చ పృథ క్కరోతి,
పాదే స్థితం వలయరూపత యోత్తరిణ్యా
మూలం వ్యథాతిశయవిక్లబమానసానాం. 338

చేదుపుచ్చవేరును పాదమునందు కంకణమువోలె కట్టినచో గర్భమునందు చచ్చియున్నపిండము క్రిందపడును. జరాయువుగూడ బైటికి వచ్చును.

⟶ సూతికాశూలంబున తులసీస్వరసము. ⟵

సురసాదళనిష్యందః పురాణగుడమద్యఖండస
మ్మిశ్రః, పీతః ప్రసూతిసమయా దనంతరం శూల
మపహరతి. 339

తులసియాకులరసములో ప్రాతబెల్లము, మద్యము, కండచక్కెర, వీనినిగలిపి ప్రయోగించిన ప్రసవానంతరంబున స్త్రీలకు గలిగెడిశూలము శమించును.

⟶ మూఢగర్భంబున పునర్నవామూలధారణము. ⟵

మూలం పునర్నవాయాః సతైల మిహ తత్కృతం
గుహ్యే, గర్భం ప్రవేపమానం సహసా స్త్రీణాం
బహిః కురుతే. 340



తెల్లగలిజేరువేరును యోనియందు ప్రవేశపెట్టిన శీఘ్రంబుగా మూఢగర్భంబున సుఖప్రసవము గలుగును.

⟶ యోనిశూలంబున అపామార్గాదియోగము. ⟵

అపామార్గపత్రద్వయం యోనిమధ్యే
నివిష్టం క్షణా ద్యోనిశూలం నిహంతి,
సుదుర్వార మప్యేవ మేవ ప్రయుక్తో
విదధ్యా ద్రస స్తత్ర పౌనర్నవోఽపి. 341

ఉత్తరేణి ఆకులను రెంటినిగాని, తెల్లగలిజేరు స్వరసమునుగాని యోనియందువైచిన తత్క్షణంబున స్త్రీలకుగలిగెడి యోనిశూలంబు శమించును.

⟶ యోనిశూలంబున ఏరండతైలయోగము. ⟵

ఏరండతైలేన పరిప్లుతా స్యా త్కార్పాసపిండీ
యది యోనిమధ్యే, శూలం తదానీం శమయే
త్తదీయం సంయావకీ ముండికయా కృతో వా.

ప్రత్తిపట్టను నూతిగాని, లత్తుకను నూతిగాని, బోడతరమును నూతిగాని ఆముదములో ముంచి యోనియందుంచిన యోనిశూలము హరించును.

⟶ మక్కల్లనుందు యవక్షారయోగము. ⟵

మక్కల్లః ప్రశమ ముపైతి కామినీనాం పీతేన
క్వథితజలోపయోజితేన, అభ్యుద్యన్నవయవశూక

సంభవేన క్షీరేణ ఘృవ మథవా ఘృతాన్వి
తేన. 343

యవక్షారమును వేఁడినీటితోఁగాని, నేయితోఁగాని భక్షించిన మక్కల్లరోగము శమించును.

### క్షీరవృద్ధికి యోగములు.

దుగ్ధాన్వితం కలమతండులసూక్ష్మచూర్ణం
పీతం ప్రసూతయువతేః పయసో ఽభివృద్ధ్యై,
స్యా ద్దుగ్ధభోజనరతే రథవా విదారీ
కందోఽపి దుగ్ధసహితో దినసప్తకేన. 344

వెడబియ్యపుపిండిని మద్యములోఁగలిపి త్రాగి పాలతో నన్నమును భుజించుచుండినను, పాలతోడ నేలగుమ్ముడుగడ్డచూర్ణమును త్రాగినను, ప్రసవించినస్త్రీలకు పాలు అభివృద్ధి నొందును.

### స్తన్యవృద్ధికై బదరీమూలయోగము.

స్యా న్మూలమారామళృగాలికాయా స్సంచర్వ్య
దంతై ర్ధృత మాస్యమధ్యే, స్తన్యావహం వాసర
సప్తకేన స్తనోత్థకీటక్షయకారకం చ. 345

రేగుచెట్టువేరు నోటియందుంచికొని నములుచుండిన ఏడు దినములలో పాలు వృద్ధిఁజెంది పాలయందలిపురుగులుగూడ శమించును.



### స్తనవ్యథయందు కుమారీమూలయోగము.

అపత్యనాశప్రభవాం నిహంతి స్తనవ్యథా మాశు
కృతే ప్రలేపే, స్త్రీణాం హరిద్రాసహితం కుమారీ
మూలం విశాలా ప్రభవం కదాచిత్. 346

స్త్రీలకు ప్రసవంబైనపిమ్మట సంతానముచనిపోవుటచేత స్తనములయందలిపాలు అధికముగానుండుటచేతను, స్తనములయందు పోటుపుట్టును. అట్టిసమయంబున పసుపు, కలబంద వేరు వీనినిగాని, చేతిపుచ్చవేరునుగాని, నూరి లేపనముచేసిన నాపోటు శమించును.

### స్త్రీలనడుము సన్నపాఱుటకు యోగములు.

అతిముక్తస్య మూలం తక్రేణ సమం నిపీత మబ
లానామ్, ప్రతను విధత్తే మధ్యం కసేరు రథవా
సమధ్వాజ్యః. 347

బండిగురివెందలతవేరును నూరి మజ్జిగతో త్రాగినను, తుంగగడ్డివేరును తేనె, నేయి, వీనితో భక్షించినను స్త్రీలయొక్క నడుము సన్నమగును.

### కిక్కిసనాశార్థము వరుణపత్రోద్వర్తనము.

ఘృష్టాని గవ్యైశ్శకృతా ప్రథమం తతశ్చ
పిష్టై ర్జలే వరుణకస్య దళైః ప్రకామమ్,
ఉద్వర్తితాని సహసైవ నితంబినీనా
నాశం ప్రయాంతి సుమహాం త్యపి కిక్కిసాని. 348

గర్భిణిస్త్రీలకు ఏడవమాసంబున నాభికిక్రింది ప్రదేశంబున తీటపుట్టి యచటిచర్మము పగులును. అయ్యది కిక్కిసమనం బడును. ఉలిమిరియాకులను మొదట ఆవుపిడకలతో బాగుగ తోమి పిమ్మట నీటితో నాయాకులను నూఱి నలుగుపెట్టిన నాకిక్కిసరోగంబు శమించును.

→ యోనిశూలంబున కార్పాసికాయోగము. ←

కార్పాసాస్థివిపక్వమాహిషఘృతాభ్యక్తా పున
శ్చూర్ణితైః, కార్పాసాస్థిభి రేవ చ ప్రమృదితా
కార్పాసమూలోద్భవా,స్వర్తి ర్యోనిసముత్థశూల
శమనీ సద్యో భవే ద్యోషితాం,

ప్రత్తివిత్తులలోని మజ్జ, ప్రత్తివేరు, వీనితోడ వర్తిని గావించి యావర్తిని ప్రత్తివిత్తులలోనిమజ్జతోడ సిద్ధముచేయఁబడిన బఱ్ఱెనేయితోఁ దడిపియోనియందుంచిన యోనిశూలంబు శమించును.

→ యోనిభ్రంశంబున ఆఖుమాంసతైలము. ←

యోనిభ్రంశహరం తథాఽఽఖుపిశితై స్తైలం
భవే త్సాధితమ్. 349

ఎలుక మాంసముతోడ తైలమును సిద్ధముచేసి యాతైలమును లేపనముచేసినచో యోనిభ్రంశము శమించును.

→ యోనిభ్రంశంబున కారవేల్లీజటాప్రయోగము. ←

యోనిః స్త్రీణాం నిర్గతాఽపి ప్రవేశం
ప్రాప్నో త్యంతః కారవేల్లీజటాభిః,



సంపిష్టాభి ర్లేపనా ద్గాఢతాం తు
ప్రాప్నో త్యేషా శుక్రగోపాజ్యసిక్తా. 350

కాకరవేరును యోనియందు ప్రవేశపెట్టిన యోనిభ్రంశము తొలంగును. ఆర్ద్రపురుగులను నేయిలోవైచిపాకముగావించి యాఘృతమును లేపనము చేయుచుండిన యోనిదృఢమగును.

→ యోనిదార్ఢ్యర్థము మాయాఫలాదియోగము. ←

మాయాఫలై ర్వృద్ఘనసారపుష్పసారాన్వితై ర్లే
పిత మాదరేణ, తద్వృద్ధభావేఽపి వళీవిముక్తం
స్త్రీణాం వరాంగం శ్లథతాం న యాతి. 351

మాచికాయ, పచ్చకర్పూరము, తేనె, వీనిని నూఱి లేపనముచేసిన యోని దృఢమగును.

→ యోనిశైథిల్యంబున మదయంతికాదిప్రక్షాళనము. ←

మదయంతికాశ్వగంధామోచరసై స్సాధితం
జలంస్త్రీణామ్, ప్రక్షాళనేన యోనేః సద్య
శ్శైథిల్యమపహరతి. 352

మల్లెతీఁగ, పెన్నేరుగడ్డ, బూరుగుబంక, వీనిని కషాయంబుగాచి యాకషాయంబుతో ప్రక్షాళనముచేసిన యోని దృఢమగును.

→ యోనిశైథిల్యంబున వార్తాకరసాదియోగము. ←

సూర్యాంశుతప్తవార్తాకరసో భేకవసాన్వితః,

వన్యాఖువసయా యుక్తో యోనిలేపా చ్ఛ్లథత్వ
హృత్. 353

వంకాయను ఎండలోబెట్టి బాగుగ మెత్తనైన పిమ్మట యందుండి రసముతీసి యందు కప్పువసనుగాని, అడవి ఎలుక క్రొవ్వును గాని గలిపి లేపనముచేసిన యోని ధృఢమగును.

### యోనిదౌర్గంధ్యనాశార్థము జాత్యాదిఘృతము.

సంయోజితం పల్లవపంచకేన
జాతీప్రసూనైర్మధుకాన్వితైశ్చ,
సూర్యాంశుతప్తం ఘృత మంగనానాం
అభ్యంగతో హంతి వరాంగగంధమ్. 354

మామిడిచిగురు, నేరేడుచిగురు, వెలగచిగురు, మాదీఫలపుచిగురు, మారేడుచిగురు, జాజిపువ్వులు, యష్టిమధుకము వీనివి సమముగానూతి నేతిలోవైచి ఎండలోనుంచి పాకమైన పిమ్మట యాఘృతమును యోనియందు లేపనము చేసిన యోనియందలి దౌర్గంధ్యము శమించును.

### యోనిపైచ్ఛిల్యంబున మృణాళాదితైలము.

మృణాళపద్మోత్పలబీజయుక్తం తైలం తథోశీర
యుతం విపక్వమ్, పైచ్ఛిల్యశైథిల్యవిగంధతాది
నాశం కరోతి స్మరమందిరస్య. 355

తామరతూండ్లు, పద్మములు, నల్లకలువవిత్తులు, వట్టివేరు, వీనిని వైచి తైలముగాచి యాతైలమును లేపనము చేసినను,



అభ్యంగము చేసినను యోనియందలి తేగుడు, శైథిల్యము, దుర్గంధము శమించును.

### యోనిదౌర్గంధ్యంబున నింబలోయ ప్రక్షాళనము.

ప్రక్షాళితం సుబహుశః పిచుమందతోయై
ర్నింబత్వచా తదను నిర్మితధూపకార్యమ్,
స్త్రీణాం నితంబకుహరం ప్రవిముక్తగంధం
శైథిల్యదోషరహితం చ భవేత్ప్రగాఢమ్. 356

వేపయాకులకషాయముతో మొదట యోనిని కడిగి పిమ్మట వేపపట్టచూర్ణముతో ధూపమువైచిన యోనియందలి దౌర్గంధ్యము శమించును. దార్ఢ్యమునొందును.

### యోనిదౌర్గంధ్యంబున కస్తూరికాదిధూపనము.

కస్తూరీఘనసారకుంకుమనఖై ర్లాక్షాతురుష్కా
న్వితైః, శ్రీఖండాగురుకుష్ఠమాక్షికయుతైర్ధూపో
వరాంగే కృతః, స్త్రీణాం హంతి విగంధతాం విత
నుతే సౌగంధ్య మత్యుత్తమం, సౌభాగ్యం కురుతే
మృదుత్వ మసమం ధత్తే తనోతి శ్రియమ్. 357

కస్తూరి, పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, నఖము, లక్క, సుండిధూపము, చందనము, అగరు, చెంగల్వకోష్టు వీనిని సమముగా చూర్ణముగావించి తేనెతోఁగలిపి ధూపము వైచిన యోనియందలిదౌర్గంధ్యము శమించును. యోని మృదుత్వమును జెందును.

→ యోనిలోమహరణార్థము హరితాళాదియోగము. ←

హరితాళభాగపంచక మేకో భాగః పలాశభూతే
శ్చ, భాగశ్చ యవక్షారః స్యాత్ లేపాద్యోని
రోమహరః. 358

అరిదళము ఐదు భాగములు, మోదుగక్షారము ఒకభాగ
ము, యవక్షారము ఒకభాగము, ఇటుల వీనిని నీటితోనూరి లేప
నముచేసిన యోనియందలి వెండ్రుకలు ఊడి రాలిపోవును.

→ యోనిలోమహరణార్థము కోశాతకీతైలాభ్యంగము. ←

ఉత్పాట్య గుహ్యప్రభవాణి రోమా ణ్యభ్యం
జనం తత్ర తతో విధేయమ్, కోశాతకీబీజసము
ద్భవేన తైలేన లోమ్నా మపునర్భవాయ. 359

మొదట యోనియందలిరోమంబులను పీకివైచి పిమ్మట
నాస్థలమున చేదుబీరవిత్తులనుండి తీసినతైలమును మర్దనచేసిన
మరల ఎన్నడును వెండ్రుకలు జనింపకుండును.

→ యోనిలోమనాశార్థము హాలాహలపుచ్ఛయోగము. ←

చూర్ణేన హాలాహలపుచ్ఛజేన విమిశ్రితం సర్ష
పసంభవం యత్, తైలం స్థితం సప్తదినాని త
త్స్యాత్ అభ్యంజనా ల్లోమవినాశకారి. 360

చచ్చినతేలును ఎండబెట్టి చూర్ణముగావించి యాచూర్ణ
మును ఆవనూనెలో వైచి ఏడుదినములపిమ్మట మర్దనచేసిన యో
నియందలి రోమములు హరించును.



ఆపానవాతదౌర్గంధ్యనాశార్థము మాతులుంగపత్రచూర్ణము.

యా ప్రదోషసమయే మధుమిశ్రం బీజపూరక
దళోద్భవచూర్ణమ్, ఖాదయ త్యుపహతా న భ
వే త్స్యా పూత్యధఃపవననిర్గమవేగైః. 361

సాయంకాలంబున మాదీఫలపుఆకులచూర్ణము, తేనెతోఁ
గలిపి సేవించిననట్టి స్త్రీయొక్క అపానవాతమందలి దౌర్గంధ్యం
బును తద్వేగంబును గూడ శమించును.

స్త్రీరోగాధికారము సమాప్తము.

---

# 32
# బాలరోగాధికారము.

→ బాలగ్రహనివారణార్థము ధూపము. ←

య స్తామ్రచూడవిహగోభయపార్శ్వపక్ష
పుచ్ఛై ర్గవాజ్యసహితైః కృతధూపనో౽ంగే,
ఆరభ్య జన్మదివసా ద్దినసప్తకం స్యా
ద్బాలస్య తస్య న కుత శ్చన భీతి రస్తి. 362

పిల్లపుట్టుదినము మొదలు ఏడుదినములవఱకు ఆబిడ్డకు కోడి
యీకెలు, పక్షులయీకెలు వీనినిదెచ్చి నేతిలోఁగలిపి ధూప
ము వైచుచుండిన నట్టిబాలునకు గ్రహబాధ జనింపకుండును.

→ బాలురకు రాక్షసబాధనివారణార్థము కుష్ఠయోగము. ←

ఉత్పన్నమాత్రస్య శిశో ర్వితీర్ణం
గవాజ్యమిశ్రం సితకుష్ఠచూర్ణమ్,
రక్షోవిషవ్యాధిభయాపహం స్యా
త్తథాఽఙ్గలావణ్యవిధాయకం చ. 363

బిడ్డపుట్టినతోడనే యీ బిడ్డకు తెల్లనిచెంగల్వకోష్టు చూర్ణమును ఆవునేయితోఁ గలిపి యిచ్చిన రాక్షసులు, వ్యాధులు, వీనిబాధతొలంగుటయే కాక శరీరలావణ్యము పెంపొందును.

→ బాలగ్రహశాంత్యర్థము మయూరశిఖి మూలబంధనము. ←

శిశో శ్శిఖిశిఖాజటా దినకరోపరాగోద్ధృతా
గలే ప్రతనుసూత్రికగ్రథనతః సమాయోజితా,
నివారయతి దూరతో గ్రహపిశాచరక్షోగణా
దదాతి బల ముత్తమం హరతి సర్వరోగా నపి.

ఉదయముననే మయూరశిఖిచెట్టువేరును తెచ్చి యీవేరును బాలునియొక్క కంఠమునందుగట్టిన గ్రహము, పిశాచములు, రాక్షసులు దొలంగుదురు. రోగములు నశించును. బలము గలుగును.

→ బాలురకు రక్షోభయశాంత్యర్థము వచాదిధూపము. ←

వచాకుష్ఠశంఖాబ్జలోహై శ్శరీరే
శిశూనాం ధృతై ర్యాంతి రక్షాంసి నాశమ్,





కునట్యర్కదుగ్ధాజ్యమిశ్రై స్సకుష్ఠైః
ప్రలేపో ఽథవా నిత్య మేషాం విధేయః. 365

వస, చెంగల్వకోష్టు, శంఖము, పద్మము, లోహము వీనిని ధూపమువైచినఁగాని మనశ్శిల, జిల్లేడుపాలు, చెంగల్వకోష్టు, నెయి, వీనిని గలిపి ప్రతిదినమున శరీరమునకు లేపనము చేయుచుండినఁగాని, రాక్షసబాధ తొలంగును.

→ దంతోద్భవరోగంబున నిర్గుండీమూలధారణము. ←

ప్రాచీగతం పాండురసిందువార
మూలం శిశూనాం గళకే నిబద్ధమ్,
కరోతి దంతోద్భవవేదనాయా
నిస్సంశయం నాశ మకాండ మేవ. 366

తూర్పుదిశగాఁబాఱిన తెల్లవావిలివేరును దెచ్చి త్రాడుతో బాలునికంఠమునఁ గట్టిన దంతములు జనించునపుడు గలిగెడి బాధ తొలంగును.

→ దంతరోగంబున శంఖపుష్ప్యాదిబంధనము. ←

శంఖపుష్ప్యా యవాసస్య బాహ్వో ర్ధృతం
క్షీరికాయాః కదాచి చ్ఛుభే వాసరే,
కట్వలాబ్వా స్సమాదాయ మూలం గళే
యోజితం దంతరోగాపహం స్యా చ్ఛిశోః. 367

శంఖపుష్పి,దూలగొండి, పాలచెట్టు, చేదుసొరకాయతీఁగ,

వీనిలో దాసివేరునైనఁ దెచ్చి బాలునికంఠమునందుఁ గట్టిన దంతరోగంబు శమించును.

→ దంతరోగంబునఁ గురరమాంసాద్యవలేహము. ←

కురరకపింజలపిశితంశుష్కం చూర్ణీకృతం కుమారాణామ్, మాక్షికయుత మవలేహో ద్దంతోత్థాం
చ వ్యథాం హరతి. 368

తీతువుపిట్ట, కపింజలపుపిట్ట, వీనిమాంసమును ఎండఁబెట్టి చూర్ణముగావించి యాచూర్ణమును తేనెలోఁగలిపి బాలురకిచ్చిన దంతములు జనించుటచేఁ గలిగెడిబాధ తొలంగును.

→ బాలాతీసారంబున గజపిప్పల్యాదిక్వాథము. ←

మాతంగపిప్పలీమూలలోధ్రసావరనిర్మితః,
సర్వాతీసారహృత్క్వాథః శిశో స్తచ్చూర్ణమేవవా.

ఏనుఁగుపిప్పళ్లు, మోడి, లొద్దుగ, సావర మను లొద్దుగ, వీనిని సమముగా కషాయముగాచి దానినిగాని, వీనిచూర్ణమునుగాని ప్రయోగించిన బాలురకు పుట్టుఅతిసారములన్నియు శమించును.

→ తృట్ఛర్ద్యతిసారంబులయందు ప్రియంగ్వాదిచూర్ణము. ←

ప్రియంగుసౌవీరకము స్తచూర్ణం సమాక్షికం
తండులవారియుక్తమ్, తృట్ఛర్ద్యతీసారహరం
వదంతి చ త్తం శిశూనాం భిషజాం వరిష్ఠాః. 370



ప్రేంకణము, రేగువిత్తులు, ముస్తలు, వీనిచూర్ణమును తేనెతోఁగలిపి బియ్యపునీటితో ప్రయోగించిన బాలురదప్పి, వాంతి, అతిసారము తొలంగును.

→ { బాలురకుఁ గలిగెడి తలపురుగులయందు బలామూలప్రయోగము. } ←

శిరస్సముత్థేషు భవం త్యరూంషు యే బాలకస్య
క్రిమయో ఽతితీవ్రాః, స్నాతస్య తచ్ఛాంతికృ
దస్య మూర్ధ్ని భద్రాదనీమూలరజో నిదధ్యాత్.

బాలురకు శిరస్సునందు పుండ్లు గలిగి యాపుండ్లయందు క్రిములు జనించును. ముత్తపులగపువేరును చూర్ణము గావించి యాపుండ్లయందు అద్దినచో నాపురుగులు చచ్చును.

→ బాలురయొక్క నేత్రరోగంబులందు కేసరాద్యంజనము. ←

కేసరదార్వీలాతూౌసువర్ణగైరికశిలాకృమిఘ్న
కృతమ్, సకలనయనామయఘ్నం బాలానామం
జనం కథితమ్. 372

నాగకేసరములు, లక్క, సువర్ణగైరికము, మణిశిల, వాయువిడంగములు, వీనిని నీటితోనూఱి అంజనము వైచిన బాలురయొక్క నేత్రరోగంబు లన్నియు శమించును.

→ బలముకొఱకు వచాదిసూర్యపాకతైలము. ←

వచా బలామూలకృతేన చూర్ణే
నోన్మిశ్రితం సూర్యకరప్రతప్తమ్,

ష్రీహూ శ్శిశూనాం సకలామయఘ్న
మభ్యంజనా త్పుష్టికరం చ తైలమ్. 373

వస, ముత్తవపులగపువేరు, వీనిచూర్ణమును నూనెలోఁగలిపి ఎండలోఁబెట్టి పాకము అయినపిమ్మట నాతైలమును అభ్యంజనముచేయించిన శరీరమునకు పుష్టిగలుగుటయేకాక సర్వరోగములు శమించును.

అభ్యక్తమేతేన యథోక్తచూర్ణబలాజటోద్వ
ర్తితవిగ్రహం చ, స్నాతం బలామూలజవై శ్చ
కోష్ణైః పుష్టిం కుమార స్స్వయ మభ్యుపైతి.

పైనఁజెప్పినతైలమును శరీరమునకు మర్దనచేసి ముత్తవపులగపుచూర్ణముతో నలుగు పెట్టి ముత్తవపులగపువేరును నీటిలో వైచి కాచి యానీటితో స్నానముచేయించిన బాలునకు శరీరపుష్టి గలుగును.

## బాలురకు ప్రతిదినంబునఁజేయందగు ఉపచారములు.

సప్తచ్ఛదార్కచ్ఛదనక్తమాలమూలై స్తురంగా
రిజటాసమేతైః, ఉత్సాదితాంగః పశుమూత్ర
పిష్టై ర్హ్రీబేరముండీసలిలాభిషక్తః. 375

సమూలపిష్టై స్సహదేవికాయా స్తోయై శ్చ
సమ్యగ్విహితాభిషేకః, ప్రధూపితో గుగ్గులు
హింగుకేకిపిచ్ఛై ర్వచానింబదళై శ్చ నిత్యమ్.



అంగారమధ్యాహితజాతధూమ నిర్గుండికాపత్ర
విధూపిత శ్చ,మధ్వాజ్యయుక్తైః కకుభప్రసూనై
ర్విమిశ్రితై రోచనయా చ వేణోః. 377

కృతావలేహో వృషవారణేంద్రవిషాణమృత్క
ల్పితభాలబిందుః, గోరోచనాబిందువిశేషక శ్చ
విషఘ్నమంత్రాగదరక్షిత శ్చ. 378

బాలునకు ప్రతిదినంబునను, ఏడాకుల అరటియాకులు, జిల్లేడుఆకులు, చీకటిమ్రానువేరు, కరవీరపువేరు, వీనిని గోమూత్రముతో నూరి నలుగుఁబెట్టి, పిమ్మట, సొంటి, బోడతరము, వీనితోఁడఁగాని, సహదేవిచెట్టుతోఁ గాని నీరుకాచి యానీటితో స్నానము చేయించి గుగ్గిలము, ఇంగువ, నెమలిరెక్కలు, వస, వేపయాకులు,వీనిని గలిపి చూర్ణముగావించికాని,బోడతరమును, చూర్ణముగావించికాని ధూపమువైచి వెదురుప్పు, (తవాక్షీరి) మద్దిపువ్వులు, వీనినినూరి తేనె, నేయి, వీనితోఁగలిపి సేవింపఁజేసి, ఎద్దుకొమ్ము, ఏనుఁగదంతము, వీనిలో నెద్దానినైన భస్మముగావించి యాభస్మమునుగాని, గోరోచనమును గాని తిలకంబుగా నిడి గ్రహనాశకంబులగుమంత్రంబులచేతను, విషనాశకంబులగు ఔషధంబులచేతను కాపాడుచుండవలయును.

ప్రశస్తరత్నై శ్చ సువర్ణబద్ధై
ర్ముక్తాఫలాద్యైః కృతజీవరక్షః,
మహౌషధీభి శ్చ తథావిధాభి
ర్గ్రీవానిబద్ధాభి రలంకృత శ్చ. 379

మాతృప్రభృత్యాప్తజనేన సమ్యక్
స్నిగ్ధేన నిత్యం పరిపాల్యమానః,
సంపూర్ణితాశేషమనోభిలాషః
దూరీకృతక్షుద్రజన స్సమంతాత్. 380

వహ్న్యంబువిద్యుత్స్తనయిత్నుశత్రు
దంష్ట్రిప్రపాతాదిషు చాప్రమత్తైః,
సంరక్ష్యమాణ స్స్వజనై ర్మనోజ్ఞైః
శుచిప్రదేశో విధృత శ్చ నిత్యమ్. 381

బంగారముతోఁ గట్టబడినరత్నము, ముత్యము, మఱియు, దివ్యౌషధులు, వీనిని బాలున కలంకారార్థముగాఁ గంఠంబున బంధింపవలయును. తల్లిదండ్రులు బిడ్డను ప్రేమతో జూచుచుండ వలయును. దుర్మార్గులు ఆబిడ్డను చూడరాదు, అట్టిబాలుని పరిశుద్ధం బగుప్రదేశంబున నుంచి, నిప్పు, నీరు, మెఱుపు, ఉఱుము, శత్రువులు, ఘాతుకమృగములు, వీనిపాలఁబడకుండ జాగ్రతగా కాపాడుచుండందగును.

దినే దినే యాతి శిశుః ప్రవృద్ధిం
పతి ర్నదీనా మివ శుక్లపక్షే. 382

పైఁజెప్పిన యుపచారంబులను క్రమముగాఁ జేయుచుండిన బాలుఁడు శుక్లపక్షంబున సముద్రంబువోలె వృద్ధినిగాంచును.

బాలరోగాధికారము సమాప్తము.

---



# 33

# రసాయనవాజీకరణాధికారము.

→ సౌభాగ్యప్రాప్త్యర్థము కుష్ఠాదిచూర్ణము. ←

కుష్ఠం మురా కేసర మిత్యమూని శ్లక్ష్ణానిసంచూ
ర్ణ్య ఘృతాన్వితాని, యో లేఢి నిత్యం మధుసం
యుతాని స స్యా త్సుగంధి స్సుభగ శ్చ లోకే.

చెంగల్వకోష్టు, మరువము, కుంకుమపువ్వు, వీనిని చూర్ణముగావించి నేయిలోఁగలిపి సేవించినను, తేనెలోఁగలిపి సేవించినను సౌభాగ్యవంతుఁడును శరీరంబున సుగంధము గలిగినవాఁడునునగును.

→ సౌభాగ్యప్రాప్తికై రెండవకుష్ఠాదిచూర్ణము. ←

విశుద్ధకుష్ఠాంబుజకేసరేభ్యః
శతం పలానాం విధివ త్ప్రగృహ్య,
కరంబితం గవ్యఘృతాన్వితేన
క్షౌద్రేణ ధాన్యే నిదధీత గుప్తమ్. 384

సంవత్సరార్ధోషిత మల్ప మల్పం
నిఖాద్యమానం దినపూర్వభాగే,
సౌభాగ్య మగ్ర్యం కురుతే నరాణా
మామోద మ ప్యాదృతలోలభృంగమ్. 385

చెంగల్వకోష్టు, తామరపువ్వులలోనికేసరములు వీనిని 100 పలములు గ్రహించి చూర్ణము గావించి ఆవునేయిలోవైచి కలియఁబెట్టి పిమ్మట తేనెఁగలిపి ధాన్యపురాశియందు ఆఱుమాసము లుంచి పిమ్మట ప్రాతఃకాలంబున అల్పముగా సేవించుచుండిన సౌభాగ్య మభివృద్ధిఁజెందును. శరీరమున సౌగంధ్యము వృద్ధి నొందును.

### ⊸ మేధావృద్ధికైకోశాతక్యాదిచూర్ణము. ⊷

కోశాతకీ మామలకం వచాం చ
సంచూర్ణ్య మధ్వాజ్యయుతాని యోఽత్తి,
పథ్యాశిన స్తస్య దినత్రయేణ
శ్రుతం గృహీతుం భవతీహ శక్తిః. 386

చేదుబీరవిత్తులు, ఉసిరికయొలుపు, వస, వీనిని సమముగా చూర్ణముగావించి తేనె, నేయి, వీనితో మూఁడుదినములు సేవించి పథ్యాన్నమును భుజించుచుండిన బుద్ధి అధిక మగును.

### ⊸ పలాశబీజాదిరసాయనయోగము. ⊷

పలాశబీజాని విడంగయుక్తా న్యన్మిశ్రితా న్యామ
లకీఫలానామ్, రసేన మధ్వాజ్యయుతాని పీత్వా
వృద్ధోఽపి మాసా త్తరుణత్వ మేతి. 387

మోదుగమాడలు, వాయువిడంగములు, వీని చూర్ణములో ఉసిరికపండ్లరసము, తేనె, నేయి వైచి సేవించిన మాసములో శరీరమునకు పటుత్వము గలుగును.



### ⊸ రసాయనార్థము ఆమలకయోగములు. ⊷

మాస మామలకచూర్ణ మశ్నతః
సాజ్యమాక్షికతిలై ర్విమిశ్రితమ్,
వాక్ప్రవృత్తి రచిరా త్ప్రజాయతే
కాంతిమ చ్చ నవయౌవనం వపుః. 388

ఉసిరికకాయలచూర్ణములో నేయి, తేనె, వీనిని గలిపి ఒకమాసము సేవించిన శరీరమునకు కాంతి, పటుత్వము గలిగి వాక్కు ప్రబల మగును.

ఘృతామలకశర్కరాతిలపలాశబీజాని యః
సమాని శయనస్థితో మధుయుతాని ఖాదే న్నిశి,
వలీపలితవర్జిత స్తరుణనాగతుల్యో బలే [వమ్.
బృహస్పతిసమః పుమా న్భవతి సోఽచిరేణ ధ్రు

ఉసిరికయొలుపు, నువ్వులు, మోదుగుమాడలు, వీనియందు చక్కెర, నేయి, తేనె గలిపి రాత్రి పరుండఁబోవునపుడు సేవించిన మిగుల బలము గలిగి బృహస్పతికిం బోలె బుద్ధివైభవంబు గలిగి యౌవన మంకురించు.

చూర్ణ మామలకజాతమంభసా
సర్పిషాఽథమధునాఽథవా నిశి,
పీయమాన ముదరాగ్నినాసికా
శ్రోత్రనేత్రబలయౌవనప్రదమ్. 390

ఉసిరికయొలుపుచూర్ణమును నీటితోఁగాని, నేయితోఁగాని, తేనెతోఁ గాని సేవించిన శరీరమునకు పటుత్వ మధికముగాఁ గలుగును.

## ⊹ ఆయుర్వర్ధనార్థము అంకోలబీజతైలము. ⊹

అంకోలబీజసితసర్షపసంభవం య
న్నిష్పీడనోక్తవిధినా నిపుణై ర్గృహీతమ్,
తన్నస్యకర్మనిరతస్య కరోతి నూనం
వింశత్సమాభ్యధికవర్షశతాంత మాయుః. 391

ఊడుగువిత్తులు, తెల్లఆవాలు, వీనినుండి తీసినతైలముచే నస్యకర్మ చేసినవాఁడును 120 సంవత్సరంబులు జీవించును.

## ⊹ కుష్ఠాదిరసాయనచూర్ణము. ⊹

యః కుష్ఠచూర్ణం రజనీవిరామే
మధ్వాజ్యసంమిశ్రిత మత్తి నిత్యమ్,
స మత్తమాతంగబల స్సుగంధి
ర్వాగ్మీ చిరాయుశ్చ భవే న్మనుష్యః. 392

చెంగల్వకోష్టును చూర్ణము గావించి యందు తేనె, నేయి, వీనిని గలిపి ప్రాతఃకాలంబున సేవించిన ఏనుంగువోలె బలము గలిగి వాచాటుండై చిరకాలము జీవించును.

## ⊹ రసాయనార్థము అశ్వగంధాయోగము. ⊹

శిశిరే యోఽశ్వగంధాయాః కందచూర్ణం పలో



న్మితమ్,మాస మత్తి సమధ్వాజ్యం స వృద్ధోఽపి
భవే ద్యువా. 393

శీతలకాలంబున ఒకపలము పెన్నేరుగడ్డచూర్ణమును తేనె, నేయి, వీనిలోఁ గలిపి ఒకమాసము సేవించిన ముదుసలిగూడ యౌవనముం దాల్చును.

## ⊹ లోహాదిరసాయనము. ⊹

లోహాభ్రసూతకశిలాజతుకాంతలోహ
చక్రాంగచూర్ణసహితం విషచూర్ణ మత్తి,
య స్సంతతం ఘృతమధూపహితం మనుష్యః
స స్యా జ్జరామరణరోగభయై ర్విముక్తః. 394

లోహభస్మము, పారదభస్మము, శిలాజతుభస్మము, కాంతభస్మము, తుంగముస్తలచూర్ణము, అతివసచూర్ణము, వీనిని గలిపి తేనె, నెయ్యి, వీనితోడ సేవించిన నెట్టివానికి ముదిమి, మరణము, రోగము, వీనినుండి భయము గలుగ నేరదు.

## ⊹ వాజీకరణార్థము మాషపాయసము. ⊹

మాషై ర్ద్విధావిదళితై ర్ఘృతసంతప్తైశ్చ
సంసాధ్య పాయస మతుచ్ఛఘృతం సితాఢ్యమ్,
అశ్నా త్యసా వవిరతం రత మాతనోతి
యోషిచ్ఛతేన సమ మప్రతిబద్ధవేగః. 395

మినుములను పప్పు గావించి యాపప్పును నేయితోఁ గలిపి పిమ్మటపాలలో వైచి పాయసము గాచి యాపాయసంబున, చక్కెర, నేయి గలిపి త్రాగిన నెట్టివానికిని సంభోగశక్తి ప్రబలమగును.

⊸ వానర్యాది వాజీకరణచూర్ణము. ⊷

వానరీక్షురమయూరకబీజై ర్నిస్తుషీకృతయవైశ్చ
సమాంశైః, గవ్యదుగ్ధసహితైః పరిపీతైః స్త్రీశతేన
కురుతేరతిలీలామ్. 396

దూలగొండివిత్తులు, గొబ్బివిత్తులు, ఉత్తరేణు విత్తులు, యవబియ్యము, మినుములు, వీనిని సమముగా చూర్ణముగావించి యావుపాలతో త్రాగిన సంభోగశక్తి అధికమగును.

⊸ వాజీకరణార్థము మాషాదియోగము. ⊷

యే మాషైః స్సహశాలయః పరిణతాః స్సంగృ
హ్యాత త్తండులాన్, గోధూమాంశ్చ యవాంశ్చ
మాగధికయా యుక్తాన్ సమాం శ్చూర్ణయన్,
తత్పూపం ఘృతపాచితం తదను యః ఖాదన్పిబే
చ్ఛర్కరా, యుక్తం గవ్యపయశ్శృతం స రమతే
స్త్రీణాం విముక్తక్లమః. 397

మినుముచెట్లతోడ పైరు చేయఁబడినయవధాన్యపు బియ్యము, గోధూమములు, పిప్పళ్లు, బియ్యము, వీనిని సమముగా చూర్ణము గావించి యాచూర్ణమును నేయిలో వేయించి పిమ్మట చక్కెర,ఆవుపాలు, వీనితోడ సేవించుచుండిన సంభోగశక్తి ప్రబలమగును.

నరనారీప్రతిబద్ధం చికిత్సితం గదిత మిద మిహా



స్మాభిః, గోమహిషీప్రభృతీనా మతః పరం కిమ
పి వక్ష్యామః. 398

ఇంతవఱకు మానవులగు స్త్రీపురుషులకు గలిగెడి వ్యాధుల చికిత్స చెప్పంబడియె. ముందు ప్రకరణంబున పశుచికిత్స చెప్పఁబడును.

వాజీకరణరసాయనాధికారము సమాప్తము.

---

# 34

# పశురోగాధికారము.

⊸ గోవులకు గర్భధారణార్థమై లక్ష్మణాయోగము. ⊷

సంచర్వ్య లక్ష్మణామూలం గోర్యోనా వనులేప
నమ్, ప్రకుర్యాత్తేన సా గర్భం లభే తాపి ద్వి
హాయనీ. 399

వెలిములకవేరును నమలి యద్దానిని గోవులయోనియందు లేపనము చేసిన గోవు గర్భమును దాల్చును.

⊸ గోజరాయుపతనార్థము యోగము. ⊷

శృంగద్వయే శాల్మలివృక్షజాతం
గోదర్భఖండం సరసం నిబద్ధమ్,
అంతర్నిగూఢం ప్రసవావసానే
బహిః కరో త్యేవ జరాయుజాలమ్. 400

బూరుగుచెట్టుపైనమొలచిన గురుగుపచ్చిగడ్డిని గోవుయొక్క రెండుకొమ్ములమధ్యమునఁగట్టిన ప్రసవానంతరంబున లోన నిలిచియున్న జరాయువు (మాయ) క్రిందపడును.

### జరాయుపతనార్థము రక్తికాదియోగము.

రక్తికాయాః ఫలం ఖండయిత్వా శుభం
ఖండ మేకం తతో గో ర్ముఖే నిక్షిపేత్,
తద్ద్వితీయం తు యోనా వ థైవం కృతే
స్యా జ్జరాయుః క్షణా ద్బహి ర్నిశ్చితం హి. 401

గురివెందవిత్తును చీల్చి ఒకముక్కను గోవుయొక్క ముఖమునందు వైచి రెండవముక్కను యోనియందుంచిన జరాయువు (మాయ) క్రిందబడును.

### గోవులను పాలువృద్ధిఁ జెందుటకు గోజిహ్వికాదియోగము.

గోజిహ్వికాపల్లవజీరకాభ్యాం
తక్రాన్వితాభ్యాం పరిపేషితాభ్యామ్,
వత్సం పరస్యా అపి సంప్రలిప్తం
యా లేఢి గౌః ప్రస్రవపీవరోధాః. 402
దృషద మపి పురస్తా ద్దేత దాలేపితాం గా
ర్యది కథ మపి పశ్యే జ్జిహ్వయా తం లిహంతి,
క్షరతి బహువిధం సా క్షీర మిందో ర్మయూఖైః
జల ముడుపతికాంతః క్షీరితా పుత్రికేవ. 403



నల్లేరుచిగుళ్లు, జీలకఱ్ఱ, వీనిని సమముగా మజ్జిగతో నూఱి లేగను వ్రాసినఁగాని, రాతియందు వ్రాసినఁగాని యాయౌషధమును గోవునాకును. అట్లు నాకుటచే నాయౌషధము గోశరీరములోనికి పోవును. ఈప్రయోగంబుచే గోవుయొక్కపాలు అభివృద్ధిఁ జెందును.

### గోవ్రణములనుండి క్రిమిపతనార్థము బ్రహ్మదండీస్వరసము.

లిప్తే కరే ణోర్ధ్వతలేన శృంగ
యుగ్మే వ్రణా ద్గోః కృమయః పతంతి,
అధోముఖేన ద్విజసంశ్రితా స్తు
తే బ్రహ్మదండీ స్వరసేన తస్యాః. 404

బ్రహ్మదండియాకు రసమును గోవులయొక్క కొమ్ములయందు పైభాగమునుండి క్రిందికి వ్రాసిన వ్రణములయందలి పురుగులు క్రిందపడును. కొమ్ములయందు క్రిందినుండి పైకి వ్రాసిన దంతములయందలి పురుగులు క్రిందపడును.

### గోవ్రణములనుండి పురుగులుపడుటకు గవాద్యస్థిబంధనము.

అస్థ్నా శునో గో రథవా మహిష్యాః కటౌనిబ
ద్ధేన పతంతి సద్యః, చిరోషితా అప్యతితీవ్రముం
డా వ్రణాంతరాళా త్కృమయ స్సమగ్రాః. 405

కుక్క, గోవు, బఱ్ఱె, వీనిలో నెద్దానిఎముకనైన గోవుయొక్క కటిప్రదేశంబునఁ గట్టిన వ్రణంబులనుండి పురుగులు క్రిందపడును.

### గోవ్రణములనుండి క్రిమిపతనార్థము ఇంద్రవారుణీ యోగము.

కరద్వయప్రపీడితా త్సురేంద్రవారుణీఫలాత్,
చ్యుతేనవారిణాభృతం వ్రణం త్యజంతి జంతవః.

చేతిపుచ్చకాయను చేతులలోవైచి పిండిన వచ్చురసమును పుండ్లయందు పోసిన పురుగులు చచ్చి క్రిందపడును.

### గోవులకు కలిగెడిముఖరోగచికిత్స.

ఉష్ణాంబునా క్షాళితమాత్ర మంతః, సిద్ధార్థతై
లేన నిషేవితం తత్, వక్త్రామయా గోముఖ
ముత్సృజంతి, రాళాదశ్లైర్వా ప్రవిలిప్తమంతః.

గోవులకు కలిగెడి ముఖరోగంబులందు వేడినీటితో నోటిని కడిగినఁగాని, ఆవనూనెతోఁగాని, సర్జరసపుచెట్టు ఆకులనూతికాని లేపనముచేసిన హరించును.

### ఆవుపాలలో వెన్న అధికమగుటకు యోగములు.

శామ్య త్యకస్మా త్సురభీసుతాయా, యద్వామ
హిష్యా నవనీతనాశః, భాండేప్రలిప్తే చ చిరాం
తరాళ, శంబూకపుష్పైః కృతిభస్మలేపైః.
గోనాశదాహోత్థనభస్మపంక, ప్రలేపితే దోహ
నకృత్యభాండే, ప్రశామ్యతి మ్రక్షణనాశదోషః,
క్షణేన గోర్వా యది వా మహిష్యాః. 409

శంఖపుష్పిని భస్మగావించి యాభస్మమునుగాని, గోవస, యను ఓషధిని భస్మముచేసి యాభస్మమునుగాని పాలుపితుకు పాత్రయందు లోన పూసి పాలను పితికిన నాపాలయందు వెన్న అధికమగును.





### గోవులకుమరణనివర్తనోపాయము.

ప్రశామ్యతి ద్రాక్ మరణోపసర్గో, నిస్సంశయం
గోమహిషీప్రజానామ్, అస్థ్నా నిఖాతేనగజస్య
కోష్ఠే, తన్మూత్రసంప్రోక్షణపానతో వా. 410

ఏనుగుఎమ్ముకను దెచ్చి పశువు నివసించుస్థలమున పాతిపెట్టినను, ఏనుగుమూత్రమును ప్రోక్షణఁజేసినను, ఆమూత్రమును లోనికిచ్చినను మరణమునొందుటకు సిద్ధముగానున్న గోవులు, బఱ్ఱెలు, మున్నగునవి మరల జీవించును.

### గోవులకు జ్వరము నశించుటకు తగరాది ధూపము.

నతగుగ్గులుకోశకృదాజ్యయుతై
ర్యఉశీరమయూరకసింధుభవైః
సమమాంస్యుపకల్పితధూపవిధిః
స గవాం జ్వరనాశకరోఽభిహితః. 411

గ్రంథితగరము, గుగ్గిలము, నల్లచెఱకు, నేయి, వట్టివేరు, ఉత్తరేణు, సైంధవలవణము, జటామాంసి, వీనిని సమముగాఁ గలిపి ధూపమువైచిన గోవులయొక్క జ్వరము నశించును.

### నవనీతరక్షణార్థము మూలికాబంధనము.

వత్సాదన్యామూలం మూలం భూకుడుపకస్య
వా మూర్ధ్ని, గోమహిషీణాం బద్ధం ప్రభవతి
నవనీతరక్షాయై. 412

మత్తవపులగపువేరును గాని ములుగోరింట వేరునుగాని కంఠమునందుఁ గట్టిన గోవులు, బఱ్ఱెలు వీనిపాలయందు వెన్న అధికమగును.

### గోవులయొక్క నేత్రరోగ ప్రతీకారము.

అన్ధోఽపి వాజీ నవనీతపూర్ణ,కోష్ణాంబుసంసిక్త
దృగీక్షతే ద్రాక్, గుంజాఫలై ర్వా మసృణప్రపి
ష్టైః, క్షణం సమాపూరితనేత్రయుగ్మః.సుశ్లక్ష్ణచూ
ర్ణీకృతబాణపుంఖా,పత్రైః కృత సైన్ధవసంయు
తో వా, స వేసరాణాం వినిహంతిపింకైః, సద్యో
జలస్ఫోటభయంహయానాం. అనేన తేషాం బల
ముజ్జ్వలత్వం, సంజాయతేశీఘ్రతరా గతి శ్చ.

వెన్నను వేఁడినీటిలోగలిపి నేత్రములయందు వైచినను, గురివెంపవిత్తులను నూఱి నేత్రములయందు అంజనము వైచినను, బాణపుంఖపుచెట్టు ఆకులను సైంధవలవణముతో గలిపి ప్రయోగించినను గుఱ్ఱములయొక్క నేత్రరోగములన్నియు నశించుటయేకాక బలము గమనవేగము మున్నగునవి గూడగలుగును.

### పశువులకు తీటపోవుకొఱకు గృహకుమారీపత్రలేపనము.

పత్రం ప్రలేపా ల్లవణేన కండూం, నివారయే
ద్వేశ్మకుమారికాయాః. 415

కలబందమట్టను సైంధవలవణముతో గలిపి లేపనముచేసిన పశుశరీరంబునఁ బుట్టుతీట శమించును.

### గుఱ్ఱపుపిల్లకు స్నేహవర్ధనార్థము యోగము.

విధాయాదౌ కుష్ఠం దృషది మసృణం తత్రలవ
ణం,క్షిపే త్సింధూద్భూతం సహకుసుమసారేణ
మతిమాన్, తదా లిప్తం సద్యః తురగశిశు
మగ్రే వినిహితం, సమాలేఢి ప్రేమ్ణా యది విష
మశీలాఽపి బడబా. 416



గుఱ్ఱము దుష్టస్వభావంబుగలదై తనబిడ్డను తనయొద్దకుఁ జేరనీయకుండినచో నట్టిసమయంబున చెంగల్వకోష్టును నూఱి యందు సైంధవలవణము తేనె గలిపి గుఱ్ఱపుపిల్ల శరీరమున లేపనము చేసి గుఱ్ఱముదగ్గర నుంచిన నపుడు గుఱ్ఱము బిడ్డను నాక వచ్చును. ఇట్లు క్రమంబుగా ప్రేమ యభివృద్ధి నొందును.

### భిన్నవర్ణములుగల పారువపిట్టలజనించుటకు కారణములు.

పారావతేభ్యః క్రమశః కుసుంభ,మసూరముద్గైః
పరిపోషితేభ్యః,భవం త్యపత్యాని సితారుణాని,
నీలచ్ఛవీని చ వధూప్రసంగాత్. 417

కుసుంబధాన్యమును తినుచుండిన పారువపిట్టకు తెల్లని రంగుగల పారువపిట్టయు, చిఱుసెనగలును తినుచుండిన దానికి ఎఱ్ఱనిదియు, పెసలను తినుచుండినదానికి నల్లనిదియు జనించును.

సమస్తపాథోనిధి వీచిసంచయప్రవర్తితాందోళ
నకేళికీర్తినా, ప్రకాశితో భోజనృపేణ దేహి
నాం హితాయ నానావిధయోగసంగ్రహః.

ఇతి శ్రీమన్మహారాజభోజరాజవిరచితో రాజమార్తాండనామా యోగసారసంగ్రహ స్సంపూర్ణః.

సముద్రంబులను దాఁటునపుడు ఎవ్వనికీర్తికాంతతరంగంబులం దుయ్యాలలూగుచుండెనో, అట్టిభోజపృథివీశుఁడు ప్రజాహితంబుకై [illegible] యోగరత్నసంగ్రహంబును వివరించెను.

[illegible] మార్తాండము సంపూర్ణము.

చెన్నపురి ; వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్. — 1917.

154713

ఈ గ్రంథములు మంచికాగితములపై చక్కగ ముద్రింపబడి యున్నవి. అనేక గ్రంథములపరిశోధించి తెనుఁగుతాత్పర్యాదులు సుబోధముగ వ్రాయించియున్నాము.

| | | రూ. | అ. |
|---|---|---|---|
| వైద్యశతశ్లోకి, ఆంధ్రతాత్పర్యసహితము | | 0 | 6 |
| అనుపానమంజరి | ,, | 0 | 8 |
| నాడీజ్ఞానము | ,, | 0 | 4 |
| లోలంబరాజీయము | ,, | 0 | 8 |
| గదనిగ్రహము, సోఢలకృతము | ,, | 2 | 8 |
| శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు | ,, | 3 | 0 |
| డిటో మేలుప్రతి | ,, | 3 | 12 |
| భేషజకల్పము | ,, | 0 | 6 |
| శార్ఙ్గధరకృతత్రిశతి | ,, | 0 | 8 |
| సుశ్రుతశారీరము | ,, | 2 | 0 |
| రాజమార్తాండము, భోజరాజకృతము | ,, | 0 | 10 |
| కాలజ్ఞానము | ,, | 0 | 4 |
| కుమారతంత్రము, రావణకృతము | ,, | 0 | 6 |
| వృక్షాయుర్వేదము | ,, | 0 | 4 |
| షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల | | 0 | 8 |
| వాగ్భటము, సూత్రస్థానము | (అచ్చగుచున్నది.) | | |

వైద్యచింతామణి, బసవరాజీయము సంపూర్ణప్రాచీన ప్రతులు మాకు లభించినవి. వీనిని సంస్కరింపించి ఆంధ్రతాత్పర్యముతో చక్కగముద్రించుచున్నాము.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

END OF
TITLE